మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

అనుక్షణం
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 30 శనివారం | నవంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 75

Navabhoomi daily fallows..




## ఇక పంచాయతీ సమరం




- జనవరి 14న తెలంగాణ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్
- ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికలు నిర్వహించే అవకాశం
- 3 దఫాలుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణపై కసరత్తు
- పంచాయతీ రాజ్ వ్యవస్థలో కొన్ని కీలక మార్పులు
- ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేత..రిజర్వేషన్లలో మార్పులు చేర్పులు
- కనీసం ఐదుగురు ఎంపీటీసీలతో ఒక ఎంపీపీ ఏర్పాటు
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎంపీపీ బిల్లు తెచ్చే యోచన

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ మరో ఎన్నికలకు సిద్ధమవుతోంది. పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తులు ప్రారంభించింది. వచ్చే ఏడాది జనవరి 14వ తేదీన పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఫిబ్రవరి 2వ వారంలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని తెలిసింది. మొత్తం 3 దఫాలుగా పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. పంచాయతీరాజ్ వ్యవస్థలో కూడా కొన్ని కీలక మార్పులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేతతోపాటు రిజర్వేషన్లలో మార్పులు చేర్పులపై వేగం పెంచినట్లు తెలుస్తోంది. మరోవైపు, కనీసం ఐదుగురు ఎంపీటీసీలతో ఒక ఎంపీపీ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ప్రస్తుతం కొన్ని మండలాల్లో ముగ్గురు ఎంపీటీసీలతో ఒక ఎంపీపీ ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎంపీపీ బిల్లు తెచ్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరి నెలతోనే తెలంగాణ సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ఇంఛార్జీల పాలన నడస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరగబోతున్న తొలి సర్పంచ్ ఎన్నికలు ఇవే కావడం గమనార్హం. దీంతో ఈ ఎన్నికలను

## భూ కబ్జాలపై సర్కార్ నజర్





- గత ప్రభుత్వ భూ కబ్జాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఎవర్నీ వదిలేది లేదు..కబ్జాదారులకు సీఎం వార్నింగ్
- రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం
- రెవెన్యూ శాఖకు అందిన ఫిర్యాదులపై చర్యలేవీ?
- 67,928 ధరఖాస్తులు ఏం చర్యలు తీసుకున్నారన్న సీఎం
- ఇకపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరిక

2

**అమరావతి-నవభూమిబ్యూరో:** గత జగన్ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలతో పాటు భూ కబ్జాలు భారీగా చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దాంతో రెవెన్యూ శాఖకు ఫిర్యాదులు సైతం భారీగా అందాయి. ఈ ఫిర్యాదులను పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ చొరవ తీసుకుంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అధ్యక్షతన శుక్రవారం అమరావతిలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌తోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ శాఖకు సంబంధించి.. ప్రజల నుంచి వస్తున్న వినతులు, వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలను సీఎం చంద్రబాబు.. ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం వివిధ శాఖలకు 1,74,720 వినతులు రాగా.. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 67,928 ధరఖాస్తులు వచ్చాయని సీఎంకు అధికారులు వివరించారు.
అలాగే ఈ శాఖలో రెవెన్యూ రికార్డులు, భూ కబ్జాలు, అసైన్మెంట్ భూములు తదితర సమస్యలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయని సీఎం చంద్రబాబుకు అధికారులు తెలియ జేశారు. ఈ ఫిర్యాదుల పరిష్కారం ఏ దశలో ఉందనే అంశాన్ని ఈ సందర్భంగా ఉన్నతాధి కారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే వినతులను సత్వరమే.. అదీ కూడా పూర్తి స్థాయిలో పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని వారికి సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.
వినతులుపై ప్రజలను అక్కడికి, ఇక్కడికి తిప్పే పరిస్థితి ఇకపై ఉంటే సహించేది లేదని ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు హెచ్చరించారు. అలాగే రెవెన్యూ

### 'లగచర్ల'లో ఫార్మా వద్దు!

## ఇండస్ట్రియల్ పార్క్ ముద్దు

- 'లగచర్ల'పై రేవంత్ సర్కారు కీలక నిర్ణయం
- ఫార్మా పరిశ్రమ ఏర్పాటుపై పెద్ద ఎత్తున నిరసనలు
- ప్రభుత్వం ఫార్మా పరిశ్రమ అనుమతుల రద్దు
- ఫార్మా విలేజ్‌కు భూసేకరణ నోటిఫికేషన్ ఉపసంహరణ
- అక్కడ పెట్టేది ఫార్మావిలేజి కాదని పారిశ్రామిక జోన్
- సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

2




**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఫార్మా పరిశ్రమల ఏర్పాటుపై పెద్ద ఎత్తున నిరసనల రావడంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వికారాబాద్ జిల్లా లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంది. ఫార్మా విలేజ్‌ల కోసం ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఆగస్టు 1న తెలంగాణ ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. లచగర్లలోని 580 మంది రైతులకు చెందిన 632 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం తాజాగా ఉపసంహరించుకుంది. వికారాబాద్ జిల్లాలో కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని లగచర్ల తోపాటు హకీంపేట, పోలేపల్లిలో ఫార్మా విలేజీల ఏర్పాటు ప్రతిపాదనలను వెనక్కి తీసుకుంది. మూడు గ్రామాల్లో 1358 ఎకరాల భూసేకరణ కోసం గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లను ఉపసంహరించుకుంది. ఫార్మా పరిశ్రమలపై లగచర్లలో రైతుల నుంచి పెద్ద

## తరుముకొస్తున్న తుపాను

- బంగాళాఖాతంలో 'ఫెంగల్' తుపాను
- కృష్ణపట్నం, నిజాంపట్నం పోర్టుల్లో
- మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక
- నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం
- నేడు తుపానుగా మారనుందని ఐఎండీ వెల్లడి
- నేడు మహాబలిపురం వద్ద తీరం దాటే అవకాశం

2




**అమరావతి-నవభూమిబ్యూరో:** నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం తుపానుగా మారనుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. ప్రస్తుతం ఈ తీవ్ర వాయుగుండం చెన్నైకి ఆగ్నేయంగా 380 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది తుపానుగా మారిన తర్వాత వాయవ్య దిశగా పయనిస్తూ, రేపు (నవంబరు 30) మధ్యాహ్నానికి కారైక్కాల్-మహాబలిపురం మధ్య తీరం దాటనుంది. ఈ తుపానుకు ఐఎండీ 'ఫెంగల్' అని నామకరణం చేసింది. ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమలో ఇవాళ, రేపు కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని ఐఎండీ వెల్లడించింది. నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. దక్షిణ కోస్తాలో

### రెండేళ్ల కనిష్టానికి

## జిడిపి వృద్ధి


**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** భారత్‌లో స్థూల జాతీయోత్పత్తి ( జిడిపి ) వృద్ధి రెండేళ్ల కనిష్టానికి పడిపోయింది. జులై -సెప్టెంబర్ త్రైమాసికంలో జిడిపి వృద్ధి 5.4 శాతంగా ఉన్నట్లు శుక్రవారం విడుదలైన అధికారిక సమాచరం తెలిపింది. గతేడాది ఇదే త్రైమాసికంలో జిడిపి వృద్ధి 8.1 శాతంగా ఉంది. తయారీ రంగంలో క్షీణత కారణంగా వృద్ధి నెమ్మదించినట్లు పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో (అక్టోబర్ -డిసెంబర్ 2022)లో మునుపటి కంటే కనిష్టం 4.3 శాతంగా ఉంది. వ్యవసాయం రంగ స్థూల విలువ జోడింపు (జివిఎ) 3.5 శాతంగా ఉంది. గతేడాది జులై -సెప్టెంబర్ త్రైమాసికంలో 1.7 శాతంగా నమోదైంది.




## చిక్కుల్లో కేసీఆర్?

- ఇథనాల్ పరిశ్రమ అనుమతులన్నీ కేసీఆర్ కనుసన్నుల్లోనే..
- మినహాయింపులన్నీ ఇచ్చి...స్వయంగా కీలక పత్రాలపై సంతకం
- పంచాయతీ,మున్సిపాల్టీ ఎన్వోసీ కూడా తీసుకోకుండానే అనుమతులు
- ఆంధ్రా ప్రాంతానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కుమారుడు మహేశ్‌కు చెందిన డిస్టలరీస్‌కు ఇథనాల్ పరిశ్రమ అప్పగింత
- సుధాకర్ యాదవ్ మాజీ మంత్రి తలసానికి వియ్యంకుడే
- వివరాలు,ఆధారాలతో బయటపెట్టిన రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ సర్కార్ ఆధారాలతో చిక్కుల్లో పడిన బీఆర్ఎస్





**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
నిర్మల్ జిల్లా ఇథనాల్ పరిశ్రమకు గత ప్రభుత్వ హయాంలో అనుమతులు ఇచ్చిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆధారాలతో సహా విడుదల చేయడంతో కేసీఆర్ చిక్కుల్లో పడ్డారు.
మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ వియ్యంకుడికి ఈ ఇథనాల్ పరిశ్రమ అప్పగించడానికి పెద్ద తంతే జరిగింది. అనుమతులు చకచకా జరిగాయి. కేంద్రం అనుమతి లేని ఉత్పత్తులకు అప్పటికే కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రజాభిప్రాయ, సేకరణ లేకుండానే ఫ్యాక్టరీ ఏర్పాటుటు మినహాయింపులు ఇచ్చారు. స్వయంగా అప్పటి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్వయంగా కీలక డాక్యుమెంట్లపై సంతకాలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. రెడ్ జోన్ ఫ్యాక్టరీకి అత్యవసరం పేరిట అనుమతులన్నీ ఇచ్చేసి చేతులు దులుపుకుంది. స్థానిక గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ నుంచి ఎన్వోసీలు లేకుండానే ఫ్యాక్టరీకి అనుమతులు లభించాయి. ఈ ఫ్యాక్టరీకి యజమాని ఆంధ్రా ప్రాంతానికి చెందిన మైదుకూరు టీడీపీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కుమారుడు పుట్టా మహేశ్ బాబు. ఈయన స్థాపించిన పీఎంకే డిస్టలరీస్ కంపెనీకి మహేశ్ మేనేజింగ్ డైరెక్టర్. పుట్టా సుధాకర్, మాజీ మంత్రి తలసానికి వియ్యంకుడు. ఈ డిస్టలరీస్ కంపెనీలో తలసాని కుమారుడు సాయికిరణ్ కొన్నాళ్ల పాటు డైరెక్టర్‌గా కొనసాగారు. మాజీ మంత్రి తలసాని ఒత్తిళ్లతోనే కేసీఆర్ ఈ ఫ్యాక్టరీకి అన్ని రకాల అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది.

### ఏపీ సచివాలయ ఉద్యోగుల నేత

## వెంకట్రామిరెడ్డి అరెస్ట్

- అర్ధరాత్రి తాడేపల్లిలో వెంకట్రామిరెడ్డి అరెస్ట్
- అనుమతి లేకుండా మద్యం పార్టీ
- వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం
- క్యాంటీన్,డైరెక్టర్ల పదవుల కోసం త్వరలో ఎన్నికలు
- డైరెక్టర్లుగా తమవాళ్లను గెలిపించుకునేందుకు
- ఉద్యోగులను ప్రలోభపెడుతున్నారని అరెస్ట్?

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఏపీ సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ నేత వెంకట్రామిరెడ్డి అరెస్ట్ అయ్యారు. అనుమతి లేకుండా మద్యం పార్టీని నిర్వహించినందుకు ఆయనను ఎక్సైజ్ పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. సచివాలయ ఉద్యోగుల క్యాంటీన్ డైరెక్టర్ పదవుల కోసం త్వరలో ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. వీటిని దృష్టిలో పెట్టుకుని ఆ డైరెక్టర్ పదవుల్లో తమ వాళ్లను గెలిపించుకోవాలనే ఉద్దేశంలో వెంకట్రామిరెడ్డి ఉద్యోగులకు ప్రలోభ పెట్టారనే కారణంతో అరెస్ట్ చేశారని అంటున్నారు. "ఏపీకి పొంచి ఉన్న తుపాను ముప్పు" గురువారం రాత్రి గుంటూరు జిల్లా తాడేపల్లిలోని కొండపావు లూరి గార్డెన్‌లో వెంకట్రామిరెడ్డి సచివాలయ ఉద్యోగులకు మందు, విందు పార్టీని ఏర్పాటు చేసినట్లే పక్కా సమాచారం అందడంతో ఎక్సైజ్

### ముస్లింలకు ఓటు హక్కు

## వద్దన్న పీఠాధిపతి

ముస్లింలపై విశ్వ ఒక్కలిగ మహా సంస్థానం మఠాధిపతి చంద్రశేఖరనాథ స్వామీజీ వివాదాస్పద వ్యాఖ్యలు 7



### రోడ్డుపై బోల్తా కొట్టిన

## ఆర్టీసీ బస్

11 మంది దుర్మరణం 3



### వైఎస్ వివేకా హత్య కేసు...

## వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం నోటీసులు

- వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న భాస్కర్ రెడ్డి
- భాస్కర్ రెడ్డికి బెయిల్ ఇచ్చిన తెలంగాణ హైకోర్టు
- బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సుప్రీంలో సీబీఐ పిటిషన్

2

**అమరావతి-నవభూమిబ్యూరో:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న భాస్కర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి

### ఆత్మగౌరవమే

## మా నినాదం

- మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయండి
- మాలల ఆత్మగౌరవం కోసం ఇది కీలకమైనది
- చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపు

2



# కొమురం భీం జిల్లా లో టైగర్ టెర్రర్..



**కొమురం భీం:-నవభూమి:** జిల్లాలో టైగర్ టెర్రర్. పులి దాడిలో ఓ మహిళ మృతి (%ఔశీఖఱ ఎఱవం%) చెందింది. దీంతో అటవీ గ్రామాల్లో భయాందోళన నెలకొంది. నాలుగేళ్లలో పులుల దాడిలో నలుగురు మృతి చెందారు. మహారాష్ట్ర నుంచి పులుల రాక పెరిగింది. జనావాసాలకు దగ్గరగా పులులు తిరుగుతున్నాయి. తాజాగా పులి దాడిలో మహిళ మృతి చెందింది. ఈ ఘటనతో స్థానిక ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. మృతురాలు గన్నారం వాసి మోర్లే లక్ష్మిగా గుర్తించారు. కాగజ్ నగర్ మండలం, నజ్రుల్ నగర్‌లో ఈ ఘటన జరిగింది. మహిళ వ్యవసాయ పనులకు వెళ్తుండగా పులి దాడి చేసింది. మహిళకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడున్నవారు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది.కాగా నిర్మల్ జిల్లా (%చీఱతీఎశ్రీ ఱఱర%.,) ఖానాపూర్ (%ఖష్ఱుఱుజూబతీ%) ప్రాంతంలో పెద్ద పులి (%ఱఅస్త్రవతీ%) సంచారం స్థానికంగా కలకలం రేపుతోంది. పులి దాడి చేసే ప్రమాదం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. కాగా పులి దర్జాగా రోడ్డు దాటుతూ స్థానికుల కంట పడింది. దీంతో వాహనదారులు పులిని సెల్ ఫోన్లతో ఫోటోలు తీసారు. ఈ క్రమంలో అటవీ అధికారులు దిమ్మదుర్తి సుర్జాపూర్, మాస్కాపూర్, ఎక్బాల్ పూర్ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.



## కేసీఆర్ దీక్ష ఫేక్.. విచారణ జరపాలి



**హైదరాబాద్-నవభూమి:** అధికారం కోల్పోయిన అనంతరం బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు అనుసరిస్తున్న వైఖరిపై మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్ రావు మండిపడ్డారు. గతంలో దీక్షా పేరుతో కేసీఆర్ ఫేక్ దీక్ష చేశారని ఆయన గుర్తు చేశారు. దీనిపై విచారణ జరపాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.న్యూఢిల్లీ, నవంబర్ 29: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం నాటి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) అధ్యక్షుడు కేసీఆర్ చేపట్టిన దీక్ష ఫేక్ అని మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్ రావు శుక్రవారం ఢిల్లీలో విమర్శించారు. కేసీఆర్ చేసిన దొంగ దీక్ష దివాస్‌పై కమిటి వేసి విచారణ జరపాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ దీక్ష చేసిన సమయంలో కేసీఆర్ జ్యూస్‌లు, మెడిసన్ తీసుకున్నారని ఆయన వివరించారు.

**హరీష్ రావు.. అగ్గిపెట్టి**

ఈ విషయాన్ని ఆ సమయంలోనే... తాను మీడియాకు వివరించానని గోనే ప్రకాష్ రావు తెలిపారు. ఈ విషయాన్ని బహిర్గతం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ఇంటెలిజెన్స్ వైఫల్యం చెందాయన్నారు. ఇక కేసీఆర్ సమీప బంధువు.. హరీష్ రావు ఆత్మాహుతి చేసుకుంటానంటూ పెట్రోల్ డబ్బా పట్టుకుని బెదిరించారని.. కానీ ఆయన అగ్గి పెట్టే తెచ్చుకోలేదని వ్యంగ్యంగా అన్నారు.

కవిత రంగ ప్రవేశం..తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమకారులను రెచ్చగొట్టి.. 1200 మంది ప్రాణాలను కేసీఆర్ తీశారని గోనే ప్రకాశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయిన అమరవీరుల కుటుంబాలను గుర్తించి.. వారికి ఉద్యోగాలు కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయితే దీక్ష దివాస్ పేరుతో గత రెండు రోజులు నుంచి బీఆర్ఎస్ పార్టీ ఒకటే హడావుడి చేస్తుందన్నారు. తెలంగాణ జాగృతి పేరిట కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత శుక్రవారం రంగ ప్రవేశం చేస్తున్నారని చెప్పారు.ఈశాన్య రాష్ట్రాల్లోని ఒకటైన ఇంఫాల్‌లో ఇరోం షర్మిల.. కేసీఆర్ కన్నా తక్కువ ఫ్లూయిడ్స్ తీసుకొని 13000 రోజులు దీక్ష చేసిందని ఈ సందర్భంగా గోనే ప్రకాష్ రావు గుర్తు చేశారు. కేసీఆర్ చేసిన దొంగ దీక్షను బయటపెడతామని గతంలో కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా గోనే ప్రకాష్ రావు ప్రస్తావించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం 1200 మంది మరణించారని తొలి అసెంబ్లీలో కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని సైతం గోనే ప్రకాష్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్‌ను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో గోనే ప్రకాష్ రావుపై విధంగా స్పందించారు. మరోవైపు.. గత పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. ఆ సమయంలో ఈ దీక్ష దివాస్‌ను నిర్వహించలేదనే ఓ చర్చ సైతం సాగుతుంది.

అధికారం కోల్పోయిన అనంతరం మళ్లీ బీఆర్ఎస్ పార్టీ దీక్ష దివాస్ పేరుతో కార్యక్రమాలు చేపట్టాలనే ఆలోచనతో బీఆర్ఎస్ అగ్రనేతలు వ్యూహాత్మకంగా వెళ్తున్నట్లు ఓ ప్రచారం సైతం సాగుతుంది. అదీకాక.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అమరులైన వారి కుటుంబాలను ఆదుకోలేదనే విమర్శ సైతం ఉంది. అలాగే ఉద్యమ సమయంలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన అనంతరం.. ఆయన పాలనలో తీసుకున్న నిర్ణయాలకు ఏ మాత్రం పొంతన లేదనే ఓ చర్చ సైతం నేటికి తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుంది.

## రూ. 30 లక్షల సైబర్ మోసాన్ని చాకచక్యంగా అడ్డుకున్న ఎస్బీఐ అధికారులు

**హైదరాబాద్-నవభూమి:** సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడూ సామాన్యులను టార్గెట్ చేసుకుని లూటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకోసం పలురకాల ఆఫర్లు లేదా అరెస్టుల పేరుతో జనాలను మభ్యపెట్టి దోచేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా సైబర్ కేటుగాళ్లు ఓ వ్యక్తిని బురిడి కొట్టించే ప్రయత్నాన్ని %బాదీ×% అధికారులు చాకచక్యంగా అడ్డుకున్నారు. ఈ సంఘటన హైదరాబాద్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోతుకుంట బ్రాంచ్‌లో చోటుచేసుకుంది. ఇక వివరాల్లోకి వెళితే ఓ 78 ఏళ్ల సీనియర్ సిటిజన్ ఎస్బీఐ బ్రాంచ్‌ని సందర్శించారు.

ఆ క్రమంలో తన సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ మూసివేయాలని బ్రాంచ్ మేనేజర్‌ను కలిసి అభ్యర్థించారు. దానిలోని రూ. 30 లక్షలను ఓ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయాలని కోరారు. అదే సమయంలో కస్టమర్ మొబైల్‌కు మోసగాళ్ల నుంచి త్వరగా నగదు బదిలీ చేయాలని తరచుగా కాల్స్ రావడాన్ని మేనేజర్ గమనించారు. అయితే మొత్తం డబ్బులు ఎందుకని మేనేజర్ ప్రశ్నించగా ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన తన భార్య చికిత్స కోసం నిధులు అవసరమని కస్టమర్ చెప్పాడు.

**అధికారుల పేరుతో ఫోన్ చేసి**

ఆ క్రమంలో బ్యాంకు అధికారికి అనుమానం వచ్చి ఆస్పత్రి పేరు, పేషెంట్ వివరాలను అడిగారు. కానీ ఆ వివరాలతో పేషంట్ ఎవరు లేరని తేలింది. దీంతో మేనేజర్ పోలీసులకు సమాచారం అందించారు. ఆ క్రమంలో కస్టమర్ అసలు విషయం వెల్లడించారు. సీనియర్ సిటిజన్ తనకు మలేషియా నుంచి 16 పాస్‌పోర్ట్‌లు, %ఙూవీ% కార్డులతో కూడిన పార్శిల్ వచ్చాయని తనను తాను ఢిల్లీ కస్టమ్స్ ఆఫీసర్‌గా పరిచయం చేసుకున్న వ్యక్తి గురించి తెలిపారు. ఆ వ్యక్తి సీనియర్ సిటిజన్ పేరుతో ఆధార్ కార్డుల ఆధారంగా 30 బ్యాంకు ఖాతాలు తెరిచి రూ. 88 కోట్ల మనీలాండరింగ్ మోసానికి పాల్పడ్డారని బెదిరించినట్లు చెప్పారు.

ఇలా ఫిర్యాదు..ఆ కేసు తొలగిపోవాలంటే తమ ఖాతాకు డబ్బులను బదిలీ చేయాలని సైబర్ నేరగాళ్లు కోరారని పూర్తి వివరాలను వెల్లడించారు. దీంతో అది నిజం కాదని కస్టమర్‌కు అధికారులు సర్ది చెప్పి పంపించారు. అంతేకాదు బ్రాంచ్ సిబ్బంది జోక్యం సీనియర్ సిటిజన్ డబ్బును పోగొట్టుకోకుండా కాపాడారని SBI ఈ సందర్భంగా వెల్లడించారు. దీంతోపాటు డిజిటల్ మోసాలు/అరెస్టుల గురించి ఏదైనా తెలియని కాల్స్ వస్తే 1930 లేదా ప్రభుత్వ పోర్టల్ www.cyber-crime.gov.inకి ఫిర్యాదు చేయాలని వినియోగదారులకు సూచించింది.

గతంలో కూడా ఇలాంటి ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. ఇదే నెలలో ఓ ఉద్యోగికి పలువురు డిజిటల్ అరెస్ట్ పేరుతో ఫోన్ చేసి దాదాపు రూ.13 లక్షలు లూటీ చేశారు. దీనికంటే ముందు ఓ మహిళకు కాల్ చేసి ఏకంగా 37 లక్షలకు బురిడీ కొట్టించారు. ఈ విధంగా సైబర్ నేరగాళ్లు ప్రతి రోజు అనేక మందిని టార్గెట్ చేసుకుని దోచేందుకు ప్లాన్ చేస్తున్నారు. దీంతో ఇలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు, పోలీసులు సూచిస్తున్నారు.

# రిషితేశ్వరి ఆత్మహత్య కేసు కొట్టివేసిన గుంటూరు కోర్టు



**హైదరాబాద్-నవభూమి:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన రిషితేశ్వరి ఆత్మహత్య కేసును గుంటూరు కోర్టు కొట్టేసింది. సరైన సాక్ష్యాధారాలు లేనందున ఈ నిర్ణయం తీసుకుంటున్నామని తుది తీర్పు వెలువరించింది. రిషితేశ్వరి స్వస్థలం తెలంగాణలోని వరంగల్. నాగార్జున యూనివర్సిటీలోని ఆర్కిటెక్చర్ కోర్సులో చేరింది. అయితే 2015 జూలై 14వ తేదీన రిషితేశ్వరి అనుమానాస్పదంగా మృతి చెందిన కనిపించింది. ఆమె మృతదేహం దగ్గర ఓ సూసైడ్ నోట్ కూడా దొరికింది. ర్యాగింగ్ కారణంగానే ఆత్మహత్య చేసుకుంటున్నట్లుగా సూసైడ్ నోట్‌లో కూడా పేర్కొంది. సీనియర్ విద్యార్థుల వేధింపులు తట్టుకోలేకపోతున్నానని ఆ లేఖలో తెలిపింది. దీంతో ఈ ఉదంతం అప్పట్లో సంచలనంగా మారింది. గుంటూరు కోర్టులో తొమ్మిదేళ్ల పాటు ఈ కేసుపై విచారణ జరిగింది. చివరకు ప్రాసిక్యూషన్ నేరం నిరూపించలేకపోవడంతో న్యాయస్థానం ఈ కేసును కొట్టివేసింది. రిషితేశ్వరి కేసులో అప్పీల్‌కు వెళ్లాలని నిర్ణయించినట్లు పీపీ వైకే తెలిపారు. ఆత్మహత్యకు ప్రేరేపించిన వారి పేర్లు డైరీలో ఉన్నాయని పేర్కొన్నారు. తనను ఏ విధంగా వేధించారో ఆ డైరీలో ఉందన్నారు. సీనియర్లు ఎలా వేధించారో డైరీలో స్పష్టంగా రాసి ఉందని చెప్పారు. ఫిర్యాదు చేసినా ప్రిన్సిపాల్ బాబురావు పట్టించుకోలేదన్నారు. ఫ్రెషర్స్ పార్టీలో లైంగికంగా వేధించారని చెప్పారు. గుంటూరు కోర్టు ఇచ్చిన తీర్పు న్యాయమైనది కాదని భావిస్తున్నామన్నారు. గుంటూరు తీర్పుపై రిషితేశ్వరి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తొమ్మిదేళ్లుగా పోరాడుతున్నామని.. ఇక ఓపిక లేదని రిషితేశ్వరి తల్లి తెలిపారు. న్యాయం జరుగుతుందని భావించామన్నారు. డైరీని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదో తెలియడం లేదని చెప్పారు. డైరీలో అన్ని వివరాలు ఉన్నాయన్నారు. ఈ కేసులో 170 మంది సాక్ష్యులు ఉన్నారని.. తమ కూతురు రాసిన లేఖ కూడా ఉందని.. వాటిని ఈ కేసులో ఎందుకు సాక్ష్యాలుగా పరిగణించలేదో అర్థం అవ్వడం లేదని కన్నీళ్లు పెట్టుకున్నారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయంపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలుస్తామని తెలిపారు. కోర్టులకు వెళ్లే ఆర్థిక స్తోమత తమకు లేదని.. ప్రభుత్వమే తమకు సాయం అందించాలని కోరారు.

# 26వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలి



**హైదరాబాద్-నవభూమి:** వచ్చే డీఎస్సీలో 26వేల ఉపాధ్యాయ పో స్టులను భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్. కృష్ణయ్య( డిమాండ్ చేశారు. నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేశ్ ఆధ్వర్యంలో గురువారం దిల్‌సుఖ్‌నగర్ లో నిర్వహించిన నిరుద్యోగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పాఠశాలకు వెళ్లి చూసినా ఉపాధ్యాయులు లేక ఖా ళీ కుర్చీలు దర్శనమిస్తుండగా, విద్యాశాఖ అధికారు లు మాత్రం టీచర్ పోస్టులు తక్కువగా ఉన్నట్లు తప్పుడు లెక్కలు చూపిస్తుండడం విడ్డూరంగా ఉం దని మండిపడ్డారు.ఇంగ్లీషు, మ్యాథ్స్ టీచర్ పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయని పలువురు నిరుద్యోగులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన వెల్లడించారు. పాఠశాలల్లో పీఈటీ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో స్పోర్ట్స్, ఆటలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థుల శారీరకదృఢత్వాన్ని పెంపొందించాలన్నారు. 20 ఏళ్లుగా ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం మూలంగా అవి మూసివేసే దిశలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. వెంటనే టీచర్ పోస్టులను భర్తీ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, ప్రొఫెసర్ మధు, లక్ష్మీనారాయణ, సి.రాజేందర్, అనంతయ్య, రవియాదవ్, నిఖిల్‌పటేల్ పాల్గొన్నారు.

# ఆత్మగౌరవమే మా నినాదం

## చెన్నూరు శాసనసభ్యులు డా. గడ్డం వివేక్

**కంటోన్మెంట్ , నవ భూమి ప్రతినిధి , నవంబర్ 29 :** మాల మాల ఉప కులాల ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో డిసెంబర్ ఒకటి ఆదివారం నా నిర్వహించే సింహ గర్జన సభను విజయవంతం చేయాలని చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక వెంకట్ స్వామి పిలుపునిచ్చారు . శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాల మాల అనుబంధం ఉప కులాల ఆత్మగౌరం కోసమే తాము సభ నిర్వహిస్తున్నామని ఇది ఎవరికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కులాల సమీకరణలో భాగంగా అన్ని కులాల వారు రెడ్డి సంఘం , పద్మశాలి సంఘం , గౌడ సంఘం, మున్నూరు కాపు సంఘం, వెలమ సంఘం , ముదిరాజ్ మహాసభ , లంబాడి హక్కుల పోరాట సమితి , రజక సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం లాంటివన్నీ కూడా వారి వారి సామాజిక చైతన్యం అభివృద్ధి కోసం సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారని అలాంటిదే మాలల ఆత్మగౌరవం నిలబడటం కోసం వారి చైతన్యాన్ని కలిగించడం కోసం ఉమ్మడిగా ఈ సమావేశం ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో మాలల జనాభా చాలా తక్కువ ఉందని తప్పుడు ప్రచారం జరుగుతుందని దీన్నే రాజకీయ పార్టీలు కూడా ధ్రువీకరించడం బాధాకరమని డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆందోళన వ్యక్తం చేశారు . మాల మాల ఉప కులాలు ముసుగు వేసుకొని ఇంట్లో కూర్చోవద్దని ప్రతి ఒక్కరు సమావేశానికి తరలి రావాలని కోరా రు. సింహ గర్జన సభను శాంతియుతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని డాక్టర్ వివేక్ వెంకటస్వామి కోరారు. మాల సామాజిక వర్గం పట్ల చులకన బావ ఏర్పడిందని మాలల్లో ఐక్యత తీసుకురావడం కోసం ఈ సింహగర్జన సభ ఉద్దేశమని తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షలకు పైన మాల మాల ఉపకులాలు జనాభా ఉందని గతంలో చాలా సార్లు తను చెప్పామని వివరించారు . ఇదే అంశంగా గత రెండున్నర నెలలుగా తెలంగాణ రాష్ట్రంలో జిల్లా జిల్లాల వారీగా సభలు సమావేశాలు నిర్వహించి మాలల ఆత్మగౌరవం తెలియచెప్పడం కోసమే సింహ గర్జన సభ ఉదేశమని చెప్పారు . ఇప్పటివరకు జరిగిన సభలు సమావేశాల్లో ఎవరిని ఎక్కడ నిందించలేదని తమ ఉద్దేశం అది కాదని తమ జాతి ప్రయోజనాలు ముఖ్యమని జిల్లాలలో సభలు సమావేశాలు నిర్వహించినప్పుడు మంచి స్పందన వచ్చిందని స్పష్టం చేశారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలతో కూడిన తీర్పు వల్ల మాల మాదిగల నష్టపోవడంతో పాటు రిజర్వేషన్లకే ప్రమాదం అని ఎప్పటి వరకైతే కుల వివక్షత ఉంటుందో అప్పటివరకు రిజర్వేషన్లు కొనసాగాలని ఆయన చెప్పారు. మరోవైపు ఎక్కడలేని విధంగా క్రిమిలేయర్ తీసుకువచ్చి రిజర్వేషన్ ల ను నిర్వీర్యం చేయాలని కుట్ర జరుగుతుందని ఆరోపించారు. భారత రాజ్యాంగంలో 341 వ అధికరణ ప్రకారం రిజర్వేషన్ల ను మార్పులు చేర్పులు చేయాలన్న పార్లమెంట్ కి అధికారం ఉందని రాష్ట్రాల వారిగా చేయడానికి వీలు లేదని డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు . ప్రస్తుతం కూడా హెూమో జీనియస్ ఒకే రకమైన జీవన విధానం ఉన్నంతకాలం సమాజంలో వివక్షత ఉందని దాని నిర్మూలించడానికి ప్రభుత్వాలు కృషి చేయవలసిన బాధ్యత ఉందని చెప్పారు . సుప్రీంకోర్టు తీర్పులోనే రాష్ట్రాల వారి ఎంపైరికల్ డాటా అంటే రిజర్వేషన్ల వల్ల ఎవరు లబ్ధి పొందారు , ఏ స్థాయిలో లబ్ధి పొందారు, ఇంకా లబ్ధి పొందని వారు ఎవరు అనేది ప్రతి కుటుంబం యొక్క సర్వే చేయాలని సూచించిందని చెప్పారు . అందులో ఒక సా రి లబ్ధి పొందితే ఆ కుటుంబానికి ఏ రకమైన రిజర్వేషన్ లబ్ది పొందకూడదని నిబంధన ప్రమాదకరమైందని అందువల్లనే సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా వ్యతిరేకిస్తునా మని డాక్టర్ వివేక్ వెంకటస్వామి చెప్పారు . సింహ గర్జన సభకు మాల మాల ఉప కులాల వారు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని ఆత్మగౌరవం కాపాడుకోవడానికి ఇది కీలక సమయమని గ్రామ గ్రామాల, మున్సిపల్ మరియు టౌన్ ప్రాంతాల నుండి మాల మాల ఉపకుల ప్రజలందరూ తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో మాల సంఘాల ప్రతినిధులు డి సర్వయ్య , జి చెన్నయ్య , చెరుకు రామ్ చందర్ , మందాల భాస్కర్ , డాక్టర్ మంచాల లింగస్వామి ఇతర విద్యార్థి సంఘం నాయకుడు పాల్గొన్నారు.





**మాలల సింహ గర్జన పోస్టర్ విడుదల**

డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) రూపొందించిన పోస్టర్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంచాల లింగస్వామి ఆధ్వర్యంలో చెన్నూరు ఎమ్మెల్యే డా.జి.వివేక్ వెంకటస్వామి ఆయన నివాసంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ "మాలల అస్తిత్వం, ఆత్మ గౌరవం కోసం మాలలను ఐక్యం చేయడం కోసం డిసెంబర్ 1 న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో మాలల సింహ గర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నాం. ఈ సభ ఎవరికీ వ్యతిరేకం కాదని, మాల జాతి జాగృతం కోసమే నిర్వహిస్తున్నామని, యావత్ తెలంగాణ రాష్ట్రం నుండి విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి హైదరాబాద్ నగరాన్ని నీలిమయం చేయాలని, మాలల సత్తా చూపించాలని" అన్నారు.

ఈ కార్యక్రమంలో అంసా రాష్ట్ర కార్యదర్శి నీరడి సూర్యం, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య, కన్వీనర్ డి. సర్వయ్య, ఓయూ జేఏసీ చైర్మన్ మాందాల భాస్కర్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, చెరుకు రాం చందర్, సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు, విద్యార్థి నాయకులు చిక్కుడు వెంకట్, సైదులు, వీరస్వామి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక పంచాయతీ సమరం

**(1వపేజీ తరువాయి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానిదే తుది నిర్ణయమని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్లు ఉంటాయని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే ప్రకటించింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తామని పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికల జాబితాల ఆధారంగా వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలను రూపొందించింది.

# భూ కబ్జాలపై సర్కార్ నజర్

**(1వపేజీ తరువాయి)** శాఖ పరిధిలో అధిక సంఖ్యలో సమస్యలు, ప్రజలు ఇబ్బందులు పడడానికి గల కారణాలను పూర్తి స్థాయిలో విశ్లేషించి సమూల మార్పులు చేయాలని అధికారులకు సీఎం సూచించారు.

రెవెన్యూ సేవలు ప్రజలు సులభంగా పొందేందుకు అవసరమైన ప్రక్షాళన చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఏ తరహా ఫిర్యాదును ఎలా పరిష్కరిస్తున్నారు.. అందుకోసం ఎంత సమయం తీసుకుంటున్నా రంటూ.. అధికారులకు ఈ సందర్భంగా సీఎం ప్రశ్నలు సంధించారు. ఫిర్యాదులు పరిష్కరించే క్రమంలో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవుతుందా? లేదా? అనే అంశాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.

గత జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ పార్టీ నేతలు వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు.. బాధితులుగా మారారు. దీంతో తమ సమస్యలు ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇంతలో మళ్లీ ఎన్నికలు రానే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో బాధితులుగా మారిన వారంతా.. ఫిర్యాదు చేసేందుకు క్యూ కట్టారు. ఈ నేపథ్యంలో వారి సమస్యలు ఎంత వరకు పరిష్కరించారనే అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

**రెవెన్యూ శాఖ సమూల ప్రక్షాళన...**

రెవెన్యూ సేవలు సులభతరం కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆన్‌లైన్‌లో అన్ని సర్వీసులు అందుబాటులోకి రావాలని చెప్పారు. ధ్రువపత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉండకూడదన్నారు. రెవెన్యూ శాఖలో ప్రజల అర్జీల పరిష్కారంపై థర్డ్ పార్టీతో ఆడిట్ చేస్తామని అన్నారు. ఆన్‌లైన్ రికార్డులు మార్చి ప్రజలను భయపెట్టి భూములు కొట్టేసిన వారిపైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రెవెన్యూ శాఖ సమూల ప్రక్షాళన....తప్పు చేసే అధికారులకూ శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. రీసర్వేతో తెలెత్తిన 2.29 లక్షల సమస్యల సత్వర పరిష్కారిస్తామని అన్నారు. సమస్యలకు తావు లేకుండా రీ సర్వే చేపట్టాలని కోరారు. ఫ్రీ హోల్డ్ భూముల్లో జరిగిన 7,827 ఎకరాల అక్రమ రిజిస్ట్రేషన్‌లపై విచారణ చేపట్టాలని ఆదేశించారు.

# తరుముకొస్తున్న తుపాను

**(1వపేజీ తరువాయి)** గరిష్ఠంగా గంటకు 75 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టం చేసింది. ఇప్పటికే వేటకు వెళ్లిన వారు వెంటనే తీరానికి చేరుకోవాలని సూచించింది.

కాగా, తుపాను నేపథ్యంలో, ఏపీలోని కృష్ణపట్నం, నిజాంపట్నం పోర్టుల్లో మూడో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రాష్ట్రంలోని మిగిలిన పోర్టుల్లో ఒకటో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

ఏపీ సచివాలయ ఉద్యోగుల నేత వెంకట్రామిరెడ్డి అరెస్ట్

స్థానిక పోలీసులతో కలిసి దాడులను నిర్వహించారు. అనుమతులు లేకుండా మందు పార్టీని నిర్వహించడంతో ఆయనను అరెస్ట్ చేశారు. సంఘటన స్థలం నుంచి పెద్ద ఎత్తున మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. %ఙూణ% సచివాలయం క్యాంటీన్‌లో మొత్తం 10 డైరెక్టర్ పదవుల కోసం ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తం 28 మంది పోటీలో నిలిచారు. వీరిలో 11 మంది వెంకట్రామిరెడ్డి వర్గానికి చెందిన వారు. తన వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించుకోవాలనే ఉద్దేశంతో సచివాలయ ఉద్యోగులకు మందు, విందు పార్టీతో ప్రలోభ పెట్టినట్లు వెంకట్రామిరెడ్డిపై కేసు నమోదు చేశారు. మద్యం పార్టీని నిర్వహించడానికి ముందస్తు అనుమతులను తీసుకోకపోవడం, ఎక్సైజ్ నిబంధనలను ఉల్లంఘించడం వంటి పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.


# వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం..

**(1వపేజీ తరువాయి)** తెలిసిందే. ఈ బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్ ను చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. అనంతరం భాస్కర్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మార్చికి వాయిదా వేసింది. వివేకా హత్య జరిగి ఐదేళ్లకు పైగా అయింది. సుదీర్ఘ కాలంగా ఈ కేసును సీబీఐ విచారిస్తోంది. అయినప్పటికీ కేసు విచారణ ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు.

## కేంద్ర ఓబిసి జాబితాలో లేని కులాలను చేర్చాలి

## బీసీ కమిషన్ తీర్మానం

**హైదరాబాద్, నవంబర్ 29, నవ భూమి ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితాలో ఉండి కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చబడని 40 కులాలను వెంటనే కేంద్ర జాబితాలో కలిపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని బీసీ కమిషన్ తీర్మానించింది. ఇటీవల పాత ఉమ్మడి జిల్లా కేంద్రాలలో జరిపిన బహిరంగ విచారణలలో వచ్చిన వినతులను కమిషన్ ఈ రోజు ఖైరతాబాదు లోని కార్యాలయంలో సమీక్షిస్తూ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర బీసీ జాబితాలో 130 కులాలు ఉండగా, కేంద్ర ఓబిసి జాబితాలో రాష్ట్రానికి చెందిన 90 కులాలు మాత్రమే ఉన్నాయి. కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చబడని 40 కులాలను కేంద్ర జాబితాలో కలిపేందుకు రాష్ట్రం ఇదివరకే ప్రతిపాదనలు పంపినప్పటికీ, ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. తొలి విడతలో అక్టోబరు 28 నుండి నవంబరు 2 వరకు రెండవ విడతలో నవంబరు 18 నుండి 26 వరకు కమిషన్ బహిరంగ విచారణ జరిపిన విషయం తెలిసిందే. మరోవైపు, దొమ్మర, పిచ్చకుంట్ల, బుడబుక్కల, తమ్మలి తదితర కులాల పేర్లలో మార్పులను కోరుతూ వచ్చిన వినతులపట్ల సానుకూలంగా స్పందించిన కమిషన్ ఈ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ తరువాత ప్రభుత్వానికి తమ సిఫారసులు అందించాలని నిర్ణయించింది. ఈ విషయంలో ప్రజాభిప్రాయాలు కోరుతూ కమిషన్ ఒక నోటిఫికేషన్ జారీ చేసి నెల రోజుల పాటు అభిప్రాయాలను స్వీకరించనుంది. ఇంకా వివిధ అంశాలపై తగు పరిశీలనలు చేసి ప్రభుత్వానికి నివేదించాలని కమిషన్ నిర్ణయించింది. అంతకుముందు బీసీ వెల్ఫేర్ శాఖ సెక్రెటరీ శ్రీ. ఇ. శ్రీధర్, ఐఏఎస్ కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ మరియు సభ్యులతో భేటీ అయి వివిధ అంశాలు చర్చించారు. కమిషన్ సమావేశం అనంతరం అక్బరుద్దీన్ నేతృత్వంలో ఎం.ఐ.ఎం ప్రజాప్రతినిధుల బృందం కమిషన్ తో భేటీ అయి ముస్లింలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల పెంపు తదితర అంశాలపై విజ్ఞాపన పత్రం సమర్పించారు.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
శనివారం
30 । నవంబర్ । 2024

## బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి..




**పట్నా-నవభూమి:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ల ద్వారా ఎన్నికలు నిర్వహించడచడంవల్ల అవకత వకలు చోటుచేసుకున్నాయని, ఈవీ ఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చ నేది రుజువు కూడా అయ్యిందని ఆర్జేడీ అధ్యక్షుడు కేంద్ర మాజీ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ అన్నారు.

బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి.. లాలూ యాదవ్ డిమాండ్ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌ల ద్వారా ఎన్నికలు నిర్వహించడచడంవల్ల అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చనేది రుజువు కూడా అయ్యిందని ఆర్జేడీ అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ అన్నారు. ఈవీఎంల ద్వారా ఎన్నికల నిర్వహణను తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని చెప్పారు.

ఈవీఎంలకు బదులుగా మునుపటిలా బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని లాలూ డిమాండ్ చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహిస్తేనే పారదర్శకత ఉంటుందని చెప్పారు. అదేవిధంగా వచ్చే ఏడాది జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమ పార్టీకి ఫుల్ మెజారిటీ వస్తుందని అన్నారు.

## జైలులో కాన్పు బిడ్డపై ప్రభావం చూపుతుందన్న కోర్టు.. నిండు గర్భిణీకి బెయిల్



**ముంబై - నవభూమి::** జైలులో కాన్పు వల్ల పుట్టే బిడ్డతోపాటు తల్లిపై ప్రభావం చూపుతుందని కోర్టు అభిప్రాయపడింది. ఖైదీతో సహా ప్రతి వ్యక్తి గౌరవానికి అర్హులని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రసవం కోసం నిండు గర్భిణీకి ఆరు నెలల తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. 2024 ఏప్రిల్‌లో గోండియా రైల్వే భద్రతా దళం రైలులో తనిఖీలు చేసింది. మాదక ద్రవ్యాలు కలిగిన సురభి సోనితో సహా ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. 33 కిలోల గంజాయిని వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు.కాగా, అరెస్ట్ నాటికి సోనీ రెండు నెలల గర్భవతి. ప్రస్తుతం నెలలు నిండటంతో మానవతా దృక్పథంతో కాన్పు కోసం బెయిల్ మంజూరు చేయాలని బాంబే హైకోర్టుకు చెందిన నాగ్‌పూర్ బెంచ్‌ను ఆమె ఆశ్రయించింది. అయితే సోనీ విజ్ఞప్తిని ప్రాసిక్యూషన్ వ్యతిరేకించింది. ఆమె డెలివరీ కోసం జైలులో తగిన జాగ్రత్తలు తీసుకుంటామని కోర్టుకు చెప్పారు.మరోవైపు జస్టిస్ ఊర్మిళా జోషి నేతృత్వంలోని సింగిల్ బెంచ్, సోనీ పిటిషన్‌పై విచారణ జరిపింది. జైలు వాతావరణంలో బిడ్డను ప్రసవించడం తల్లితోపాటు పుట్టే బిడ్డపై ప్రభావం చూపుతుందని ధర్మాసనం తెలిపింది. ఖైదీతో సహా ప్రతి వ్యక్తి గౌరవానికి అర్హులని స్పష్టం చేసింది. మానవీయ కోణంలో కూడా పరిగణించాలని పేర్కొంది. జైలు బయట కాన్పు కోసం సురభి సోనీని ఆరు నెలలు తాత్కాలిక బెయిల్‌పై విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది. నవంబర్ 27న ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

## శబరిమల అయ్యప్ప మెట్లపై ఫోటో దిగిన 23 మంది పోలీసులకు శిక్ష ఏంటో తెలుసా?



**తిరువనంతపురం: నవభూమి:** శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో ఉన్న పవిత్రమైన 18 మెట్లపై 23 మంది పోలీసులు గ్రూప్ ఫోటో దిగిన ఘటనలో ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలు తీసుకున్నది. ఆ పోలీసులు తక్షణమే సత్ప్రవర్తన కోసం కఠినమైన శిక్షణ తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎస్‌ఏపీ క్యాంప్‌కు చెందిన పోలీసు ఆఫీసర్లు.. ఇప్పుడు కన్నూర్‌లోని కేఏపీ-4 క్యాంపునకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. ఆ క్యాంపులో సత్ప్రవర్తన పొందేలా పోలీసులకు కఠిన శిక్షణ ఇవ్వనున్నారు. ఏడీజీపీ ఎస్ శ్రీజిత్ ఆదేశాల మేరకు శిక్షణ కొనసాగనున్నది. క్రమశిక్షణ చర్యల గురించి హైకోర్టుకు తెలియజేశారు.అయ్యప్ప సన్నిధానంలో మెట్లపై నిలుచుని ఫోటో దిగిన పోలీసులు తమ వెనుక భాగాన్ని దేవుడి వైపు ఉంచారు. దీని పట్ల వివాదం చెలరేగింది. సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో విమర్శలు రావడంతో.. 23 మంది ఆఫీసర్లను శిక్షణ కోసం వెనక్కి రప్పించారు. సన్నిధానం స్పెషల్ ఆఫీసర్ నుంచి కూడాఏడీజీపీ రిపోర్టును కోరారు.18 మెట్లపై పోలీసులు ఫోటోషూట్ చేయడాన్ని విశ్వ హిందూ పరిషత్ విమర్శించింది. అయ్యప్ప భక్తులు ఎవ్వరూ దేవుడికి వెన్ను చూపించరని పేర్కొన్నది. ఆలయ పవిత్రతను పోలీసులు దెబ్బతీసినట్లు వీహెచ్‌పీ ఆరోపించింది.

## సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ.. వీటిపైనే ప్రధానంగా చర్చ..!




**న్యూఢిల్లీ-నవభూమి:** కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. దేశ రాజధాని ఢిల్లీలోని ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్‌లో ఈ సమావేశం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సమక్షంలో జరుగుతున్న ఈ సమావేశానికి సీడబ్ల్యూసీ సభ్యులంతా హాజరయ్యారు.వారిలో పీ చిదంబరం, జైరామ్ రమేశ్, శశిథరూర్, అజయ్ మాకెన్, రాజీవ్ శుక్లా, రణ్‌దీప్ సుర్జేవాలా, సచిన్ పైలట్, ప్రియాంకాగాంధీ తదితరులు ఉన్నారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాలను మూటగట్టుకున్న నేపథ్యంలో ఆ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశమవడం ప్రాధాన్యం సంతరించుకుంది.మహారాష్ట్ర, హర్యానాల్లో గెలిచేందుకు మంచి అవకాశాలున్నా కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడగానికి కారణాలు ఏమిటి..? లోపాలు ఎక్కడున్నాయ్..? అనే అంశాలు ఈ సమావేశంలో చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కూడా సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. కాగా హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు తమదేనన్న ధీమాతో బరిలో దిగిన కాంగ్రెస్.. ఫలితాలు భిన్నంగా రావడంతో ఖంగుతిన్నది.హర్యానాలో అధికార బీజేపీకి వ్యతిరేక పవనాలు వీచినా.. ఆ పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోలేకపోయింది. మహారాష్ట్రలో కూడా మహాయుతి కూటమిపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. కానీ ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి దాన్ని తనకు అనుకూలంగా మలచుకోవడంలో విఫలమైంది. మహాయుతికే ప్రజలు మళ్లీ పట్టం కట్టారు.

## భారీ మొసలిని భుజంపై మోశాడు



**న్యూఢిల్లీ-నవభూమి:**లక్నో: గ్రామంలోకి ప్రవేశించిన పెద్ద మొసలి సుమారు నెల రోజులుగా గ్రామస్తులను భయాందోళనకు గురి చేసింది. చివరకు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది ఆ మొసలిని పట్టుకున్నారు. అయితే తాళ్లతో కట్టేసిన ఆ భారీ మొసలిని ఒక వ్యక్తి తన భుజంపై మోశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని హమీర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నెల రోజుల కిందట పౌతియాఖుర్ద్ గ్రామంలోని చెరువులో మొసలి కనిపించింది. దీనిని చూసి గ్రామస్తులు భయాందోళన చెందారు. నీటి కోసం ఆ చెరువు వద్దకు వెళ్లడం మానుకున్నారు. అలాగే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.మరోవైపు ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఆ మొసలి కదలికలను గుర్తించారు. 20 అడుగుల పొడవు, 150 కిలోల బరువున్న భారీ మొసలిని చివరకు పట్టుకున్నారు. దాని కాళ్లు, నోటిని తాళ్లతో కట్టేశారు. మరోచోటుకు దానిని తరలించారు.

# కాళ్లు పట్టుకున్నా కనికరించని తండ్రి..



**న్యూఢిల్లీ-నవభూమి:**ఆయనో సాధారణ విలేకరి. లగ్జరీగా బతకాలనుకున్నాడు. తాహతుకు మించి అప్పులు చేశాడు. అప్పుల వాళ్లు డబ్బులు చెల్లించాలంటూ ఒత్తిడి చేశారు. చివరికి ఏం చేయాలో తెలియక తన ఇద్దరు కూతుళ్లను చంపి తానూ ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నాడు. ఈవూరు మండలంలో ఈ దారుణం చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా ఈవూరు మండలం వనికుంటకు చెందిన తురుమెళ్ల వెంకట నాగాంజనేయ శర్మకు ఇద్దరు కూతుళ్లు యామిని (10), కావ్య(7) ఉన్నారు. ఆయన తన తాహతుకు మించి అప్పులు చేశాడు. అప్పులు ఇచ్చిన వారు వేధిస్తుండడంతో బతకడం వృథా అని అనుకున్నాడు. దాంతో కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవాలని భావించాడు. ముందుగా తని ఇద్దరు కూతుళ్లను చంపి తరువాత తాను సూసైడ్ చేసుకోవాని అనుకున్నాడు. దీంతో కూతుళ్లను ఆస్పత్రిలో చూపించాలంటూ బైక్‌పై ముప్పాళ్ల కాల్వ మీదుగా తీసుకెళ్లాడు. కాల్వ వద్దకు రాగానే కూతుళ్లతో సహా బైక్‌ను కాలువలోకి తీసుకెళ్లాడు. దీంతో కాలువలో పడ్డాక చిన్న కూతురు కావ్య వెంటనే మునిగిపోయింది. పెద్ద కూతురు మాత్రం కాల్వలో పైకి తేలింది. 'నాన్నా.. నాన్నా' అంటూ ప్రాణభయంతో తండ్రి కాళ్లు పట్టుకుంది. అయినప్పటికీ అతను కనికరించలేదు. చిన్నారిని నీటిలోనే లోపలికి నెట్టాడు. అతను మాత్రం సాఫీగా ఈత కొట్టుకుంటూ బయటకు వచ్చేశాడు. అదే సందర్భంలో అటువైపుగా వస్తున్న వారు ఈ ఘటనను చూసి నివ్వెరపోయారు. తన పాల వాహనాన్ని ఆపి నాగాంజనేయశర్మను నిలదీశారు. ఎవరు నువ్వు.. ఎందుకు ఇలా చేశావు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను సెల్‌ఫోన్ మాట్లాడుతుండగా.. బైక్ అదుపుతప్పి కాలువలోకిదూసుకెళ్లిందని చెప్పుకొచ్చాడు. తాను జరిగిన ఘటనను చూశానని కావాలనే పిల్లలను కాలువలో ముంచేశావని అతను ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ తరువాత ఆ పాల వాహనం అతను జరిగిన విషయాన్ని ముప్పాళ్లకు వెళ్లి చెప్పాడు. అయితే.. అతను అక్కడి నుంచి వెళ్లిపోగానే నాగాంజనేయ శర్మ మళ్లీ కాలువలోకి దూకాడు. కానీ.. ప్రాణం మీద తీపితో మళ్లీ ఈత కొడుతు ఒడ్డుకు చేరాడు. అక్కడ గడ్డి పరకను పట్టుకొని కేకలు వేయడంతో.. గ్రామస్తులు వచ్చి అతడిని పైకి తీశారు. అనంతరం కాల్వలో గాలింపు చేపట్టి యామిని, కావ్య మృతదేహాలను బయటకు తీశారు. కాగా.. ఇద్దరు కూతుళ్లను కావాలనే చంపిన నిందితుడు నాగాంజనేయ శర్మను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. జ్యుడిషియల్ 14 రోజుల రిమాండ్ విధించింది.

## పార్టీలో ఆడుతూ పాడుతూ ట్రంప్ - మస్క్..



**న్యూఢిల్లీ-నవభూమి:**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించినప్పటి నుంచీ మునుపటికంటే ఎక్కువగా డొనాల్డ్ ట్రంప్ ఎలాన్ మస్క్‌లు ఆత్మీయంగా, సన్నిహితంగా, సరదాగా, సందడిగా ఉంటున్నారని అంటున్నారు. ఈ క్రమంలో.. కలిసి పార్టీల్లో పాల్గొని, ఆడుతూ పాడుతూ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఓ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. . అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాన్ మస్క్ డొనాల్డ్ ట్రంప్ లు కలిసి సందడి చేస్తున్న వీడియోలు వైరల్ గా మారుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా డొనాల్డ్ ట్రంప్ తన భార్య మెలానియా, కొడుకు బారన్ ట్రంప్ తో కలిసి "థ్యాంక్స్ గివింగ్" పార్టీలో పాల్గొన్నారు. మార్-ఎ-లాగో రిసార్ట్స్ లో జరిగిన ఈ పార్టీలో మస్క్ పాల్గొన్నారు.ఈ సమయంలో ఎలాన్ మస్క్, డొనాల్డ్ ట్రంప్ ఇదరూ "వై.ఎం.సీ.ఏ." పాటకి డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ఈ సమయంలో ఫుల్ జోష్ లో ఉన్నట్లు కనిపించిన ట్రంప్.. ఎలాన్ మస్క్ భుజంపై తట్టి మరీ ఉషారులో చేశారు. టేబుల్ పై దరువు వేస్తూ కనిపించారు. చేతులను గాల్లోకి ఊపుతూ.. కుర్చున్న చోట రిథమిక్ గా స్పందించారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇక మరో వీడియోలో బిలియనీర్ ఎలోన్ మస్క్.. సిల్వెస్టర్ స్టాలిన్ తో చాట్ చేస్తూ కనిపించారు. ఆ ఫ్రేం లో ట్రంప్ కూడా ఉన్నప్పటికీ ఆయన మరో పనిలో బిజీగా ఉన్నట్లు కనిపించారు. ఎలాన్ మస్క్ తన తల్లితో కలిసి ఈ పార్టీలో పాల్గొనగా.. డొనాల్డ్ ట్రంప్ తన భార్య, కుమారుడితో కలిసి పాల్గొన్నారు.

## షాకింగ్... వాయు కాలుష్యం వల్ల ఇన్ని మరణాలా?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీలో వాయు కాలుష్య తీవ్రత ప్రమాధకర స్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అత్యంత ప్రమాధకర స్థాయికి చేరిన పరిస్థితి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఢిల్లీ ప్రజల ఊపిరితిత్తులు కచ్చితంగా ఎంతో కొంత నాశనం అయ్యి ఉంటాయంటూ పరిశోధకులు చెబుతున్నారు! ఈ సమయంలో వాయు కాలుష్యం వల్ల సంభవిస్తున్న మరణాల సంఖ్య షాకింగ్ గా ఉంది. వాయు కాలుష్యం దేశ రాజధాని ఢిల్లీని వణికిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడి ప్రజల ఆరోగ్యంపై ఇప్పటికే ఈ సమస్య తీవ్ర ఇబ్బందులు కలిగించి ఉంటుందని అంటున్నారు. ఈ సమయంలో.. ప్రపంచానికే పెనుముప్పుగా పరిణమించిన వాయు కాలిష్యం వల్ల సంభవిస్తోన్న మరణాలు, ఇందులో భాగంగా... ది లాన్సెట్ జర్నల్ తాజా అధ్యయనంలో కీలా విషయాలు వెల్లడించింది. ఇందులో భాగంగా.. వేగంగా పుంజుకుంటున్న పారిశ్రామికీకరణతో పాటు కార్చిచ్చు కూడా గాలి కాలుష్యానికి కారణమవుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. వందల ఎకరాల్లో అడవులు దహనం అవుతుండటం పెను సమస్యగా మారిందని అంటున్నారు. దీని వల్ల ప్రతీ ఏటా 15 లక్షల మంది మృత్యువాత పడుతున్నట్లు ది లాన్సెట్ జర్నల్ అధ్యయనం వెల్లడించింది. ఇదే సమయంలో... 2000–2019 మధ్య ఈ కార్చిచ్చు గాలి కాలుష్యంతో ఏటా 4,50,000 మంది గుండె జబ్బులతో, మరో 2,20,000 శ్వాస సంబంధిత సమస్యలతో మృత్యువాతపడ్డారని వెల్లడించింది. ఒక్క ఆఫ్రికాలోనే 40 శాతం మరణాలు నమోదయ్యాయని తెలిపింది. అయితే... ఈ మరణాల్లో 90శాతం మంది పేద, మధ్యతరహా ఆదాయం ఉండే దేశాల్లోనే చోటు చేసుకున్నట్లు అధ్యయనం వెల్లడించింది. ఇదే సమయంలో... ప్రధానంగా చైనా, కాంగో, భారత్, ఇండోనేషియా, నైజీరియాలలో అత్యధిక మరణాలు సంభవించిన దేశాల జాబితాలో ఉన్నాయని తెలిపింది. పైగా... రానున్న రోజుల్లో ఈ మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్న నిపుణులు.. ఈ మరణాల సంఖ్యను తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## బైక్‌ను తప్పించే క్రమంలో ఆర్టీసీ బస్సు బోల్తా.. తొమ్మిది మంది మృతి



**న్యూఢిల్లీ-నవభూమి:** మహారాష్ట్ర లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. గోండియా జిల్లాలోని కొహ్మారా స్టేట్ హైవేపై శుక్రవారం ఆర్టీసీ బస్సు బోల్తా పడింది ఈ ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు.శుక్రవారం మధ్యాహ్నం సమయంలో 35 మంది ప్రయాణికులతో మహారాష్ట్ర స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కు చెందిన బస్సు నాగ్‌పూర్ నుంచి గోండియాకు వెళ్తోంది. ఖజ్రీ గ్రామ సమీపంలోకి రాగానే బైక్‌ను తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో తొమ్మిది మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు.ప్రమాద సమయంలో అక్కడే ఉన్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన ప్రయాణికులను చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు క్రేన్ సాయంతో బోల్తా పడిన బస్సును తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.

## కాగడాల ర్యాలీలో అపశృతి.. 30 మందికి కాలిన గాయాలు



**భోపాల్:-నవభూమి:** కాగడాల ర్యాలీలో అపశృతి జరిగింది. ఊరేగింపు తర్వాత మండుతున్న కాగడాలను పట్టుకున్న వారు వాటిని ఆర్పేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ సంఘటనలో మహిళలు, పిల్లలతో సహా 30 మందికి కాలిన గాయాలయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 2009 నవంబర్ 28న పోలీస్ అధికారి సీతారాం బాతం సహా ముగ్గురు వ్యక్తులను నిషేధిత స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (సిమి) సభ్యులు హత్య చేశారు. ఈ నేపథ్యంలో ఈ ముగ్గురు వ్యక్తుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 28న కాగడాలతో ఊరేగింపు నిర్వహిస్తారు.కాగా, గురువారం సాయంత్రం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాగడాల ర్యాలీ అర్ధరాత్రి వేళ ఖాండ్వా నగరంలోని క్లా టవర్ వద్ద ముగిసింది. దీంతో మండుతున్న కాగడాలను పట్టుకున్న వారు వాటిని ఆర్పేందుకు ప్రయత్నించారు. అక్కడ ఏర్పాటు చేసిన పెద్ద నీటి తొట్టిలో తలకిందులుగా కాగడాలను ముంచారు. అయితే ఉన్నట్టుండి పెద్ద ఎత్తున్న మంటలు ఎగసిపడ్డాయి. మహిళలు, పిల్లలతో సహా 30 మందికి కాలిన గాయాలయ్యాయి.మరోవైపు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక చికిత్స తర్వాత 18 మందిని తమ ఇళ్లకు పంపినట్లు చెప్పారు. మిగిలిన 12 మందికి చికిత్స అందిస్తున్నారని, వారికి ప్రాణాపాయం లేదని వివరించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఢిల్లీ పాఠశాలకు బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ-నవభూమి:**దేశ రాజధాని ఢిల్లీలో గురువారం భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటన మరవకముందే తాజాగా ఓ పాఠశాలకు బాంబు బెదిరింపులు రావడం ఇప్పుడు కలకలం రేపుతోంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రోహిణి ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలకుశుక్రవారం ఈ బెదిరింపులు వచ్చాయి. ఆగంతకులు 10:57 సమయంలో ఈమెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. వెంటనే అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం.. పోలీసులకు సమాచారం ఇచ్చింది. అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని.. విద్యార్థులను, సిబ్బందిని బయటకు పంపించారు. అనంతరం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాల ప్రాంగణంలో తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.ఢిల్లీ ప్రశాంత్ విహార్‌లోని పీవీఆర్ మల్టీప్లెక్స్‌కు సమీపంలో గురువారం ఉదయం స్వల్ప తీవ్రత గల బాంబు పేలింది. దీంతో స్థానికులు, మల్టీప్లెక్స్‌కు వచ్చిన ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పీవీఆర్ మల్టీప్లెక్స్‌కు కొద్ది మీటర్ల దూరంలోనే జరిగిన పేలుడులో ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఘటనా స్థలం నుంచి తెల్లటి పౌడర్ లభ్యమైందని, మరిన్ని వివరాల కోసం దర్యాప్తు చేపట్టామని పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. ప్రశాంత్ విహార్‌లోని ఇదే ప్రాంతంలో అక్టోబర్ 20న సీఆర్‌పీఎఫ్ స్కూల్ గోడను ఆనుకొని భారీ పేలుడు ఒకటి సంభవించింది. ఢిల్లీలో శాంతి భద్రతలను కాపాడటంలో కేంద్రం విఫలమైందని ఢిల్లీ సీఎం ఆతిశీ ఆరోపించారు.

## అలా క్యాన్సర్ నయమైందన్న సిద్ధూ... రూ.850 కోట్లు చెల్లించాలని నోటీసు!



**న్యూఢిల్లీ-నవభూమి:**పంజాబ్ కాంగ్రెస్ నేత, మాజీ క్రికెటర్ నవజోత్ సింగ్ సిద్ధూ రూ.850 కోట్లు కట్టాలంటూ ఛత్తీస్ గఢ్ సివిల్ సొసైటీ నోటీసులు జారీ చేసింది. క్యాన్సర్ అనేది ఎంత తీవ్రమైన సమస్య అనేది తెలిసిన విషయమే. ఈ వ్యాధికి సంబంధించిన చికిత్స సమయంలో పేషెంట్లు ఎంతో శారీరక, మానసిక ఆవేదనకు గురవుతారని అంటుంటారు. అయితే... చాలా కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్న తన భార్య స్టేజ్-4 నుంచి సహజమైన పద్ధతుల్లో కోలుకుంటుందని సిద్ధూ చేసిన వ్యాఖ్యలపై సొసైటీ కీలక నోటీసులు జారీ చేసింది! పంజాబ్ కాంగ్రెస్ నేత, మాజీ క్రికెటర్ నవజోత్ సింగ్ సిద్ధూ రూ.850 కోట్లు కట్టాలంటూ ఛత్తీస్ గఢ్ సివిల్ సొసైటీ నోటీసులు జారీ చేసింది. స్టేజ్-4 క్యాన్సర్ నుంచి తన భార్య సహజమైన పద్ధతుల్లో కోలుకుందని ఇటీవల సిద్ధూ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ సొసైటీ నోటీసులు జారీ చేసింది. ఈ సమయంలో... వాటికి సంబంధించిన పత్రాలను ఏడు రోజుల్లో సమర్పించాలని తెలిపింది. క్యాన్సర్ తో చాలా కాలంగా బాధపడుతున్న తన భార్య నవజోత్ సింగ్ కౌర్ కోలుకున్నారని ఇటీవల తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిద్ధూ తెలిపారు. ఇదే సమయంలో.. తన భార్య బ్రతకడానికి అవకాశాలు తక్కువగా ఉన్నాయని వైద్యులు చెప్పారని వెల్లడించారు. అయినప్పటికీ ఆమె క్యాన్సర్ ను జయించిందంటూ తెలిపారు. దీనికి కారణం... ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకుని, డైట్ ఫాలో అవ్వడమే అని.. అందువల్లే క్యాన్సర్ ను జయించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమయంలో.. ఆమె తీసుకున్న డైట్ ప్లాన్ గురించి కూడా సిద్ధూ వివరించారు. ఇందులో భాగంగా... రాత్రి 7 గంటలకు భోజనం చేస్తే మళ్లీ ఉదయం 10 గంటలకు భోజనం చేయాలని తెలిపారు. ఈ విధంగా ఆహారం తీసుకునేటప్పుడు గ్యాప్ ఇస్తే క్యాన్సర్ కణాలు వాటంతట అవే చనిపోతాయని సిద్ధూ చెప్పుకొచ్చారు. ఇక ఆహారంలో ప్రధానంగా.. వేప, నిమ్మ, తులసి వంటివి ఎక్కువగా ఉపయోగించాలని.. వాటితో పాటు పసుపు, గుమ్మడికాయ రసం, అల్లం, బీట్ రూట్ జ్యూస్, క్యారెట్ జ్యూస్ వంటివి రోజువారీ ఆహారంలో తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ విధంగా చేయడంతో తన భార్య 40 రోజుల్లో క్యాన్సర్ జయించినట్లు సిద్ధూ చెప్పుకొచ్చారు. దీంతో.. ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఛతీస్ గఢ్ సివిల్ సొసైటీ కన్వీనర్ డాక్టర్ కులదీప్ సోలంకీ స్పందించి.. నోటీసులు జారీ చేశారు. దీనిపై ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని తెలిపారు. అలా కానిపక్షంలో క్షమాపణలు చెప్పాలని ఆయన తెలిపారు. సిద్ధూ చెప్పిన డైట్ గురించి విని దేశ, విదేశాల్లో క్యాన్సర్ రోగులు నుంచి అల్లోపతి వైద్యంపై వ్యతిరేకత వస్తుందని ఆయన తెలిపారు. అలా కానిపక్షంలో కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు!

## అరేబియా సముద్ర జలాల్లో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం



న్యూఢిల్లీ-నవభూమి: అరేబియా సముద్ర జలాల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. భారత్ %-% శ్రీలంక నౌకాదళాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో రెండు పడవల్లో అక్రమంగా తరలిస్తున్న 500 కిలోల డ్రగ్స్‌ను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. శ్రీలంక జెండాతో కూడిన రెండు ఫిషింగ్ బోట్ల లో అక్రమంగా తరలిస్తున్న డ్రగ్స్‌ను సీజ్ చేసినట్లు ఇండియన్ నేవీ తెలిపింది. నవంబర్ 24, 25 తేదీల్లో నిర్వహించిన ఆపరేషన్‌లో 500 కిలోల క్రిస్టల్ మెత్ ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ బోట్లను గుర్తించేందుకు విస్తృత ఏరియల్ సెర్చ్ నిర్వహించినట్లు పేర్కొంది. డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్న రెండు బోట్లను, అందులోని సిబ్బందితో పాటు సీజ్ చేసిన డ్రగ్స్‌ను శ్రీలంకకు అప్పగించినట్లు వెల్లడించింది.



## ఈ అపనమ్మకం వెనుక ఒక హెచ్చరిక !

వ్యవస్థల మీద నమ్మకం కలిగి ఉండడం ప్రజల బాధ్యతేమీ కాదు. నమ్మకాన్ని నిలుపుకోవడం వ్యవస్థలను నడిపేవారి విధి. దురదృష్టవశాత్తూ, మన దేశంలో వ్యవస్థ మీద అవిశ్వాసిగా ఉన్నవాడి మీద దేశద్రోహమో మరొకటో అభియోగం మోపవచ్చు. వ్యవస్థ నిర్వాహకులయి, దాని మీద అపనమ్మకం కలిగించే విధంగా వ్యవహరించే వారు మాత్రం బలాదూర్‌గా ఉంటారు. ప్రజానుకూలమైన స్పందనలేవీ లేకుండా, అధికారానికీ ధనదాహానికీ మాత్రమే పనికివచ్చే విధంగా సంస్థలను తయారుచేసి, పర్యవసానంగా ఎదురయ్యే ప్రతిఘటనను కఠినంగా అణచివేస్తూ పబ్బం గడుపుకుందామని పాలకులు చూస్తారు. ఆ క్లిష్ట విన్యాసంలో చాలా కోల్పోవలసి వస్తుంది, ముఖ్యంగా నైతికత. పాలించడానికి ఓట్ల గెలుపులే కాదు, కనీస స్థాయి నైతికత కూడా కావాలి. అది అడుగంటిపోయాక, అసలుకే మోసం వస్తుంది. కాబట్టి, వ్యవస్థల విశ్వసనీయతను, ప్రయోజకత్వాన్ని, నైతికతను– తమ కోసమే, తమ శ్రేయస్సు కోసమే నిలుపుకోవలసిన బాధ్యత ఏలికల బృందానికి ఉంటుంది. న్యాయస్థానాలైనా సరే, తమ విశ్వసనీయతను తామే తమ ఆచరణ ద్వారా నిత్యం నిలుపుకోవలసి ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలిదశాబ్దాలలో న్యాయవ్యవస్థకు ఉన్నంత ప్రతిష్ఠ, స్వతంత్రత, నిష్పాక్షికత ఇప్పుడు ఉన్నాయని, ప్రస్తుత న్యాయనిపుణులే అంగీకరించగలరా? ప్రధాన వ్యవస్థలో అంగాలుగా ఉన్న రాజకీయ, పాలనా వ్యవస్థలు విఫలం అయినప్పుడు, బాధితులు ఆశ్రయించడానికి న్యాయస్థానం ఉన్నది. ప్రజాన్యాయస్థానానికి నివేదించడానికి నాలుగో వ్యవస్థ మీడియా ఉన్నది. అపీలు అవకాశం ఇస్తున్న ఈ రెండు వ్యవస్థలు తమ బాధ్యతను నెరవేర్చలేకపోతే, ప్రజలకు ఇక నిష్కృతి ఎక్కడ? కిందిస్థాయి నుంచి అత్యున్నత న్యాయస్థానం దాకా న్యాయమూర్తుల నియామకంలో ఎంపికల్లో అనుసరిస్తున్న పద్ధతులు కూడా వివాదాస్పదం అయ్యాయి. పదవీ విరమణ అనంతరం న్యాయమూర్తులకు ప్రభుత్వాలు ఇచ్చే కొత్త బాధ్యతలు కూడా చర్చనీయాంశాలు అయ్యాయి. ఇక అవినీతులు, అక్రమ వర్తనల విషయంలో రకరకాల చర్యలను ఎదుర్కొన్న న్యాయమూర్తులు ఉన్నారు. ఇవన్నీ ఉన్నప్పటికీ, న్యాయవ్యవస్థపై ప్రజలకు ఆశలు ఉన్నాయి. ఎందుకంటే, కనీసం కొన్ని కీలకసందర్భాలలో, దానికి ధైర్యసాహసాలు ఉంటాయని, ఎంత పెద్ద శక్తిని అయినా శాసించగలదని జనం నమ్మారు. అటువంటి ఆశ కలిగించిన తీర్పులు, తీర్పరులు గతంలో ఉన్నారు. ప్రభుత్వాలు కూడా వ్యవస్థలోని కొన్ని అంగాల సాపేక్ష స్వయంప్రతిపత్తిని గౌరవించేవి. అట్లా కాక, ప్రభుత్వ నిర్ణయాలకు, ఏ కారణం చేత అయినా కావచ్చును, అనుగుణంగా మాత్రమే వ్యవహరించాలనుకుంటే న్యాయవ్యవస్థ మీద నమ్మకం నిలబడదు. ప్రభుత్వాలు న్యాయ వ్యవస్థలోని ముఖ్యుల మీద రకరకాల ఒత్తిడులు తేవచ్చును. లేదా, ప్రభుత్వాలకు ఉన్న జనాదరణ న్యాయాధికారుల విచక్షణను ప్రభావితం చేయవ చ్చును. తప్పొప్పుల విషయంలో సమాజంలో బలపడుతున్న ఉద్వేగపూరిత పిడివాదాలు న్యాయనిర్ణయాలలో సంకోచ వ్యాకోచాలకు కారణం కావచ్చును. అప్పుడిక, అన్యాయాలకు అపీలు ఎక్కడ? ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ ఆందోళన విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం తీసుకున్న చొరవకు ఆశించినంత సానుకూల ప్రతిస్పందన లభించలేదు. ఏ చట్టాల రద్దు కోసం వారు పోరాటం చేస్తున్నారో, ఆ చట్టాల అమలుపై స్టే విధించినా వారి కేమీ పెద్ద ఆనందం కలగలేదు. సంప్రదింపుల కోసం నియమించిన నిపుణుల కమిటీని వారు విశ్వసించడం లేదు. ఇది ఒకరకంగా సుప్రీంకోర్టు ప్రమేయంపై విముఖతను ప్రకటించినట్టే. ఎందుకు అట్లా? దీర్ఘకాలం కొనసాగుతూ బిగుసుకుపోయిన పోరాటాల విషయం సుప్రీంకోర్టు వంటి తటస్థ, స్వతంత్ర వ్యవస్థ కల్పించుకోవాలని కోరుకోవాలి కదా, కల్పించుకుంటే సంతోషించాలి కదా? ఇది రాజకీయ పోరాటం, మేం రాజకీయంగానే తేల్చుకుంటామని ఉద్యమసంఘాలు అంటున్నాయి. అంటే, ప్రభుత్వంతో నేరుగా వ్యవహరించవలసిందే తప్ప, కోర్టుకు ఇక్కడ ప్రాసంగికత లేదని అంటున్నాయి. నిజంగానే, వివాదాస్పద చట్టాల విషయంలో న్యాయవ్యవస్థ చేయగలిగేది ఏమీ లేదు. ప్రజాభిప్రాయమే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారాన్ని సాధించాలి. ఈ చట్టాల విషయంలోనే కాదు, ఇంకా అనేక శాసనాల విషయంలో కేంద్రప్రభుత్వం కనీస ప్రజాస్వామిక సంప్రదాయాలను కూడా పాటించలేదు. చట్టసభలలో ప్రవేశపెట్టేముందు తగిన చర్చ జరపడం, తగినంత ముందుగా ప్రజాప్రతినిధులకు ముసాయిదాలు ఇవ్వడం, సభల్లో చర్చకు తగినంత సమయం ఇవ్వడం– ఇవేవీ ఈ మూడు చట్టాల విషయంలోనే కాదు, చాలా చట్టాల విషయంలో జరగలేదు. ఆ అంశం ఆధారంగా కోర్టు ప్రభుత్వాన్ని తప్పు పట్టగలదా? చట్టాలలోని అంశాలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని భావించగలదా? దేశ ఆర్థిక వ్యవస్థను కీలకమయిన మలుపు తిప్పిన సందర్భాలలోనే ప్రభుత్వ నిర్ణయాలు రాజ్యాంగ పరీక్షకు రాలేదు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రత్యేకంగా వ్యాఖ్యానిస్తే తప్ప, వ్యవసాయ కార్పొరేటీకరణ, మార్కెటింగ్ ప్రక్రియల ప్రైవేటీకరణ రాజ్యాంగవిరుద్ధాలని కోర్టు చెప్పలేదు. ఈ మూడు చట్టాలను, ఆ చట్టాలలోని అంశాల కారణంగా కోర్టు కొట్టివేయలేదు. మరి ఎందుకు జోక్యం? ఎందుకు స్టే? తాము ప్రభుత్వంపై పెడుతున్న ఒత్తిడిని బలహీనపరచడానికే సుప్రీంకోర్టు చర్యలు ఉపయోగపడతాయని ఉద్యమసంఘాలు భయపడుతు న్నాయి. ప్రభుత్వ పక్షానికి మేలు చేయడానికే ఈ జోక్యం అని ఎవరూ నేరుగా ఆరోపించడం లేదు కానీ, ఫలితంలో అదే జరుగుతుందన్నది వారి ఆందోళన. రైతు ఉద్యమాన్ని బలహీనపరచడానికి, విఫలం చేయడానికి ప్రభుత్వం అనుసరిస్తూ వస్తున్న వివిధ ఎత్తుగడలను చూసిన తరువాత, ప్రభుత్వం నుంచి న్యాయస్థానంపై కూడా ఒత్తిడి ఉన్నదేమోనని అనిపించడం సహజం. ఈ మూడు చట్టాలను కోర్టు చేయగలిగేది ఏమీ లేదు కానీ, కోర్టు కల్పించుకోవల సిన చట్టాలు, నిర్ణయాలు అనేకం నిరీక్షణలో ఉన్నాయి. వాటి విషయంలో కాలయాపన ప్రమాదం కూడా. ఏడాదిన్నర దాటినా, ఆర్టికల్ 370 రద్దు విషయంలో దాఖలయిన పిటిషన్లను సుప్రీంకోర్టు ఇంకా విచారణకు స్వీకరించలేదు. 370 రద్దు చేయడానికి ప్రస్తుత పార్లమెంటుకు అధికారం ఉన్నదా, ఆ అధికరణం రాజ్యాంగంలోని శాశ్వత, స్థిర అధికరణమా, లేక తాత్కాలికమైనదా అన్న వివాదాన్ని తేల్చవలసి ఉన్నది. ఒకవేళ, పార్లమెంటుకు ఆ అధికారం లేదు అన్న తీర్పు వచ్చే మాట అయితే, ఇన్ని రోజులుగా రాజ్యాంగ విరుద్ధ నిర్ణయం అమలులో ఉన్నట్టే. రాజ్యాంగ మౌలికతకే భంగకరమని అనుమానం వచ్చే నిర్ణయాల విషయంలో సుప్రీంకోర్టు నిలుపుదల నిర్ణయాన్ని తీసుకుం టుంది. అది కూడా చేయలేదు. అదేమంత అత్యవసరమైనది కాదు అన్న వ్యాఖ్యతో దాన్ని నిరీక్షణలో ఉంచారు. అలాగే, పౌరసత్వ చట్టం విషయంలో దాఖలయిన పిటిషన్లపై కూడా సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించలేదు.

# దక్కన్ పీఠభూమిలో తొలితరం మహిళా ఉద్యమ నేత



**-అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి పని చేసినమహా నాయకురాలు**

**-బడుగు పేద వర్గాలలో ఆత్మగౌరవం కోసం నిరంతరం కృషి చేసిన ధీశాలి**

**-ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో జైలుకు వెళ్లిన నాయకురాలు**

**- నాడు ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని పూర్తిగా వ్యతిరేకించిన నాయకురాలు జెట్టి ఈశ్వరీబాయి**

**-రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి.వర్ధంతిలను ఘనంగా నిర్వహిస్తోంది**

హైదరాబాద్ దక్కన్ నిజాం స్టేట్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తొలితరం మహిళ నేతగా ఎదిగి అంబేద్కర్ ఆశయాలను పుణికిపుచ్చుకొని కట్టుబడి పని చేసినటువంటి మహా నాయకురాలు జెట్టి ఈశ్వరీబాయి. మహిళా మునిసిపల్ కౌన్సిలర్ గా

శాసనసభ్యురాలిగా, ఆంధ్రప్రదేశ్ మహిళా శిశు సంక్షేమ శాఖ చైర్మన్ గా, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కు అధ్యక్షురాలిగా, 1969లో తొలితరం తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన నాయకురాలు ఈశ్వరీబాయి

. ఆమె కోసం ఎంత చెప్పినా తక్కువే. ఆమె సేవలు, నిబద్ధత, ధైర్యం, ఎవరు ఊహించని ఫైర్ బ్రాండ్

సికింద్రాబాద్ చిలకలగూడ నివాసి రైల్వే ఉద్యోగి బలరామ స్వామి, రాములమ్మ ల కు 01 డిసెంబర్ 1918 న కుమార్తెగా దళిత కుటుంబంలో ( మాల ) ఈశ్వరీ బాయి జన్మించారు. సికింద్రాబాదులోని కీస్ స్కూల్ లో మెట్రిక్యులేషన్ వరకు చదువుకున్నా రు. బాల్య వివాహాలు సహజమైన నాటి రోజుల్లో ఆమెకు 14 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడే పూనా నివాసులైన డాక్టర్ జెట్టి లక్ష్మీనారాయణ కు ఇచ్చి వివాహం జరిపించారు. వారికి కుమార్తె గీత పుట్టిన రెండు సంవత్సరాలకి 1949 లో లక్ష్మీనారాయణ అనారోగ్య కారణం వల్ల మృతి చెందారు.

ఈశ్వరీ బాయి తిరిగి సికింద్రాబాద్ లోని తల్లి గారి ఇంటికి వచ్చిన ఈశ్వరీభాయి పరోపకారి అనే పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేశారు అదే సమయంలో 1951 లో సికింద్రాబాద్ మున్సిపాలిటీ జరిగిన ఎన్నికల్లో చిలకలగూడ నుండి కుటుంబ సభ్యుల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా కౌన్సిలర్ గా పోటీ చేసి గెలిచారు. ఈశ్వరీ బాయి పూనాలో ఉన్న సమయంలోనే 1944లో బాబాసాహెబ్ అంబేద్కర్ పరిచయం సాన్నిహిత్యం ఏర్పడింది. ఆయన చేస్తున్నటువంటి ప్రతి ఉద్యమానికి ఈశ్వరీభాయి మద్దతునివ్వడం పని చేయడం జరిగింది. రెండవసారి కూడా కౌన్సిలర్ గా గెలిచారు. చిలకల గూడ కౌన్సిలర్ గా ఉంటూనే 1962లో ప్రస్తుతం కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డిపేట రిజర్వుడ్ నియోజక వర్గం నుండి పోటీ చేసి ఓడిపోయారు. తిరిగి 1967 లో జరిగిన ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున పోటీ చేసి గెలిచారు.

**హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి**

ఆనాటి రోజుల్లో సికింద్రాబాద్, హైదరాబాదుకు వేరువేరుగా మున్సిపల్ కార్పొరేషన్ ఉండేవి కానీ ఆమె రెండవసారి చిలకలగూడ నుండి కౌన్సిలర్ గా గెలిచిన తర్వాత రెండు కార్పొరేషన్లు ఒకటి చేయడానికి కృషి చేశారు . నాడి నుండి రెండు జంట నగరాలు కలిసి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏర్పడింది . 1960 లో సివిల్ రైట్స్ హైదరాబాద్ కమిటీకి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. దీంతో పేదల హక్కుల కోసం ఆమె పోరాడారు . 1958 లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏర్పాటుచేసిన షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ కి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు , 1962 లోనే రిపబ్లిక్ అని పార్టీ ఆఫ్ ఇండియాలో ప్రధాన కార్యదర్శి సేవలందించారు. ఆ పార్టీ ద్వారానే నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభ్యులు ఎంపికయ్యారు . 1969 లో ప్రారంభమైన ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి కీలక భూమిక పోషించారు తెలంగాణ ఏర్పాటుకు ఆవశ్యకతను గుర్తిస్తూ వివరాలతో అసెంబ్లీలో చర్చించారు . జెట్టి ఈశ్వరి బాయి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శిగా పనిచేశారు. ఆమె హయాంలోనే సికింద్రాబాద్ లోని కుమ్మరిగూడ ప్రస్తుతం ప్రశాంత్ సినిమా థియేటర్ వద్ద రెడ్ క్రాస్ సొసైటీ శాఖ ఏర్పాటు చేశారు.

**బహుభాషా కోవిదురాలు ఈశ్వరీ బాయి**

నిజాం స్టేట్ సికింద్రాబాద్లో జన్మించిన జెట్టి ఈశ్వరీ బాయి బహుభాషా కోవిదురాలు . తెలుగు, హిందీ , ఇంగ్లీషు, మరాఠి , కన్నడ, తమిళ భాషలో అనర్గళంగా మాట్లాడేది

**పేద వర్గాల కోసం పాఠశాల ఏర్పాటు**

సికింద్రాబాద్ చిలకలగూడ ప్రాంతంలో ఈశ్వరీ బాయి కూతురు గీత పేరు మీద బాలికల పాఠశాలను సొంతంగా ఏర్పాటు చేశారు. దళితులు పేదల పిల్లలందరికీ ఉచితంగా విద్య బోధన నిర్వహించారు . అదే పాఠశాలలో మహిళల కోసం కూడా కుట్టు మిషన్ కేంద్రాలు ఇతర ఉపాధి కల్పన శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

**మహిళా శిశు సంక్షేమ శాఖ చైర్మన్ గా ఈశ్వరీ బాయి**

ఎల్లారెడ్డి శాసనసభ్యులుగా గెలిచిన ఆమె అనేక ప్రజా సంఘాలు మూల వాసు సంఘాలతో కలిసి పనిచేసిన సందర్భంగా ఈశ్వరీ బాయి

చతురత ను చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆమెను ఉమ్మడి రాష్ట్రంలో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ గా నియమించారు. ఆనాడే మహిళల సాధికార త కోసం అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు.

మహిళలో ఆర్థిక స్వాలంబన పెంపొందించడానికి కుట్టు మిషన్ల శిక్షణ , చిరు వ్యాపారులకు సహకారం ప్రభుత్వం ద్వారా చేయించడానికి కృషి చేశారు .

ఆమె మాట్లాడుతుంటే ఎవరు అసెంబ్లీలో అడ్డు వచ్చే వారు కాదని చరిత్ర చెప్తుంది. శాసనసభలో పుచ్చలపల్లి సుందరయ్య, తరిమెల నాగిరెడ్డి, నాటి ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి , డాక్టర్ మర్రి చెన్నారెడ్డి , లాంటి ఉద్దండులు కూడా ఈశ్వరీ భాయి కి ఎంతో గౌరవం ఇచ్చారు. ఆమె



అసెంబ్లీలో ఉన్న సమయంలోనే కృష్ణాజిల్లా గుడివాడ దగ్గరలోనే కంచికచర్లలో దొంగతనం నెపం మీద దళిత యువకుడైన కోటేశును కొట్టి చంపినవి అంశాన్ని ఆమె సీరియస్ గా తీసుకొని అసెంబ్లీలో చర్చకు పెట్టారు . ఒక శాసనసభ్యులు దొంగతనం చేస్తే చంపకపోతే ముద్దు పెట్టుకుంటారా అంటూ సంబోధించారు. అందుకు ఆగ్రా ఆవేశానికి గురైన ఈశ్వరి బాయి ఒక్కసారిగా ఉగ్రరూపంతో లేచి తన కాలి చెప్పును ఆ శాసనసభ్యులు వైపు విసిరికొట్టింది. తప్పులు చేస్తే శిక్షించడానికి చట్టాలు ఉన్నాయి చట్టాలను చేతిలో తీసుకొని ఇలా కొట్టి చంపుతారని ప్రశ్నించారు. అంతటి ధీశాలి ఈశ్వరీ బాయి ఆమె ధైర్యసహసాల గురించి ప్రజలు కార్యకర్తలు ఇప్పటికి చెప్పుకుంటున్నారు .

**ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర : టీ పి ఎస్ ఉపాధ్యక్షురాలుగా ఎంపిక**

1969 లో జరిగిన తొలి తెలంగాణ సమరంలో హైదరాబాద్ కేంద్రంగా జరిగిన అన్ని ఉద్యమాలకు ముందుండి పోరాటం చేశారు. శాసనసభ్యులుగా ఉండి కూడా జైలుకు వెళ్లారు. 1972 లో ఏర్పాటైన తెలంగాణ ప్రజా సమితిలో ఉపాధ్యక్షురాలు గా పని చేశారు . ధర్నాలు చేస్తున్న సమయంలో ఆమెను అరెస్ట్ చేసి జైలుకు పంపారు.

జైల్లో ఖైదీల సౌకర్యాల కోసం కృషి

జైల్లో ఉన్న సమయంలోనే ఖైదీల పట్ల జైలు అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి గమనించి వాళ్ల వసతుల పైన ఆరా తీసారు. ఆమె జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత ప్రభుత్వంతో ఖైదీల హక్కుల కోసం పోరాడి వారికి వసతులు కల్పించడానికి కృషి చేశారు .

హైదరాబాదులోని దళిత నాయకుల అందరితో సాన్నిహిత్యం

హైదరాబాదులో ని ప్రముఖులు నేతలైన భాగ్యరెడ్డి వర్మ, బి ఎస్ వెంకట్రావు, ఏం ఎల్ ఆదయ్య, బత్తుల శ్యాంసుందర్, అరిగే రామస్వామి లాంటి నాయకులతో కలిసి పనిచేశారు.

కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండి అనారోగ్యంతో ఆమె 72 వ సంవత్సరాల వయసులో 25 ఫిబ్రవరి 1991 న మృతి చెందారు.

అంబేద్కర్ తో అనుబంధం



1956లో అంబేద్కర్ మృతి చెందిన తర్వాత ఆయన ఆశ సాధనలో భాగంగా రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరిన జెట్టి ఈశ్వరి బాయి ప్రధాన కార్యదర్శిగా ఎంపికై కొనసాగారు. 1951 లోనే చిలకలగూడ కార్పోరేటర్ గా ఎన్నికైన ఆమె అంబేద్కర్ భావజాలానికి ఆకర్షితులై నారు . 1952

లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సికింద్రాబాద్ కు వచ్చినప్పుడు గాస్మండిలో ని ఆదయ్య నగర్ లో జరిగిన సమావేశంలో ఆనాటి నిజాం స్టేట్ విద్యాశాఖ మంత్రి బి ఎస్ వెంకట్రావు , ఎంఎల్ ఆదయ్య , జే సుబ్బారావు ఇతర నాయకులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు అట్లా అంబేద్కర్ తో సానిహిత్యం పెంచుకున్నారు

**హైదరాబాదులో ట్యాంకుబండుపై తొలి విగ్రహం ఏర్పాటుకు కృషి**

ఈశ్వరీ బాయి కౌన్సిలర్ గా ఉన్నప్పుడే అంబేద్కర్ 6 డిసెంబర్ 1956 న పరమపదించారు. సికింద్రాబాద్ నుండి ముంబై వెళ్లి అంబేద్కర్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయాలని 1969 లోనే హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అబిడ్స్ సర్కిల్ లో ప్రతిపాదించి తీర్మానాన్ని ఆమోదం చేయించారు. కానీ అక్కడ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అగ్రకులాలు అడ్డు చెప్పాయి . ఈలోపు భారత ప్రధానమంత్రిగా ఉన్న జవహర్లాల్ నెహ్రూ పరమపదించడంతో ఆయన విగ్రహాన్ని అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్న స్థలంలో అబిడ్స్ సర్కిల్లో ఏర్పాటు చేశారు . ఎట్టి పరిస్థితిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఈశ్వరీ బాయి తో పాటు దళిత సంఘాలు పట్టుబట్టడంతో ఆనాడు ఊరికి దూరంగా ఉన్న ప్రస్తుతం అంబేద్కర్ విగ్రహం ఉన్న ట్యాంక్ బండి పైన ఏర్పాటు చేయించారు. ట్యాంక్ బండి పై ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఆనాటి భారత దేశ రాష్ట్రపతి వి.వి.గిరి చేతుల మీదుగా 1972 లో ప్రారంభించారు. భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభించిన అంబేద్కర్ తొలి విగ్రహం అదే.

**రాజకీయ వారసురాలుగా గీతారెడ్డి**

ఈశ్వరీ బాయి వారాసురాలే నేటి మాజీ మంత్రి డాక్టర్ జె. గీతా రెడ్డి ఆధునిక రాజకీయంలో కి స్వర్గీయ రాజీవ్ గాంధీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఆమె వివిధ హోదాల్లో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నారు. ఈశ్వరి బాయి 1991 ఫిబ్రవరి 25 మృతి చెందిన తర్వాత 1992 సంవత్సరం నుండి ఈశ్వరి బాయి మెమోరియల్ ట్రస్టు ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం జయంతి వర్ధంతి నిర్వహిస్తున్నారు. జయంతి వర్ధంతి ని పురస్కరించుకొని సమావేశాలు ఏర్పాటు చేసి ఆమె సేవలను నేటితరం కు తెలిసేవిధంగా అనేక చర్యలు తీసుకుంటున్నారు. దీనితోపాటు ఉస్మానియా యూనివర్సిటీ లో సోషా లోజి విభాగంలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థికి ప్రతి ఏటా గోల్డ్ మెడల్ అందజేస్తున్నారు. దీనితోపాటు ప్రతి జయంతికి సంఘంలో ప్రముఖులకు మెమోరియల్ ట్రస్టు ద్వారా సన్మానిస్తారు.

**మారేడుపల్లిలో విగ్రహం ఏర్పాటుకు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హామీ**

2014 లో జూబ్లీహాల్లో జరిగిన జయంతి ఉత్సవంలో పాల్గొన్న నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ని దళిత సంఘాలు ఈశ్వరీభా యి విగ్రహన్ని నగరంలో ఏర్పాటు చెయ్యాలని అభ్యర్థించారు అందుకు ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అంగీకరించా రు. ఈ మేరకు సికింద్రాబాదులోని సెంట్ జాన్స్ చౌరస్తాలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

ఈశ్వరీభాయి ధీర త్వం, ఆత్మగౌరవం, పోరాట పటిమ. తొలి తరంలో తెలంగాణ కోసం పోరాడిన యోధురాలిగా గుర్తించి. ఆమె జీవిత చరిత్రను ఈ పాఠ్యాంశంలో చేర్చడంతో పాటు ప్రతి ఏటా తెలంగాణ ఏర్పడిన నాటి నుండి జయంతి వర్ధంతి లను సాంస్కృతిక శాఖ ద్వారా అధికారికంగా నిర్వహిస్తున్నా రు.

**( ఈశ్వరీబాయి డిసెంబర్ 1 న, 106 వ సందర్భంగా వ్యాసం )**

**అస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9440037196**

భక్తి

# భక్త జన కల్పవల్లి



**డిసెంబర్ 2నుంచి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు**

తెలుగు నెలల్లో తొమ్మిదోదైన మార్గశిర మాసంతో హేమంత ఋతువు ఆరంభం అవుతుంది. భగవద్గీతలో 'మాసానాం మార్గశీర్షోహం' అన్నాడు శ్రీకృష్ణుడు. అందుకే ఈ నెలను సాక్షాత్తూ విష్ణుస్వరూపంగా పరిగణిస్తారు. ఇది లక్ష్మీప్రదమైన మాసం కూడా. మార్గశిర మాసం, అందునా గురు(లక్ష్మి)వారం శ్రీమహాలక్ష్మీదేవికి ఎంతో ఇష్టమైనవి. మార్గశిర లక్ష్మివారాల్లో ఆమెను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయనే విశ్వాసం ఉంది. అందుకే ఆ రోజుల్లో ఆ తల్లి అనుగ్రహాన్ని పొందడానికి నోములు చేసుకుంటారు. మహాలక్ష్మి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తారు. అటువంటి ఆలయాల్లో మహారాష్ట్రలోని కొల్హాపూర్ ఆలయం ప్రసిద్ధమైనది కాగా... విశాఖపట్నంలోని శ్రీ కనకమహాలక్ష్మి సన్నిధి కూడా ఎంతో ప్రాచుర్యాన్ని సంతరించుకుంది.

నగరానికి రక్షగా...విశాఖపట్నం ఒకప్పుడు కళింగ గజపతుల పాలనలో ఉండేదని, రాజ్య రక్షణ కోసం సాగరతీరంలోని ఒక కొండ మీద బురుజు నిర్మాణం చేపట్టారని, తవ్వకాలు జరుపుతుండగా శ్రీమహాలక్ష్మి విగ్రహం బయటపడిందని, దాన్ని కొండకు సమీపంలో ప్రతిష్ఠించారనీ ఒక కథ ఉంది. అమ్మవారు కొలువైన ప్రాంతాన్ని ఇప్పటికీ బురుజుపేటగానే వ్యవహరిస్తారు. కాగా కనకమహాలక్ష్మి ఆవిర్భావం గురించి మరో కథనం కూడా వినిపిస్తుంది. తమోగుణంతో నిండిన ఒక శక్తికి శివభక్తుడైన వ్యక్తి మీద ఆగ్రహం కలిగింది. అతణ్ణి తన వజ్రాయుధంతో చంపడానికి సిద్ధమయింది. అప్పుడు శివుడు సాక్షాత్కరించి, అదే వజ్రాయుధంతో ఆ శక్తి చేతులు నరికి, ఆమెలోని తమోగుణాన్ని నిష్ఫలం చేసి, కనకమహాలక్ష్మిగా నామకరణం చేశాడట. అప్పుడు ఆ శక్తి శాంతించింది, కరుణతో నిండిపోయింది. పరమ శివుడి ఆజ్ఞ మేరకు ప్రజల ఆలనా, పాలనా చూడడమే సంకల్పంగా అక్కడ కొలువయింది. ప్రజలకు రక్షణ శక్తిగా ఉండడానికి వీలుగా తనకు ప్రత్యేకంగా ఆలయం నిర్మించవద్దని ఆదేశించిందనీ. కుల, మతాలకు అతీతంగా అందరూ స్వయంగా తనను ఆరాధించుకోవచ్చనీ, ఎటువంటి ప్రతిబంధకాలు కల్పించవద్దని శాసించిందనీ చెబుతారు. ఆ ప్రకారం అమ్మవారి విగ్రహానికి పైన

నెల రోజుల వేడుక...విశాఖపట్టణం ఒకప్పుడు చిన్న ఊరు. ఆంగ్లేయుల కాలంలో బాగా అభివృద్ధి చెందింది. ఆ సమయంలో... బురుజుపేటలో రోడ్డు విస్తరణ కోసం... రోడ్డుకు అడ్డంగా ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారి విగ్రహాన్ని ఒక పక్కకు జరిపారు. వెంటనే ఆ ప్రాంతంలో ప్లేగు వ్యాధి ప్రబలింది. అనేకమంది మృత్యువాత పడ్డారు. అమ్మవారిని కదిలించిన కారణంగానే ఈ విపత్తు వాటిల్లిందన్న ప్రజల ఆందోళనకు అధికారులు స్పందించి, అమ్మవారిని యథాస్థితికి చేర్చారు. వెంటనే వ్యాధి తగ్గడంతో ప్రజల్లో విశ్వాసం మరింత గాఢమయింది. ఆనాటి నుంచి అమ్మవారిని కొలిచే భక్తుల సంఖ్య పెరిగింది. శ్రీ కనకమహాలక్ష్మి ఖ్యాతి దశదిశలా పాకింది. అమ్మవారికి ప్రియమైన మార్గశిరంలో మాసోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ముఖ్యంగా లక్ష్మివారాల్లో రోజంతా ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. ఈ నెలరోజుల్లో లక్షలాదిమంది అమ్మవారిని దర్శించుకుంటారు. మహిళలు కుంకుమ పూజలు, అభిషేకాలు చేస్తారు. భక్తులపాలిట కల్పవల్లిగా... సిరులు అందించే సౌభాగ్యప్రదాయినిగా కనకమహాలక్ష్మి ఆరాధిస్తారు.

## చలికాలంలో 'సబ్బు'కు బదులుగా ఇది ఉపయోగించండి..



శీతాకాలంలో 'సబ్బు'కు బదులుగా కొన్ని సహజ ఉత్పత్తులను ఉపయోగించడం చాలా మంచిది. చల్లటి గాలి వల్ల ముఖ సౌందర్యం మసకబారకుండా సబ్బుకు బదులుగా ఇది ఉపయోగించండి. సీజన్‌ను బట్టి మనం చర్మానికి ఉపయోగించే ఉత్పత్తులలో మార్పు తీసుకోవాలి. ఈ చలికాలంలో తేమ తక్కువగా ఉంటుంది కాబట్టి, చర్మానికి మాయిశ్చరైజ్ చేసే ఉత్పత్తులు వాడాలి. కొంతమందికి ఈ చలికాలంలో స్నానం చేసిన తర్వాత చర్మంపై సబ్బు తేలిపోయి చర్మం పొడిగా మారుతుంది. చాలా మంది చలికాలంలో వేడి నీళ్లతో స్నానం చేయడానికి ఎక్కువగా ఇష్టపడతారు. ఈ కారణంగా కూడా చర్మం నుంచి మిగిలిన తేమ కూడా హరించుకుపోతుంది.

సున్నిపిండితో స్నానం..

మనలో చాలా మంది ఎప్పుడూ ఒకే రకమైన సబ్బును వాడుతారు. ఎందుకంటే వేరే సబ్బు వాడితే వారికి ఏమైన అలర్జీ వస్తుందోనని భావిస్తారు. అయితే, మీరు ఈ సబ్బులతో ఇబ్బంది పడుతుంటే, సబ్బుకు బదులుగా ఉబ్టాన్‌ని ఉపయోగించండి. ఇది చర్మం తేమను కోల్పోకుండా చేస్తుంది. అంతేకాకుండా వేడి నీటితో స్నానం చేసిన తర్వాత కూడా చర్మం మృదువుగా ఉంటుంది. ఇప్పుడు మార్కెట్ లోకి ఎన్నో రకాలైన సబ్బులు అందుబాటులోకి వచ్చాయి. వీటిలో ఉపయోగించే రసాయనాలు.. అన్ని చర్మ రకాలకు సరిపోతాయన్న గ్యారెంటీ లేదు. పూర్వంలో మన పెద్దలు సబ్బులు లేనపుడు నలుగుపిండి లేదా సున్నిపిండితో స్నానం చేసేవారు. దీనినే ఇప్పుడు ఉబ్టాన్ అని కూడా పిలుస్తున్నారు.

## చలి చంపుతున్న చమక్కులో...



**చలి కాలంలో చలిని తప్పించుకుంటూ, ఫ్యాషన్‌గా కనిపించే దుస్తులు ఎంచుకోవాలి. తాజా పోకడలకు తగ్గట్టుగా, అందరి ఆదరణ అందుకుంటున్న శీతాకాలానికి తగిన అందమైన దుస్తులు ఇవే...**

స్కార్ఫ్: స్కార్ఫ్‌లు చలి నుంచి వెచ్చదనాన్నీ, సౌకర్యాన్నీ అందిస్తాయి. కాబట్టి చలి కాలం చున్నీలా స్కార్ఫ్‌ను మెడలో వేలాడదీసుకోవచ్చు. మెడ చుట్టూ చుట్టి ఫ్యాషన్ ట్రెండ్‌నూ సృష్టించవచ్చు.

పొడవాటి లెహంగా: పొడవాటి లెహంగాలు ఈ కాలంలో వెచ్చదనాన్ని అందించడంతో పాటు ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తాయి. కాబట్టి ఆకట్టుకునే రంగులతో కూడిన ఈ లెహంగాలను ఎంచుకోవాలి. వీటికి తగ్గట్టు పదాలకు చదునైన చెప్పులు ధరించాలి.

జాకెట్: తోలు, నూలు మొదలైన పదార్థాలతో తయారైన జాకెట్ ఎంచుకుంటే ఈ కాలంలో వెచ్చగా, ఆకర్షణీయంగా కనిపించవచ్చు. అయితే ధరించే జాకెట్ భుజాలు దిగిపోకుండా ఉండేలా చూసుకోవాలి. జాకెట్ ఒంటికి హత్తుకుపోయినట్టు ఉన్నప్పుడే చూడముచ్చటగా ఉంటుంది. జాకెట్‌కు సరిజోడుగా బూట్లు బాగుంటాయి.

స్టోల్: ఇది కలకాలం కొనసాగే ఫ్యాషన్. కాబట్టి మందంగా ఉండే ఊలుతో తయారైన స్టోల్ ఎంచుకోవాలి.

స్వెటర్: చలి దుస్తులంటే గుర్తుకొచ్చేవి స్వెటర్లే! అయితే సౌకర్యానికి పెద్ద పీట వేస్తూ, దుస్తుల్లో కలిసిపోయినట్టు కనిపించే స్వెటర్స్ అందుబాటులో ఉంటున్నాయి. అలాంటి వాటిని ఎంచుకుంటే రెట్టింపు ఆకర్షణీయంగా కనిపించడం ఖాయం.

## రేసుగుర్రం



మోటార్ స్పోర్ట్ ట్రాక్ మీద చాకచక్యంగా కారును ముందుకు దూకిస్తూ... విన్నింగ్ లైన్ దాటి, విజయగర్వంతో హెల్మెట్ తీయగానే ఆ సాహసి ఒక అమ్మాయని తెలిసి ఆశ్చర్యపోతారు. ధైర్యం, తెగువ ఉన్న అబ్బాయిలకే 'కార్టింగ్' గేమ్ పరిమితమనుకునే అభిప్రాయాన్ని చెరిపేస్తూ ఈ మోటార్ స్పోర్ట్‌లో రాకెట్‌లా దూసుకెళ్తోంది టీనేజ్ రేసర్ ఆషీ హన్స్‌పాల్ (13). 'రైజింగ్ స్టార్స్' ప్రాజెక్ట్‌లో భాగంగా ఇటీవల 'ది ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఆటోమొబైల్' (ఎఫ్ఐఏ) ఆర్గనైజేషన్ ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేసిన 19 మంది అమ్మాయిల్లో ఆషీ కూడా ఉంది. మనదేశంలో 'కార్టింగ్' క్వీన్‌గా ఎదుగుతున్న ఆషీ విజయయాత్ర ఎలా మొదలయ్యిందంటే...

"నేను ముంబైలోని మహీమ్ ప్రాంతంలో ఉన్న 'బాంబే స్కాటిష్ స్కూల్'లో 9వ తరగతి చదువుతున్నా. నాన్న రౌనక్ సింగ్ బ్యాంకర్‌గా పనిచేస్తున్నారు. వాడాలలోని మా ఇంటి పక్కనే 'రాయో రేసింగ్ అకాడమీ'లో నాన్న సరదాగా కార్టింగ్ నేర్చుకునేవారు. ఆదివారం సెలవురోజు కావడంతో నేను కూడా నాన్నతో అక్కడికి వెళ్లేదాన్ని. నేలకు సమాంతరంగా ఉండే రేసింగ్ కారును ఆయన నడుపుతుంటే క్రమక్రమంగా నాక్కూడా 'కార్టింగ్'పై ఆసక్తి ఏర్పడింది. నా సరదాను గమనించిన నాన్న నన్ను కూడా కారు నడపమని ప్రోత్సహించారు. ఆ విధంగా యేడాదిన్నర క్రితం మోటార్ స్పోర్ట్స్‌లోకి ప్రవేశించా. రేసింగ్‌లో ఏనిమిది సార్లు జాతీయ ఛాంపియన్‌గా నిలిచిన రేమండ్ బెనర్జీ నాకు కోచ్‌గా ఉండేవారు. ఆయన శిష్యరికంలో చాలా మెళకువలు నేర్చుకున్నా. కారు రేసింగ్‌లో నా ప్రతిభను గుర్తించి నెమ్మది నెమ్మదిగా నన్ను పోటీలకు పంపించారు. 'చెన్నై రేస్'లో నేను అతివేగంగా ల్యాప్‌ను పూర్తిచేయడంతో ఛాంపియన్‌గా నిలిచా. ఆ రేస్ గెలవడంతో నాలో ఆత్మవిశ్వాసం బాగా పెరిగింది. అప్పటి నుంచి ఇక వెనుదిరిగి చూసుకునే అవకాశమే రాలేదు.

**వేగం ప్రధానం కాదు...**

కారు రేసింగ్ అనగానే చాలామంది వేగమే ప్రధానం అనుకుంటారు. మోటార్‌స్పోర్ట్ చూసే ఫ్యాన్స్ అందరూ కూడా ట్రాక్‌పై వేగంగా దూసుకెళ్తున్న కార్లను చూసి థ్రిల్ ఫీలవుతారు. అయితే రేసర్‌కు మాత్రం వేగంతో పాటు బ్రేక్ ఎక్కడ, ఎలా అప్లయ్ చేయాలనేది బాగా తెలిసి ఉండాలి. బ్రేకింగ్ బ్యూటీ అనేది రేసులో ఉన్నవారికి మాత్రమే అర్థమవుతుంది. నేను వివిధ రేసుల్లో పాల్గొంటున్నప్పుడే ఈ టెక్నిక్ అర్థం చేసుకున్నా. దాంతోపాటే ఈ ఆటలో ప్రమాదం అనేది మనతోపాటే ప్రయాణిస్తుంటుందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ప్రమాదపు అంచుల నుంచి తప్పించుకుంటూ దూసుకుపోవాలంటే మనో ధైర్యం చాలా అవసరం. శిక్షణ సమయంలోగానీ, పోటీలోగానీ నాకన్నా వేగంగా దూసుకెళ్తున్న వారంటే నాకు ఎప్పుడూ గౌరవమే. వారి నుంచి రోజూ ఏదో ఒకటి నేర్చుకుంటుంటా.

**అబ్బాయిలకేం తీసిపోము...**

సాధారణంగా ఈ ఆటలో అమ్మాయిలను ఎవరూ ఊహించరు. మనదేశంలో రేసింగ్ అనేది చాలా తక్కువమందికి తెలుసు. అలాంటప్పుడు కారు రేసింగ్‌లో ఒక అమ్మాయి పాల్గొంది అంటే ఎవరైనా ఆశ్చర్యంగానే చూస్తారు. రేసింగ్ ముగిసిన తర్వాత నేను తలపై నుంచి హెల్మెట్ తీయగానే అంతా ఆశ్చర్యంగా చూస్తుంటారు. ఆ సమయంలో వారి రియాక్షన్ చూడటం నాకు భలేగా అనిపిస్తుంది. మా అమ్మానాన్నలను కూడా 'మీ అబ్బాయి ఎన్నాళ్ల నుంచి రేసింగ్‌లో ఉన్నాడ'ని అడుగుతుంటారు. అమ్మాయి అంత వేగంగా కారు నడుపుతుందని ఎవరూ ఊహించరు కదా. అయితే మేము అబ్బాయిలకేం తీసిపోమని అందరూ గుర్తించాలి. రేసింగ్ కోసం అమ్మాయిలకు ఫిట్‌నెస్ అనేది ముఖ్యం. ఉదయమే ఫిట్‌నెస్ వ్యాయామాలు చేస్తా. ఎనిమిదన్నరకు ఆన్‌లైన్ క్లాసులు (కరోనా సమయం కాబట్టి) ఉంటాయి. మధ్యాహ్నం వరకు స్కూలు పాఠాలతో సరిపోతుంది. సాయంత్రం 3 గంటల నుంచి 7 గంటలదాకా రేసింగ్ ట్రాక్‌పై ప్రాక్టీస్ చేస్తా. ఆ తర్వాత అమ్మానాన్నలతో చాటింగ్ చేస్తా. ఇది నా డైలీ రొటీన్. డైట్ విషయంలో కూడా కొన్ని నియమాలు పాటిస్తా. నాకిష్టమైన చాక్లెట్లకు దూరంగా ఉంటున్నా. పదిహేను రోజులకు ఒకసారి





## మధుమేహం ఉన్నట్లేనా!



మహిళలను వేధిస్తున్న ప్రధాన సమస్య మధుమేహం. దీనిని ప్రారంభ దశలో గుర్తిస్తే సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. మధుమేహం ఉన్న మహిళల్లో నాలుగు ప్రధాన లక్షణాలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవి...

**అధిక దాహం**

రక్తంలో చక్కెర స్థాయి ఎక్కువైనపుడు మూత్రపిండాలు అదనంగా ఉన్న గ్లూకోజ్‌ను బయటికి పంపేందుకు నిరంతరం శ్రమిస్తుంటాయి. దీనివల్ల శరీరంలో ఉన్న నీరు మూత్ర రూపంలో విసర్జితమవుతుంది. వెంటనే శరీరంలో తేమ శాతం తగ్గి దాహమేస్తుందన్న భావన కలుగుతుంది. అంతేకాకుండా మూత్రాశయంలో మంట, దురద వంటివి బాధిస్తుంటాయి. ఈ సమస్యలు రాత్రిపూట ఎక్కువగా కనిపిస్తుంటాయి.

**ఇన్సులిన్ నిరోధకత**

మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత కారణంగా పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్(పీసీఓఎస్) ఏర్పడుతుంది. దీనివల్ల శరీరం ఇన్సులిన్‌ను సరిగా ఉపయోగించుకోలేదు. అప్పుడు టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. దీని కారణంగా నెలసరి సరిగా రాకపోవడం, శరీరం బరువు పెరగడం, మొటిమలు రావడం వంటి సమస్యలు కనిపిస్తాయి.

**మూత్రాశయ వ్యాధులు**

శరీరంలో చక్కెర స్థాయి పెరగినపుడు మూత్రంలో గ్లూకోజ్ సాంద్రత పెరుగుతుంది. దీనివల్ల మూత్రాశయంలో హానికారక బ్యాక్టీరియాలు పెరిగే ప్రమాదముంటుంది. తరచూ మూత్ర విసర్జన, శరీరం త్వరగా అలసిపోవడం, నీరసం, కళ్లు మసకబారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**నెలసరి సమస్యలు**

మధుమేహం ఉన్నట్లయితే మహిళల్లో రుతుచక్రం అస్తవ్యస్తమవుతుంది. నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, నెలసరి సరిగా రాకపోవడం వంటి సమస్యలు కనిపిస్తాయి. అధిక గ్లూకోజ్ కారణంగా హార్మోన్ల అసమతుల్యత తద్వారా ప్రత్యుత్పత్తి వ్యవస్థ దెబ్బతింటుంది.

## ప్రమాదంలో ప్రథమ చికిత్స!



రోడ్డుపై వెళ్తున్నప్పుడు ఏ చిన్న యాక్సిడెంట్ చూసినా ముచ్చెమటలు పడతాయి. గుండె దడ దడలాడుతుంది. అందుకే ఏం చేయాలో వెంటనే తోచదు. ఇలాంటి ఆందోళనకరమైన పరిస్థితిలో చేయాల్సింది చేయకుండా, చేయకూడనిది చేస్తే మరింత ప్రమాదం అవుతుంది. అందుకే వైద్య సహాయం అందేలోపు ఏం చేయాలో సూచిస్తున్నారు నిపుణులు.

వవవతీణవనిఇ౼ఎ

–ప్రమాదం జరిగినప్పుడు కడుపు లేదా రొమ్ములోకి ఏ ఇనుప చువ్వనో చొరబడితే దాన్ని లాగివేయాలనే ప్రయత్నం చేయకూడదు. కొన్నిసార్లు అది గుచ్చుకున్నప్పుడు లోపలి అవయవాలకు దెబ్బ తగలకపోయినా తీసివేసే సమయంలో దెబ్బతినవచ్చు. ఇలాంటివి డాక్టర్ పర్యవేక్షణలో మాత్రమే తీసివేయాలి.

–ప్రమాదంలో వెన్నుపాముకు కొంచెం దెబ్బ తగిలినప్పుడు కాళ్లూ చేతులు చాలా బలహీనంగా తయారవుతాయి. వాటి కదలికలు నెమ్మదిగా ఉంటాయి. కాని వెన్నెముక విరిగిపోయినప్పుడు మాత్రం కాళ్లూ చేతుల కదలికలు పూర్తిగా ఆగిపోతాయి. ఇలాంటప్పుడు మరింత జాగ్రత్త అవసరం.

–వెన్నుకు దెబ్బ తగిలినప్పుడు తల భాగాన్ని ఇద్దరు, వెనుక భాగాన్ని ఇద్దరు, మరో ఇద్దరు కాళ్లను.. మొత్తం ఆరుగురైనా జాగ్రత్తగా పట్టుకుని తీసుకువెళ్లాలి.

–సాధ్యమైనంతవరకు తీవ్ర రక్తస్రావం కాకుండా జాగ్రత్తపడాలి.

–వాపు ఉన్నా, వెన్నుపూసల భాగంలో అసాధారణంగా కనిపించినా అత్యవసరంగా చికిత్స అవసరమని గ్రహించాలి.

–ప్రమాదం జరిగిన వ్యక్తికి ఎంత త్వరగా వైద్యం అందితే అంత త్వరగా ప్రాణాలను కాపాడవచ్చు. మొట్టమొదటగా తగ్గిపోయిన బీపీని సాధారణ స్థితికి తీసుకురావడానికి ఐవి ఫ్లూయిడ్ ఇస్తారు. అవసరాన్ని బట్టి రక్తం ఎక్కించాల్సి వస్తుంది. నిరంతరం కృత్రిమ శ్వాస అందించాల్సి ఉంటుంది.

–హెల్మెట్, సీట్ బెల్టులు ధరించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం, ఎంత తొందర ఉన్నా సంయమనాన్ని కలిగి ఉండడం వల్ల చాలావరకు యాక్సిడెంట్లను నివారించవచ్చు.

# రిలయన్స్.. ఎయిర్‌టెల్ దన్నుతో లాభాలతో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు..!



**ముంబై-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం పాజిటివ్ నోట్‌తో ముగిశాయి. బీఎస్‌ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 703.38 పాయింట్లు లాభంతో 79,747.12 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 79,923.90 పాయింట్ల నుంచి 79,026.18 పాయింట్ల మధ్య తచ్చాడింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 216.95 పాయింట్లు పుంజుకుని 24,131.10 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ-50లో 43 స్టాక్స్ లాభాలతో స్థిర పడ్డాయి. భారతీ ఎయిర్ టెల్, సిప్లా, సన్ ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా కన్జూమర్ స్టాక్స్ 4.40 శాతం వరకూ లాభ పడ్డాయి. మరోవైపు పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరాం ఫైనాన్స్, హీరో మోటో కార్ప్, హెచ్డీఎఫ్సీ లైఫ్, నెస్లే ఇండియా 1.35 శాతం వరకూ నష్టపోయాయి. ఇదిలా ఉంటే రిలయన్స్ షేర్ 1.63 శాతం లాభంతో ముగిసింది.నిఫ్టీ మిడ్ క్యాప్ 0.16 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ 0.75 శాతం వృద్ధి చెందాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకు, నిఫ్టీ రియాల్టీ మినహా అన్ని ఇండెక్సులు లాభ పడ్డాయి. నిఫ్టీ ఫార్మా 2.35 శాతం,
నిఫ్టీ హెల్త్ కేర్ 2.04శాతం లాభాలతో ముగిశాయి.బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30లో భారతీ ఎయిర్ టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రా టెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్ లాభ పడితే, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్ నష్టాలతో స్థిర పడ్డాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ ధర 72.67 డాలర్లు, ఔన్స్ బంగారం 2662 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

## బిజినెస్




# సంభల్ మసీదులో సర్వేపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** యూపీలోని సంభల్‌లో ఉన్న షాహీ ఈద్గా మసీద్‌లో సర్వే చేపట్టేందుకు స్థానిక కోర్టు ఇచ్చిన ఆదేశాలను నిలిపివేయాలని కోరుతూ ఆ మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ట్రయల్ కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ.. అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని మసీదు కమిటీకి ఇవాళ సుప్రీంకోర్టు సూచించింది. షాహీ ఈద్గా మసీదు వద్ద గతంలో హరిహర హిందూ దేవుళ్ల ఆలయం ఉన్నట్లు వేసిన పిటీషన్ ఆధారంగా సర్వే చేపట్టేందుకు ట్రయల్ కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఇవాళ సుప్రీంకోర్టు ఆ కేసులో స్పందిస్తూ.. శాంతి, సామరస్యాన్ని పాటించాలని అత్యున్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో కోరింది.ఈ కేసులో హైకోర్టు వాదనలు వినేంత వరకు.. ట్రయల్ కోర్టు ఆదేశాలను అమలు చేయరాదు అని సుప్రీం ధర్మాసనం తెలిపింది. ఈ కేసును పెండింగ్‌లో పెడుతున్నామని, అక్కడ ఏమీ జరగాల్సిన అవసరం లేదని, మనం తటస్థంగా ఉండాలని, అక్కడ ఏమీ జరగకుండా చూడాలని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. ఈ కేసును హైకోర్టు సమీక్షించేంత వరకు.. జనవరి 8వ తేదీన జరగాల్సిన ట్రయల్‌కోర్టు విచారణ కూడా జరగదని సుప్రీం చెప్పింది. మసీదులో సర్వే చేయాలని స్థానిక కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో వారం క్రితం సంభల్‌లో హింసాత్మక ఆందోళనలు చెలరేగాయి. స్థానికులు, పోలీసుల మధ్య హింస చోటుచేసుకున్నది.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిర్సా ముండా ముని మనవడు మృతి



**ముంబై-నవభూమి:** ఆదివాసీల ఆరాధ్యదైవం, గిరిజన వీరుడు బిర్సా ముండాముని మనవడు మంగల్ ముండా ఇవాళ మృతి చెందారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అతను ఓ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అయితే గుండెపోటు రావడంతో ఆయన ప్రాణాలు విడిచారు. మంగల్ ముండా వయసు 45 ఏళ్లు. అర్థరాత్రి 12.30 నిమిషాలకు ఆయన తుదిశ్వాస విడిచారు. రాంచీలో ఉన్న రాజేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఆయన మృతిచెందారు. జార?ండ్‌లోని ఖుంతి జిల్లాలో జరిగిన ప్రమాదంలో.. వాహనం రూఫ్ మీద నుంచి మంగల్ ముండా కిందపడిపోయారు.నవంబర్ 25వ తేదీన ఆ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడ్డ అతనికి వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నించామని, కానీ సక్సెస్ కాలేకపోయినట్లు రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ హీరన్ బిరువా తెలిపారు. ప్రధాన మంత్రి కార్యాలయం, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి, జార?ండ్ సీఎంవో.. రిమ్స్ ఆస్పత్రితో టచ్‌లో ఉన్నారు.

# బులియన్ దోబూచులాట.. భారీగా పెరిగిన బంగారం వెండి ధరలు..!



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు దోబూచులాడుతున్నాయి. ఒకరోజు ధర పెరిగితే, మరొక రోజు తగ్గుముఖం పడుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.700 వృద్ధితో రూ.79,400 పలికింది. అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా దేశీయంగా స్థానిక జ్యువెల్లరీల నుంచి తాజా కొనుగోళ్ల మద్దతు లభించడంతో బంగారం ధర పెరిగింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 పెరిగి రూ.79 వేలు పలికింది. గురువారం తులం బంగారం (99.9 శాతం స్వచ్ఛత) ధర రూ.78,700 వద్ద స్థిర పడింది. గురువారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.78,300 పలికింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.1,300 వృద్ధితో రూ. 92,200 వద్ద నిలిచింది. గురువారం రూ.4,900 పతనమై రూ.90,900 లకు పరిమితమైంది.
మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.602 వృద్ధి చెంది రూ.76,326లకు చేరుకున్నది. కిలో వెండి కాంట్రాక్ట్స్ డిసెంబర్ డెలివరీ ధర రూ.1,049 పుంజుకుని రూ.89,051లకు పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఔన్స్ ధర 20.60 డాలర్లు వృద్ధితో 2,685 డాలర్లకు చేరుకున్నది. ఔన్స్ వెండి ధర 1.94 శాతం పెరిగి 31.15 డాలర్లు పలికింది. ఇన్వెస్టర్లు వచ్చేవారం యూఎస్ ఫెడ్ రిజర్వ్ సమీక్షపై దృష్టి సారిచారని అబాన్స్ హోల్డింగ్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా తెలిపారు.

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

**ముంబై-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీగా నష్టపోయాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి గురికావడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలే ప్రధాన కారణం. అక్టోబర్ నెలకుగాను అమెరికాలో రిటైల్ ద్రవ్యోల్బణం 2.3 శాతానికి పెరగడం.. రాబోయే ద్రవ్యసమీక్షల్లో ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతలకున్న అవకాశాలకు గండికొట్టింది. ఇక భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఈ క్రమంలోనే మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేశారు. పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. ఫలితంగా ఐటీ, వాహన, కన్జ్యూమర్ డ్యూరబుల్ రంగ షేర్లు పతనమయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 1,300 పాయింట్లకుపైగా దిగజారి 79 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,190.34 పాయింట్లు లేదా 1.48 శాతం నష్టపోయి 79,043.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 360.75 పాయింట్లు లేదా 1.49 శాతం క్షీణించి 23,914.15 వద్ద స్థిరపడింది.గత రెండు రోజులుగా భారీ లాభాలతో కళకళలాడిన మదుపరులకు గట్టి షాక్‌తగిలింది. గురువారం ఒకేరోజు మదుపరులు రూ.1.50 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు.

# భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్‌గా మారడానికి సాంకేతికత ఆధారిత ఇంక్యుబేటర్లు కీలకం

**ముంబై-నవభూమి:** ప్రపంచంలోని మూడవ-అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా భారత దేశం ఆవిర్భవించటానికి టెక్నాలజీ బిజినెస్ ఇంక్యు బేటర్ల ద్వారా గొప్ప మద్దతు లభించింది. IIT%బొం బాయిలోని సొసైటీ ఫర్ ఇన్నోవేషన్ - ఎంటం `ప్రెన్యూర్‌షిప్ ఆవిష్కరణలను ప్రోత్సహిం చడంలో స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించింది. SINE కార్యక్రమాలు దేశం వ్యవస్థాపక ల్యాండ్‌స్కేప్‌ను గణనీయంగా బలోపేతం చేశాయి. తన 20వ వార్షికో త్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్ర మంలో మాట్లాడుతూ, మిస్టర్. ప్రవీణ్ రాయ్, టెక్నాలజీ ట్రాన్స్‌లేషన్ - ఇన్నోవేషన్ డివిజన్ హెడ్, సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్, భారత ప్రభుత్వం ఇలా అన్నారు, SINE వంటి ఇన్నోవేటివ్ ఇంక్యుబేటర్లు అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి ప్రభుత్వ విధానాలను రూపొందించాయి.""ఇన్నోవేషన్ నేషన్: లెవరేజింగ్ ఇండియాస్ టాలెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూరియల్ స్పిరిట్ ఇన్ ది ఎరా ఆఫ్ డిస్రప్టివ్ టెక్నాలజీస్" పేరుతో జరిగిన సమ్మిట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించడంలో అకాడెమియా-ఆధారిత ఇంక్యు బేటర్ల పాత్రను హైలైట్ చేసింది. "కేంద్ర ప్రభుత్వం వ్యవస్థాపకులకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించింది భారతదేశంలో లోతైన టెక్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడంలో రా×చీజు వంటి టెక్-ఆధారిత ఇంక్యుబేటర్లు కీలక పాత్ర పోషించాయి" అని ప్రొఫెసర్. అభయ్ కరాండికర్, సెక్రెటరీ, %DST%, ఇంక్యుబేటర్లు పోషిస్తున్న కీలక పాత్రను నొక్కి చెప్పారు.పెట్టుబడి పెట్టిన మూలధనంపై రాబడిని పొందడం ప్రారంభించడానికి లోతైన టెక్ స్టార్ట్-అప్‌లకు తరచుగా 14 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి, ఈ పర్యావరణ వ్యవస్థ చాలా అవసరం. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే ఫండ్స్ ఇతర వాటితో పోలిస్తే దాదాపు 5% ఎక్కువ అంతర్గత రాబడిని అంచనా వేయవచ్చు, అయితే కొన్నిసార్లు దీనిని భర్తీ చేస్తుంది. ఈ స్థలంలో పెట్టుబడి పెట్టే నిధులు ఇతరులకు వ్యతిరేకంగా సంపాదించగలవని ఆశించవచ్చు. "ఐదేళ్ల క్రితం, స్టార్టప్‌కి వారు మార్కెట్‌లోకి తీసుకెళ్లగలిగే ప్రొటైప్‌ను అభివృద్ధి చేయడంలో సహాయపడే ఆదాయ మూలధనం స్వీయ-నిరంతరంగా మారడానికి వారి మొదటి ఆర్డర్‌లు అందుబాటులో లేవు. అయినప్పటికీ, ఈ రోజు దీన్ని సులభంగా పొందేందుకు ఇంకా గణనీయమైన మెరుగుదల అవసరం, " అని డాక్టర్ అజయ్ సేథి, స్టార్ట్-అప్ సలహాదారు ఓపెన్ సైన్స్ స్టాక్ అన్నారు.డీప్ టెక్ స్టార్ట్-అప్‌లకు మరింత ప్రోత్సాహాన్ని అందించడానికి, రా×చీజు తన ప్రాజెక్ట్ టైటానియం చొరవ కింద ఒక్కొక్కరికి రూ. 50 లక్షల గ్రాంట్‌ని అందించే మొదటి ఇద్దరు గ్రహీతలను ఎంపిక చేసింది. %IIT% బాంబే పూర్వ విద్యార్థులచే నిధులు సమకూర్చబడిన గ్రాంట్, ప్రీమియర్ ఇంజినీరింగ్ స్కూల్ ల్యాబ్‌లలో కనుగొనబడిన సాంకేతికతను దానిని వాణిజ్యపరంగా లాభదాయకమైన వెంచర్‌గా తీసుకోవడంలో అత్యంత వాగ్దానాన్ని ప్రదర్శించే కంపెనీలను ఎంచుకోవడానికి పోటీ ఎంపిక ప్రక్రియను అనుసరిస్తుంది. అనీమియా, సికిల్ సెల్ డిసీజ్, మలేరియా తక్కువ మధ్య-ఆదాయ దేశాలకు పూర్తి రక్త గణన కోసం తక్కువ ఖర్చుతో తక్కువ నిర్వహణ డయాగ్నస్టిక్ ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేస్తున్న మొదటి ప్రాజెక్ట్ టైటానియం అవార్డు గ్రహీతలలో రియోహెమ్ ఉన్నారు. ఇతర అవార్డు గ్రహీత ఫెర్రీ లైఫ్‌సైన్సెస్, ఇది ప్రపంచవ్యాప్తంగా సర్వసాధారణమైన పోషకాహార లోపం ప్రతి 2 మంది భారతీయ మహిళల్లో 1 వ్యక్తిని ప్రభావితం చేసే రక్తహీనతను నిర్ధారించే చికిత్స చేయగల ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సామర్థ్యాలతో ఒక నవల మైక్రోఫ్లూయిడిక్స్ పరికరాన్ని అభివృద్ధి చేస్తోంది.అదనంగా, దాని ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎమినెన్స్ పథకం కింద, %IIT% బాంబే ఒక్కొక్కటి ?1 కోటి పెట్టుబడులు రా×చీజు ద్వారా ఇంక్యుబేషన్ సపోర్ట్ కోసం 160 దరఖాస్తులను అందుకుంది. 2024లో, ఈ పథకం కింద నాలుగు సంస్థలు ఎంపిక చేయబడ్డాయి, స్థాపక బృందాలు %IIT% బాంబేతో ప్రస్తుత లేదా మాజీ ఉద్యోగులు, విద్యార్థులు లేదా ఫ్యాకల్టీ సభ్యులుగా మునుపటి అనుబంధాలను కలిగి ఉన్నాయి. ఈ నిధుల కోసం ఎంపిక చేయబడిన సంస్థలు:

1) ప్రాజెక్ట్‌ల ఖచ్చితత్వం, సామర్థ్యం జీవితచక్ర నిర్వహణను మెరుగుపరచడానికి కృత్రిమ మేధస్సుతో నడిచే మోడలింగ్‌ను ఉపయోగించు కోవడం ద్వారా నిర్మాణ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ఎక్స్‌పోనెన్షియాలిస్ట్‌లు లక్ష్యంగా పెట్టుకున్నారు.
2) డెక్కన్ క్రెస్ట్ ఇంజినీరింగ్ పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి రసాయన థర్మల్ పునరుద్ధరణను ఉపయోగించి ఫౌండ్రీలలో ఉపయోగించే ఇసుకను రీసైకిల్ చేయడానికి ఒక పరిష్కారాన్ని అభివృద్ధి చేస్తోంది
3) గాలియం నైట్రైడ్ టెక్నాలజీని ఉపయోగించి సెమీకండక్టర్లను అభివృద్ధి చేస్తున్న మ్యాటర్‌వేవ్ టెక్నాలజీస్
4) %iMumbai% సెమీకండక్టర్స్, ఇది బహుళ ప్లాట్‌ఫారమ్‌లలో తదుపరి తరం గ్లోబల్ నావిగేషన్ రేడియో ఫ్రీక్వెన్సీ రిసీవర్ చిప్‌ను నిర్మిస్తోంది

భారతదేశం స్టార్ట్-అప్ ల్యాండ్‌స్కేప్‌ను రూపొం దించడంలో SINE నాయకత్వంపై ప్రొఫెసర్ కరాండికర్ మరింత విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# వినియోగదారుల రుణాలను విప్లవాత్మకంగా మార్చడంలో భాగంగా ఎల్ అండ్ టి ఫైనాన్స్ లిమిటెడ్,అమెజాన్ భాగస్వామ్యం

**ముంబై-నవభూమి::** L&T ఫైనాన్స్ లిమిటెడ్ ఒక ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ అమెజాన్ అర్హత కలిగిన కస్టమర్‌లు వ్యాపారులకు స్థోమత పెంచే లక్ష్యంతో వినూత్న క్రెడిట్ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి అమెజాన్ ఫైనాన్స్ ఇండియాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఈ రోజు ప్రకటించింది. ముంబైలో LTF నిర్వహించిన బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సూరెన్స్ సెక్టార్‌లో భారతదేశం ప్రీమియర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేపథ్య ఈవెంట్, RAISE 2024'లో ఫిన్‌టెక్ భాగస్వామ్యం ప్రకటించబడింది. ఈ భాగస్వామ్యం ఉత్పత్తి వైవిధ్యీకరణ వ్యూహాన్ని మెరుగుపరుస్తుంది వినియోగదారులకు వేగంగా సజావు పద్ధతిలో క్రెడిట్ లభ్యతను మెరుగుపరుస్తుంది.
శ్రీ సుదీప్తా రాయ్, మేనేజింగ్ డైరెక్టర్ % & CEO, LTF% భాగస్వామ్యం వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, "అమెజాన్‌తో భాగస్వామ్యం కావడం పట్ల మేము సంతోషి స్తున్నాము, దేశవ్యాప్తంగా వినియోగదారులకు వినూత్న ఆర్థిక సేవలను అందించాలనే మా నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించాము. కస్టమర్‌ను మెరుగుపరుస్తుంది. కస్టమర్ సముపార్జనను బలోపేతం చేయడం మా లక్ష్య లక్ష్యాలను సాధించడానికి మా ఐదు స్తంభాల వ్యూహంలో కీలకమైన స్తంభం, ఈ భాగస్వామ్యం మార్కెట్ ఏకీకరణను మరింతగా పెంచడానికి మా పరిధిని విస్తరించడానికి మాకు సహాయపడుతుంది.'LTFలో, మేము ఉత్పత్తి-కేంద్రీకృత విధానం నుండి కస్టమర్-కేంద్రీకృత వ్యూహానికి మారాము. మా కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా సంబంధిత ఉత్పత్తు లను ఆవిష్కరించడం అందించడం లక్ష్యంగా పెట్టుకున్నాము.
మా భాగస్వామ్యం అమెజాన్ చురుకైన సాంకేతిక సామర్థ్యాల ద్వారా కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది, గొప్ప విలువ సౌకర్యాన్ని అందించడంలో మా భాగస్వామ్య నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో వినియోగదారులచే బాధ్యతాయుతమైన ఫైనాన్సింగ్ ఎలా యాక్సెస్ చేయబడుతుందో ఉపయోగించబడుతుందో మార్చడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది," అని మిస్టర్ రాయ్ తెలిపారు.
మిస్టర్ వికాస్ బన్సల్, డైరెక్టర్, అమెజాన్ ఫైనాన్స్ ఇండియా ఇలా అన్నారు, "మా కస్టమర్‌లకు అసాధారణమైన విలువను అందించే ఆవిష్కరణలను పెంపొందించడానికి నిర్మాణ భాగస్వామ్యాలను రూపొందిం చడానికి మేము అంకితభావంతో ఉన్నాము, బాధ్యతాయుతమైన క్రెడిట్ ప్రవర్తనను ప్రోత్స హిస్తూ వారికి అనుకూలమైన, విశ్వసనీయమైన సరసమైన అనుభవాన్ని అందిస్తాము. %LTF%తో మా భాగస్వామ్యం, అర్హత కలిగిన కస్టమర్‌లు వారి వినియోగ ఆకాంక్షలను సాకారం చేసుకునేలా శక్తివంతం చేయడానికి రూపొందించబడింది. క్లౌడ్-నేటివ్ ఆర్కిటెక్చర్‌ను ఉపయోగిం చుకోవడం ద్వారా, లభ్యత, వేగం మొత్తం వినియోగదారు అనుభవంలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేయడం, మేము జీవితాలను సులభతరం చేయడం మా కస్టమర్‌ల నిత్యం అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం వంటివి చేయడమే లక్ష్యంగా పెట్టుకు న్నాము."LTF Amazon రెండూ ఈ భాగస్వామ్యం తమ వ్యాపారాల వృద్ధిని పెంచడమే కాకుండా, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక చేరికను బాధ్యతాయుతమైన రుణాలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నాయి.

# గనుల తవ్వకం కోసం భారీ ఆర్డర్ గెలుచుకున్న న్యూ భారత్ బెంజ్ టార్క్ షిఫ్ట్ టిప్పర్ శ్రేణి





**న్యూఢిల్లీ-నవభూమి:** డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికిల్స్ (డిఐసివి), పూర్తిగా-సొంతం చేసుకోబడిన డైమ్లర్ ట్రక్ ఏజి ("డైమ్లర్ ట్రక్") అనుబంధ సంస్థ, భారత్ బెంజ్ హెవీ-డ్యూటీ ట్రక్ (హెచ్ డిటి) శ్రేణి మార్కెట్ లో విడుదల గురించి ఈ రోజు ప్రకటించింది. అంతర్జాతీయంగా నిరూపించబడిన 12-వేగాల ఆటోమేటెడ్ మేన్యువల్ ట్రాన్స్ మిషన్ (ఏఎంటి)తో ఒకే కస్టమర్ కు 80 యూనిట్ల 3532 సిఎం మైనింగ్ టిప్పర్లు 80 యూనిట్ల మొదటి ఆర్డర్ ను సంపాదించింది. అత్యంత సమర్థవంతమైన నిర్మాణానికి మైనింగ్ హెవీ-డ్యూటీ శ్రేణిగా పేరు పొందిన భారత్ బెంజ్ మిశ్రమానికి ' టార్క్ షిఫ్ట్' చేర్చడం ద్వారా తమ ఉత్పత్తి పోర్ట్ ఫోలియోను శక్తివంతం చేసింది.భారత్ బెంజ్ కోసం 'టార్క్ షిఫ్ట్ 'గా పేరు పొందిన, 12- వేగాల ఆటోమేటెడ్ మేన్యువల్ ట్రాన్స్ మిషన్ (ఏఎంటి) వందులు వేలాది మెర్సిడెస్ బెంజ్ ట్రక్స్ లో అంతర్జాతీయంగా స్ట్రైప్స్ ను సంపాదించండి. సులభంగా డ్రైవ్ చేయడానికి పేరు పొందిన ట్రాన్స్ మిషన్ 4032 టి, 5532టిఎస్, 5532టి, 2832 సిఎం, ఫ్లాగ్ షిప్ మోడల్ 3532 సిఎం సహా సరికొత్త భారత్ బెంజ్ మోడల్స్ లో లభిస్తుంది.శ్రీ. శ్రీరామ్ వెంకటేశ్వరన్, ప్రెసిడెంట్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఇలా వ్యాఖ్యానించారు, "హెవీ-డ్యూటీ కనస్ట్రక్షన్ మైనింగ్ (సిఎం) ట్రక్స్ మాకు గల శక్తులలో ఒకటి ఈ రంగంలో మాకు ప్రధానమైన ఉనికి ఉంది. మా సిఎం పోర్ట్ ఫోలియోలో, కొత్త 12- వేగాల ఎఎంటితో మొత్తం ఫ్లీట్ సామర్థ్యం పెరగడం వలన కస్టమర్లు తమ కార్యకలాపాలలో ఉత్పాదక మెరుగుదలలో గణనీయమైన ప్రయోజనం గుర్తించదగిన ఆదాలు చూస్తారు. 3532 సిఎం భారత్ బెంజ్ టార్క్ షిఫ్ట్ ట్రక్స్ కోసం డెలివరీలు ప్రారంభమయ్యాయి వాహనాలు కార్యకలాపాల కోసం ఇప్పటికే నియమించబడ్డాయి. మేము ట్రాక్టర్ ట్రైలర్స్ (టిటి)లో కూడా ఏఎంటిని అంది స్తాము, ఇది వాహనాల ఉత్పాదకతను మెరుగు పరచడమే కాకుండా, రోడ్ భద్రతను కూడా పెంచడంలో కీలకమైన బాధ్యతవ హిస్తుంది. స్థిరంగా అభివృద్ధి చెందుతోందని రోడ్ మౌలికసదుపాయం వేగంగా రూపుదిద్దుకుం టోందని మేము ముందుగా ఊహించిన విభాగం ఇది. భారత్ బెంజ్ టార్క్ షిఫ్ట్ శ్రేణి మా లాంగ్-హౌల్ లాజిస్టిక్స్ కస్టమర్ల కు ఎంతో విలువను చేరుస్తుంది. మెర్సిడెస్ బెంజ్ ట్రక్స్ నుండి అవలంబించబడిన మా ఏఎంటి టెక్నాలజీ, యాజమాన్యం సమీకరణ మొత్తం ఖర్చు పై స్థిరంగా అందిస్తుంది. మా మైనింగ్ టిప్పర్స్, సర్ఫేస్ టిప్పర్స్ ట్రాక్టర్ ట్రైలర్స్ ద్వారా అతుల్యమైన విలువను అందించడానికి భారతదేశపు పరిస్థితులకు అనుకూలంగా ఇది ఉత్తమంగా రూపొందించబడింది.
భారత్ బెంజ్ టార్క్ షిఫ్ట్ శ్రేణి తన సాఫీయైన, కుదుపులు లేని గేర్ మార్పు గణనీయమైన వేగవంతమైన షిఫ్ట్ టైమ్స్ తో ఉన్నతమైన డ్రైవింగ్ సౌకర్యాన్ని అందిస్తుంది, ఇది వాహనం డ్రైవబిలిటీని మెరుగు పరు స్తుంది. షిఫ్ట్ లీవర్ ను స్టీరింగ్ కాలమ్ లోకి సమీకృతం చేయడం కేబిన్ లోపల అనుకూ లతను మెరుగుపరచడమే కాకుండా శబ్దాలు, వేడి నుండి మెరుగ్గా దూరం చేసి, మరింత సౌకర్యవంతమైన డ్రైవ్ ను నిర్ధారిస్తుంది.శ్రీ. ప్రదీప్ కుమార్ తిమ్మైయన్, ప్రెసిడెంట్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికిల్స్ ఇలా అన్నారు, "12-వేగాల ఏఎంటి ఇండియా ప్రోడక్ట్ ఇంజనీరింగ్ లో మాకు పెద్ద విజయం. ఎందుకంటే సూక్ష్మ మైన ప్రణాళిక అనుకూలమైన ఇంజ నీరింగ్ తరువాత, కనీస ఖర్చుతో అభివృద్ధిని నిర్ధారిస్తూ మా భారత్ బెంజ్ పోర్ట్ ఫోలియోలో ఈ ట్రాన్స్ మిషన్ ను పరిచయం చేసిన మా లక్ష్యాన్ని మేము సాధించాము. మెర్సిడెస్-బెంజ్ ఏఎంటి వంటి అంతర్జాతీయ టెక్నాలజీ, మార్కెట్ లో కస్టమర్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మా భారత్ బెంజ్ టార్క్ షిఫ్ట్ ట్రక్స్ శ్రేణిలో నిరంతరంగా కలిసిపోయింది. డ్రైవింగ్ ఒత్తిడ్ని తగ్గించడానికి అత్యధిక ఇంధన సామర్థ్యంతో వేగవంతమైన టర్న్ అరౌండ్ ను నిర్ధారిచడానికి ఈ టెక్నాలజీ రూపొందించ బడింది. నిర్వహణను తక్కువ చేయడానికి టార్క్ షిఫ్ట్ రూపొందిం చబడింది, మా కస్టమర్ల కోసం యాజమాన్యం మొత్తం ఖర్చును గణనీయంగా మెరుగుపరిచింది. భారతదేశపు నిర్మాణం మైనింగ్ విభాగాల్లో హెవీ-డ్యూటీ ఆవశ్యకతలు నెరవేర్చడానికి దూర ప్రయాణాల కోసం రూపొందించబడిన టార్క్ షిఫ్ట్ శ్రేణికి విస్తృతమైన గేర్ నిష్పత్తుల ఎంపిక అత్యధిక ఇన్ పుట్ టార్క్ సామర్థ్యాలు ఉన్నాయి,

# ఎల్‌ఐసీ చేతికి మణిపాల్‌సిగ్నా!

**న్యూఢిల్లీ-నవభూమి:**దేశీయ అతిపెద్ద బీమా సంస్థ, ప్రభుత్వ రంగ జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ).. ఆరోగ్య బీమాలోకి ప్రవేశించే అంశంలో స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగానే మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో 50 శాతందాకా వాటాను కొనేందుకు గట్టిగా చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. హెల్త్ ఇన్సూరెన్స్ వ్యాపారంలోకి వెళ్దామని ఎల్ఐసీ ఎప్పట్నుంచో యోచిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్తగా ఓ సంస్థను పెట్టి దానిద్వారా ఈ సెగ్మెంట్‌లో ముందుకెళ్లడం కంటే ఇప్పటికే ఉన్న సంస్థలో వాటాను సొంతం చేసుకొని వెళ్లడమే లాభదాయకం అని ఎల్ఐసీ భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అందుకే మణిపాల్‌సిగ్నాలో వాటాల కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నట్టు చెప్తున్నారు. ఈ నెల 8న ఎల్ఐసీ త్రైమాసిక ఆర్థిక ఫలితాల ప్రకటన సందర్భంగా కంపెనీ ఎండీ, సీఈవో సిద్ధార్థ మహంతీ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది మార్చి ఆఖర్లోగా ఇప్పటికే ఆరోగ్య బీమా సేవల్ని అందిస్తున్న కంపెనీలో వాటాను కొంటామని, తద్వారా ఈ విభాగంలోకి వస్తామని ఆయన చెప్పారు. అయితే ఏ సంస్థలో వాటాను కొంటామన్న వివరాల్ని మాత్రం తెలియపర్చలేదు.

**ఇండో-అమెరికన్‌ా జాయింట్ వెంచర్**

మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ అనేది ఓ ఇండో-అమెరికన్ జాయిం ట్ వెంచర్. బెంగళూరు ఆధారిత మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ గ్రూప్, అమెరికాకు చెందిన సిగ్నా కార్పొరేషన్ కలిసి ఏర్పాటు చేశాయి. ఇందులో మణిపాల్ గ్రూప్‌నకు 51 శాతం వాటా ఉన్నది. మిగతా 49 శాతం వాటా సిగ్నాది. అయితే ఈ డీల్ కుదిరితే ఎల్ఐసీకి దామాషా ప్రకారం అటు మణిపాల్ గ్రూప్, ఇటు సిగ్నా రెండూ కలిసి తమ వాటాల నుంచి 50 శాతం వాటాను అమ్మవచ్చని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తున్నది. మణిపాల్‌సిగ్నా స్టాక్ మార్కెట్లలో నమోదు కాలేదు. ఇది కూడా ఇందులోనే ఎల్ఐసీ వాటా కొనేందుకు దోహదం చేస్తున్నది. స్టార్ హెల్త్ అండ్ అల్లీడ్ ఇన్సూరెన్స్, నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్‌లు స్టాక్ మార్కెట్లలో నమోదయ్యాయి. దీంతో వాటి మార్కెట్ విలువ వరుసగా రూ.13,740 కోట్లు, రూ.26,843 కోట్లుగా ఉన్నాయి. వీటితో పోల్చితే మణిపాల్‌సిగ్నానే ఎల్ఐసీకి చౌకగా లభిస్తున్నది.

**డీల్ విలువ రూ.2వేల కోట్లు?**

మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌తో ఎల్ఐసీ చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నట్టు ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ వార్తల్నిబట్టి తెలుస్తున్నది. కాగా, గత ఆర్థిక సంవత్సరం (2023-24) మణిపాల్‌సిగ్నా ప్రీమియం వసూళ్లు స్థూలంగా రూ.1,691 కోట్లుగా ఉన్నాయి. అలాగే కంపెనీ విలువను రూ.3,500-4,000 కోట్లుగా అంచనా వేస్తున్నారు. దీంతో డీల్ కుదిరితే 50 శాతం వాటాకు ఎల్ఐసీ రూ.1,750-2,000 కోట్లు చెల్లించాల్సి రావచ్చు. హెల్త్ ఇన్సూరెన్స్‌కు నానాటికీ పెరుగుతున్న ఆదరణ దృష్ట్యానే ఎల్ఐసీ ఈ వ్యాపారంలోకి రావాలని నిర్ణయించుకున్నది. ప్రస్తుతం రూ.3 లక్షల కోట్ల జనరల్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీలో 37 శాతం వాటా హెల్త్ ఇన్సూరెన్స్‌దే.

**బ్యాంక్ అస్యూరెన్స్‌కు లిమిట్**

బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్డీఏఐ.. బ్యాంక్ అస్యూరెన్స్ బిజినెస్‌కు పరిమితుల్ని పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీమా సంస్థకు, బ్యాంకుకు మధ్య కుదిరే భాగస్వామ్య ఒప్పందాన్నే బ్యాంక్‌అస్యూరెన్స్ అంటారు. ఇందులో బ్యాంక్ కస్టమర్లకు ఇన్సూరెన్స్ కంపెనీలు తమ పాలసీలను బ్యాంకుల ద్వారానే అమ్ముతూంటాయి. అయితే పాలసీలను అమ్మే విషయంలో బ్యాంకులపై బీమా సంస్థలు అధికంగా ఆధారపడటం మంచిది కాదని, దీనివల్ల సదరు బ్యాంకులు ఆర్థిక ఇబ్బందుల్లో పడితే పాలసీదారులూ నష్టపోతారని ఐఆర్డీఏఐ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సైతం రిస్క్‌తో కూడిన విధానాల ద్వారా బీమా పాలసీలను అమ్మడం ఆపాల్సిన అవసరం ఉందని ఇటీవల అభిప్రాయపడ్డారు.
ఈ నేపథ్యంలోనే ఐఆర్డీఏఐ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నది. ఇన్సూరెన్స్ కంపెనీలు తమ మొత్తం వ్యాపారంలో బ్యాంకుల ద్వారా జరుగుతున్న వ్యాపారాన్ని 50 శాతానికి తగ్గించుకోవాలని ఐఆర్డీఏఐ కోరినట్టు ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ నివేదిక చెప్తున్నది. వచ్చే కొద్దినెలల్లో ఈ వ్యవహారంపై ఐఆర్డీఏఐ ఓ తుది నిర్ణయం తీసుకోవచ్చని కూడా అంటున్నారు. ప్రస్తుతం ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 90 శాతం వ్యాపారం ఎస్బీఐ ద్వారానే జరుగుతున్నది. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్‌లో 85 శాతం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ద్వారానే వస్తున్నది. మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ మొత్తం వ్యాపారంలో యాక్సిస్ బ్యాంక్‌తో అందుకుంటున్నదే 90 శాతం. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో ఐసీఐసీఐ బ్యాంక్ వాటా దాదాపు 50 శాతంగా ఉన్నది. మరోవైపు ఐఆర్డీఏఐ ఆలోచనతో గురువారం స్టాక్ మార్కెట్లలో ఆయా ఇన్సూరెన్స్ సంస్థల షేర్లు పడిపోయాయి. మ్యాక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్బీఐ లైఫ్ షేర్ల విలువ 3.29-5.41 శాతం మేర నష్టపోయాయి.



# మణిపాల్‌సిగ్నాపై ఎల్ఐసీ ఆసక్తి!?

**న్యూఢిల్లీ-నవభూమి:** ఆరోగ్య బీమా సంస్థ మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో 50 శాతం వాటా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం ఎల్ఐసీ సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ సంస్థలో వాటా కొనుగోలు ద్వారా ఎల్ఐసీ కూడా హెల్త్ ఇన్సూరెన్స్ విభాగంలోకి ప్రవేశించినట్లవుతుంది. త్వరలో ఆరోగ్య బీమాలో సేవల్లోకీ అడుగు పెడతామని, ఈ విభాగానికి చెందిన ఏదైనా కంపెనీలో వాటా కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు ఎల్ఐసీ సీఈఓ, ఎండీ సిద్ధార్థ మొహంతీ ఈ మధ్య వెల్లడించారు. మణిపాల్‌సిగ్నా యాజమాన్యంతో ఎల్ఐసీ చర్చలింకా ప్రాథమిక దశలోనే ఉన్నాయని, ఇరు వర్గాలు నాన్ డిస్‌క్లోజర్ ఒప్పందం చేసుకొని చర్చలను ప్రారంభించాయని తెలిసింది. దేశీయ సాధారణ బీమా మార్కెట్ పరిమాణం రూ.3 లక్షల కోట్ల స్థాయికి చేరుకోగా.. అందులో హెల్త్ ఇన్సూరెన్స్ విభాగ వాటా 37 శాతంగా ఉంది.






## ఎయిర్‌లైన్స్‌కు 999 బాంబు బెదిరింపులు.. మరోవైపు కేసులు కూడా..



**ముంబై-నవభూమి:**దేశంలో నకిలీ బాంబు బెదిరింపుల ఉదంతాలు వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. ప్రతి రోజూ కొన్ని విమాన ప్రయాణాల్లో బాంబు బెదిరింపులు వస్తుండటంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతోపాటు విమానాల ఆలస్యంతో ఆయా సంస్థలు కూడా నష్టపోతున్నాయి. అయితే దీనికి సంబంధించి ఇటీవల పార్లమెంట్‌లో ప్రభుత్వం వెల్లడించిన గణాంకాలు పలువురిని విస్మయానికి గురిచేస్తున్నాయి. గత రెండేళ్లలో ఇలాంటి కాల్స్ 1100కు పైగా వచ్చినట్లు తేలింది. నవంబర్ 28న లోక్‌సభలో భారత ప్రభుత్వ పౌర విమానయాన శాఖ మంత్రి ఈ సమాచారాన్ని వెల్లడించారు.

**అసలు విషయం ఏమిటి?**

ఆగస్టు 2022 నుంచి నవంబర్ 14, 2024 వరకు మొత్తం 1148 నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయని తెలిపారు. కాల్స్, మెసేజ్‌ల ద్వారా ఈ బెదిరింపులు వచ్చాయన్నారు. 2024 సంవత్సరంలోనే 11 నెలల్లో కేవలం ఎయిర్ లైన్స్‌కే 999 బాంబు బెదిరింపులు వచ్చాయని చెప్పారు. ఈ బెదిరింపుల కారణంగా విమానాలు సకాలంలో ఎగరడంలో ఇబ్బంది ఏర్పడినట్లు తెలిపారు. ఆ క్రమంలో ప్రయాణీకులు తమ గమ్యాన్ని చేరుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. బెదిరింపులు వచ్చిన తర్వాత విచారణ జరిగిన క్రమంలో విమానాలు ఆలస్యం అయినట్లు తెలిపారు.

**ఏం చర్యలు తీసుకున్నారు?**

ఈ బూటకపు బాంబు బెదిరింపులకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకున్నారో కూడా ప్రభుత్వం చెప్పింది. జనవరి 2024 నుంచి ఇలాంటి కేసుల్లో ఇప్పటివరకు 256 ఎఫ్ఐఆర్‌లు, 12 అరెస్టులు జరిగాయి. అక్టోబరు 14 నుంచి నవంబర్ 14, 2024 మధ్య 163 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. మరోవైపు ఇవి కాకుండా ఆస్పత్రులు, స్కూళ్లు సహా పలు సంస్థలకు వచ్చిన నకిలీ బెదిరింపు కాల్స్ కూడా కలిపితే వీటి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**చట్టంలో మార్పులను ప్రభుత్వం పరిశీలిస్తోంది**

అయితే అందుతున్న సమాచారం ప్రకారం ఈ అంశానికి సంబంధించిన చట్టాలను మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం గవర్నమెంట్ ఎయిర్‌క్రాఫ్ట్ (సేఫ్టీ) రూల్స్, 2023లో మార్పులు చేయవచ్చని నమ్ముతున్నారు. నకిలీ బాంబు బెదిరింపులకు పాల్పడే వారిని నో ఫ్లై లిస్టులో చేర్చే అవకాశం ఉందని చెబుతున్నారు. సేఫ్టీ ప్లాన్.. పెద్ద సంఖ్యలో నకిలీ బెదిరింపులు ఉన్నప్పటికీ భారతదేశంలోని ఏ విమానాశ్రయం లేదా విమానంలో అసలు బాంబు బెదిరింపులు కనుగొనబడలేదు. అటువంటి బెదిరింపులకు ప్రతిస్పందించడానికి బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ , (బాంబ్ థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీలు) వెంటనే చర్యలు తీసుకుంది. ఈ నకిలీ బెదిరింపులు కొన్ని కార్యాచరణ అంతరాయాలను కలిగించినప్పటికీ, ముఖ్యంగా విమానయాన సంస్థలు, విమానాశ్రయాలు ఇతర వాటాదారులను ప్రభావితం చేసినప్పటికీ విమానాలు లేదా ప్రయాణీకులకు ఎటువంటి ముప్పు సంభవించలేదు.

ఆ పథకాన్ని రాజకీయం చేయొద్దు

## ఎట్టకేలకు మహారాష్ట్ర కొత్త సీఎం ఎంపిక.. ఉప ముఖ్యమంత్రులుగా..




**న్యూఢిల్లీ-నవభూమి:**దీనిపై వానతి శ్రీనివాసన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కులవృత్తులను బలోపేతం చేస్తుందన్నారు. అలాంటి పథకాన్ని తమిళనాడులో అమలు చేయబోమని ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖకు సీఎం స్టాలిన్ లేఖ రాయడం దురదృష్టకరమన్నారు. సంప్రదాయ కళాకారులు, చేనేత కార్మికుల నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు, తద్వారా వారి జీవనోపాధిని పెంచేందుకు ఈ పథకాన్ని ప్రధాని మోదీ ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకం కింద 18 సంప్రదాయ కులవృత్తులు, చేతివృత్తులకు చెందిన వారు లబ్ధి పొందుతారని వెల్లడించారు. తమిళనాడులో కూడా ఈ పథకంలో చేరేందుకు లక్షలాది మంది కళాకారులు ఆసక్తి చూపుతుంటే డీఎంకే ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయబోమని చెప్పడం బాధాకరంగా ఉందదని, రాజకీయ ప్రయోజనాల కోసం ఒక మంచి పథకాన్ని అడ్డుకోవద్దని వానతి శ్రీనివాసన్ విజ్ఞప్తి చేశారు.

## 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

**కాన్‌బెర్రా -నవభూమి:**ఆస్ట్రేలియా పార్లమెంటు గురువారం రాత్రి మైలురాయిలాంటి నిర్ణయం తీసుకొంది. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 16 ఏళ్లలోపు పిల్లలకు సామాజిక మాధ్యమాలను నిషేధిస్తూ బిల్లును ఆమోదించింది. పిల్లల వయసు ధ్రువీకరణకు సామాజిక మాధ్యమాల వేదికలే 'హేతుబద్ధమైన చర్యలు' తీసుకోవాలని సూచించింది. ఇందుకు ఏడాది గడువు ఇచ్చింది. ఆ ప్రక్రియ అంతా పూర్తయిన తరువాత వచ్చే ఏడాది నవంబరు నుంచి ఈ నిషేధం అమల్లోకి రానుంది. ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, టిక్‌టాక్, స్నాప్‌చాట్, రెడిట్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారంలకు ఇది వర్తిస్తుంది. ఈ జాబితాలో యూట్యూబ్‌ను మాత్రం చేర్చలేదు. వయసు నిబంధనను చాలా కఠినంగా అమలు చేయాలని ప్రభు త్వం నిర్ణయించింది. వయసును ఏ విధంగా నిర్ణయించాలన్న బాధ్యతను సామాజిక మాధ్యమాలకే విడిచి పెట్టింది. సామాజిక మాధ్యమాల్లో పిల్లలు ఖాతాలు ప్రారంభించకుండా నిరోధించలేకపోతే సంబంధిత వేదికలకు 50 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్లు (సుమారు రూ.280 కోట్లు) జరిమానాగా విధించనుంది.ఇందుకు సంబంధించిన బిల్లును ఎగువ సభ సెనేట్ ఆమోదించింది. ఈ విషయంలో అధికార లేబర్ పార్టీకి ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపింది. దిగువ సభ అయిన హౌస్ ఆఫ్ పీపుల్స్ రిప్రజెంటేటివ్స్ బుధవారమే ఆమోదించడం గమనార్హం. ఈ సందర్భంగా ప్రధాని ఆంటోనీ అల్బనేసే మాట్లాడుతూ విపరీతంగా సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్న కారణంగా పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం ప్రభావితమవుతోందని, అందువల్లనే నిషే?ధాన్ని విధిస్తున్నట్టు చెప్పారు. ఇందుకు తల్లిదండ్రులు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు.

# ఈ రంగాల్లో భారీ కొనుగోళ్లు.. సెన్సెక్స్ 668 పాయింట్లు జంప్..




**ముంబై-నవభూమి:**దేశీయ స్టాక్ మార్కెట్లు వారంతమైన నేడు (నవంబర్ 29న) భారీ లాభాల్లో కొనసాగుతున్నాయి. నిన్న భారీ నష్టో ట్రేడైన సూచీలు ఈరోజు మాత్రం పుంజుకున్నాయి. ఈ క్రమంలో మధ్యాహ్నం 12. 10 గంటలకు సెన్సెక్స్ 668 పాయింట్లు లాభపడి 79,713 స్థాయిలో ఉండగా, నిఫ్టీ 193 పాయింట్లకు పైగా జంప్ చేసి 24,108 స్థాయిలకు చేరుకుంది. మరోవైపు ఇదే సమయంలో బ్యాంక్ నిఫ్టీ 45 పాయింట్ల నష్టపోగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 76 పాయింట్లు తగ్గింది. దీంతో పలువురు మదుపర్లు లాభపడగా, మరికొంత మంది నష్టపోయారని చెప్పవచ్చు.టాప్ స్టాక్స్..శుక్రవారం నాడు హెల్త్‌కేర్, అదానీ గ్రూప్ షేర్లు మార్కెట్‌లో మంచి లాభాలను ఆర్జించాయి. ఈ క్రమంలో నిఫ్టీ 50 స్టాక్స్‌లో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సన్ ఫార్మా, ఎస్‌బీఐ లైఫ్, సిప్లా, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ ఒక్కొక్కటి 1 శాతానికి పైగా పురోగమించాయి. మరోవైపు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మాత్రమే 1 శాతం కంటే ఎక్కువ నష్టాన్ని చవిచూసింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.1 శాతం క్షీణించగా, స్మాల్‌క్యాప్ 0.3 శాతం పెరిగింది. ఇండియా %ఎ×శ% 1.2 శాతం పెరిగి 15.39కి చేరుకుంది. రంగాలవారీగా నిఫ్టీ మీడియా ఇండెక్స్ 2 శాతానికి పైగా ఎగబాకగా, ఫార్మా, హెల్త్‌కేర్ సూచీలు 1.3 శాతం వరకు లాభపడ్డాయి.

ఈ స్టాక్స్ కూడా..ఫ్యూచర్స్ - ఆప్షన్స్ విభాగంలో కొత్తగా ప్రవేశించిన 45 మందిలో అదానీ గ్రీన్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ టోటల్ గ్యాస్, %ఝబ్‌ఎ, నా×జ% స్మార్ట్ లాభాలను నమోదు చేశాయి. జొమాటో, పాలసీబజార్, నైకా శుక్రవారం ఇంట్రా డే డీల్స్‌లో పడిపోయాయి. థాంక్స్ గివింగ్ డే సందర్భంగా నిన్న అమెరికన్ మార్కెట్లు మూసివేయబడ్డాయి. ఈ రోజు కూడా అవి సగం రోజు మాత్రమే తెరిచారు. కమోడిటీ మార్కెట్‌లో ముడి చమురు ధర 73 డాలర్ల కంటే తక్కువగా ఉంది. దేశీయ మార్కెట్‌లో బంగారం ధర 2660 డాలర్లకు చేరుకోగా, వెండి ధర 31 డాలర్ల దిగువన నమోదైంది.

**ఈ షేర్లు విక్రయించబడవు**

1.17 ట్రిలియన్ (%వి%13.9 బిలియన్) విలువైన 50 కంపెనీల షేర్లు నవంబర్ 28, 2024 నుంచి జనవరి 31, 2025 మధ్య అన్‌లాక్ చేయబడతాయని నువామా ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్ నివేదిక తెలిపింది. ప్రీ ఐపీఓ లాక్ ఇన్ పీరియడ్‌లతో ముడిపడి ఉన్న షేర్లు సెకండరీ మార్కెట్‌లో ట్రేడింగ్ చేయడానికి అర్హత పొందుతాయి. దీంతో అన్ని అన్‌లాక్ చేయబడిన షేర్లు విక్రయించబడవు. మరోవైపు సబ్‌స్క్రైబర్ వెరిఫికేషన్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఎయిర్‌టెల్ రూ. 1,24,000 నోటీసును అందుకుంది. భారతి ఎయిర్‌టెల్ టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్, ఉత్తరప్రదేశ్ తూర్పు నుంచి నోటీసును స్వీకరించింది.

# గుడ్ న్యూస్.. మళ్లీ తగ్గిన గోల్డ్, సిల్వర్ రేట్లు



**ముంబై-నవభూమి:**బంగారం వెండి కొనుగోలు చేయాలనుకుం టున్నారా? అయితే మీకు గుడ్ న్యూస్. నిన్న పెరిగిన ధరలు, ఈరోజు ఉదయం నాటికి మళ్లీ తగ్గుముఖం పట్టాయి. అంతేకాదు గతంలో రికార్డు గరిష్టాలకు చేరుకున్న బంగారం ప్రస్తుతం క్రమంగా తగ్గుతూ వస్తుంది. దీపావళికి ముందు బంగారం, వెండి రేట్లు భారీగా పెరిగి ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు (నవంబర్ 29న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 190 తగ్గి రూ. రూ. 77, 490కి చేరుకుంది.

ఈరోజు ధరలు ఇలా..

ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 180 రూపాయలు తగ్గి రూ. 77,340కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 70,890కి చేరింది. ఇక ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 77, 490కి చేరుకోగా, 22 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములకు రూ. 71,040 స్థాయికి చేరింది. కానీ వెండి రేట్లు మాత్రం ఈరోజు స్థిరంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇక్కడ చుద్దాం.

దేశంలో ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్స్, 22 క్యారెట్స్)

ముంబైలో రూ. 77,340, రూ. 70,890
వడోదరలో రూ. 77,390, రూ. 70,940
చెన్నైలో రూ. 77,340, రూ. 70,890
విజయవాడలో రూ. 77,340, రూ. 70,890
హైదరాబాద్‌లో రూ. 77,340, రూ. 70,890
ఢిల్లీలో రూ. 77, 490, రూ. 71,040
బెంగళూరులో రూ. 77,340, రూ. 70,890
కోల్‌కతాలో రూ. 77,340, రూ. 70,890
కేరళలో రూ. 77,340, రూ. 70,890
పూణేలో రూ. 77,340, రూ. 70,890

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కిలోకు)

సూరత్‌లో రూ. 89,400
అయోధ్యలో రూ. 89,400
ఢిల్లీలో రూ. 89,400
హైదరాబాద్‌లో రూ. 97,900
విజయవాడలో రూ. 97,900
చెన్నైలో రూ. 97,900
ముంబైలో రూ. 89,400
కేరళలో రూ. 97,900
కోల్‌కతాలో రూ. 89,400
అహ్మదాబాద్‌లో రూ. 89,400
వడోదరలో రూ. 89,400
పాట్నాలో రూ. 89,400

## ఢిల్లీలో ఈడీ అధికారులపై దాడి



**న్యూఢిల్లీ-నవభూమి:** దర్యాప్తు కోసం వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులపై గుర్తుతెలియని దుండగులు దాడి చేశారు. కుర్చీలు, ఫర్నీచర్‌తో భౌతిక దాడికి తెగబడటంతో ఓ అధికారి గాయపడ్డారని ఈడీ అధికారులు ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ ఘటన ఢిల్లీలోని బిజ్వాసన్ ప్రాంతంలో జరిగింది. పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, క్యూఆర్ కోడ్ చీటింగ్ వంటి సైబర్ మోసాల కేసులో ముడిపడి ఉన్న చార్టెడ్ అకౌంటెంట్స్ లక్ష్యంగా గురువారం దేశవ్యాప్తంగా ఈడీ సోదాలు నిర్వహించింది. ఈ క్రమంలో బిజ్వాసన్ ప్రాంతంలోని అశోక్ శర్మ అనే సీఏ ఫామ్‌హౌసపై అధికారులు దర్యాప్తుకు వెళ్లారు. సోదాలు నిర్వహిస్తున్న వారిప్పై అశోక్, అతడి సోదరుడు చేతికి దొరికిన ఫర్నీచర్, కుర్చీలతో దాడికి దిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు.


## 30 ఏళ్ల క్రితం కిడ్నాప్.. ఆ తర్వాత జరిగింది తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే..



**ముంబై-నవభూమి:**ఉత్తర్ ప్రదేశ్: ఢిల్లీ సమీపంలోని ఘజియాబాద్‌లో కిడ్నాప్‌కు గురైన ఏడేళ్ల బాలుడు 30 ఏళ్ల తర్వాత తిరిగి రావడం సంచలనంగా మారింది. పాఠశాల నుంచి తిరిగి వస్తుండగా కిడ్నాప్ చేసిన కొంతమంది దుండగులు బాలుడిని రాజస్థాన్‌కు తీసుకెళ్లారు. చిత్రహింసలు పెడుతూ వెట్టిచాకిరి చేయించారు. ఏళ్ల తరబడి గొలుసులతో కట్టేసి బానిసగా మార్చారు. నిందితుల కుటుంబంలోని ఓ వ్యక్తి సహాయంతో ఎట్టకేలకు వారి చెర నుంచి బాధితుడు తప్పించుకున్నాడు. అనంతరం ఢిల్లీ పోలీసులను ఆశ్రయించాడు. కాగా, ఈ వార్త ఇప్పుడు సంచలనంగా మారింది.

ఘజియాబాద్ సాహిబాబాద్ ప్రాంతంలో 8, సెప్టెంబర్ 1993న ఓ దారుణ ఘటన చోటు చేసుకుంది. ఆ రోజు సాయంత్రం రాజు, అతని సోదరి పాఠశాల నుంచి తిరిగి ఇంటికి వస్తున్నారు. అప్పుడు రాజు వయస్సు సరిగ్గా ఏడేళ్లు. అదే సమయంలో కిడ్నాపర్ల బృందం బాలుడిని ఎత్తుకెళ్లిపోయారు. చిన్నారిని రాజస్థాన్ తీసుకెళ్లిపోయారు. అయితే రాజు సోదరి సమాచారం మేరకు బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. కిడ్నాప్ ఘటనపై పోలీసులు సైతం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే ఏళ్లు గడిచినా ఆ కేసు కొలిక్కి రాలేదు. దీంతో అంతా ఆశలు వదులుకున్నారు.మరోవైపు రాజును అపహరించిన కేటుగాళ్లు అతన్ని బానిసగా మార్చి వెట్టిచాకిరి చేయించడం మ్మొదలుపెట్టారు. రాజు పారిపోకుండా గొలుసులతో కట్టేసి చిత్రహింసలు పెట్టారు. రోజుకు కేవలం ఓ రోటీ మాత్రమే ఇస్తూ పని చేయించేవారు. పని చేయకపోతే తీవ్రంగా కొట్టేవారు. ఇలా దాదాపు 30 ఏళ్లు గడిచిపోయాయి. అయితే రాజుని బంధించిన వ్యక్తి చిన్న కుమార్తె అతను తప్పించుకునేందుకు సహాయం చేసింది. అలా రాజస్థాన్ ప్రాంతం నుంచి ఢిల్లీకి అతను ఓ ట్రక్కు ఎక్కి బయలుదేరాడు. అనంతరం ఐదు రోజుల క్రితం అతను ఘజియాబాద్ చేరుకున్నాడు. రాజుకి తల్లిదండ్రుల పేర్లు, బంధువుల పేర్లు గుర్తులేవు. దీంతో ఘజియాబాద్‌లోని పలు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగాడు.చివరికి ఘజియాబాద్ ఖోడా పోలీస్ స్టేషన్‌కు రాజు చేరుకున్నాడు. అక్కడి పోలీసులు అతనికి మంచి బట్టలు, ఆహారం అందజేశారు. అనంతరం అతని గురించి మీడియా, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేశారు. అతని కుటుంబాన్ని కనుగొనడంలో సహాయం చేశారు. సోషల్ మీడియాలో రాజు గురించి తెలుసుకున్న బాధిత కుటుంబసభ్యులు హుటాహుటిన ఖోడా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. రాజు సోదరి అతన్ని గుర్తుపట్టింది. 30 ఏళ్ల క్రితం తప్పిపోయిన తన సోదరుడిగా నిర్ధారించింది. వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. దీంతో 30 ఏళ్ల తర్వాత కిడ్నాప్ కథ సుఖాంతం అయ్యింది.

## ఐఎన్ఎస్ అరిఘాత్ నుంచి కే-4 క్షిపణి పరీక్ష



**విశాఖపట్నం-నవభూమి:** ఇటీవలే ప్రారంభించిన అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ నుంచి భారత నౌకాదళం.. కే-4 బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించింది. విశాఖపట్నం సమీపంలోని బంగాళాఖాతంలో బుధవారం ఉదయం ఈ పరీక్ష నిర్వహించినట్టు రక్షణ వర్గాలు పేర్కొన్నాయి. ఈ పరీక్ష ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో తెలుసుకోవడానికి ఫలితాన్ని క్షుణ్ణంగా విశ్లేషిస్తున్నామని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సబ్‌మెరైన్ నుంచి ప్రయోగించగల ఈ అణ్వాయుధ సామర్థ్యం కలిగిన అధునాతన కే-4 బాలిస్టిక్ క్షిపణి (ఎస్ఎల్‌బీఎం) 3,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. 6,000 టన్నుల బరువున్న ఐఎన్ఎస్ అరిఘాత్ నుంచి కే-4 క్షిపణిని పరీక్షించడం ఇదే తొలిసారి. గతంలో వీటిని సబ్‌మెర్సిబుల్ పాంటూన్ల నుంచి మాత్రమే పరీక్షించారు. తీర ప్రాంత రక్షణను బలోపేతం చేసుకునే ప్రక్రియలో భాగంగా భారత నౌకాదళం కే-4 క్షిపణి పరీక్ష నిర్వహించింది. ఐఎన్ఎస్ అరిఘాత్ భారత నౌకాదళంలో ఉన్న రెండో అణు జలాంతర్గామి. ఈ ఏడాది ఆగస్టు 29న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దీన్ని ప్రారంభించారు. ఇది అణ్వస్త్రాలు కలిగిన బాలిస్టిక్ క్షిపణులను మోసుకెళ్లగలదు. భారత్‌కు చెందిన తొలి అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్‌లో 750 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల ఎస్ఎసబీఎన్ కే-15 క్షిపణులు ఉన్నాయి. కాగా, వచ్చే ఏడాది భారత నౌకాదళానికి అందుబాటులోకి రానున్న మరో అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిధమన్‌లోనూ కే-4 క్షిపణిని చేర్చేందుకు తాజా పరీక్ష ఉపయోగపడనుంది.

# ముస్లింల ఓటు హక్కుపై వివాదం.. విశ్వ ఒక్కలిగ మహాసంస్థాన మఠం స్వామీజీపై కేసు



**బెంగళూరు:-నవభూమి:** ముస్లింల ఓటింగ్ హక్కు రద్దు చేయాలంటూ వివాదా స్పద వ్యాఖ్యలు చేసిన విశ్వ ఒక్కలిగ మహా సంస్థానం మఠాధిపతి కుమార చంద్రశేఖ రనాథ స్వామీజీపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భారతీయ కిసాన్ సంఘ్ గత మంగళవారం నిర్వహించిన కార్యాక్రమంలో ముస్లింలకు ఓటు హక్కు లేకుండా చట్టం తీసుకురావాలని చంద్రశేఖరనాథ స్వామీజీ వ్యాఖ్యానించారు. కర్ణాటక వక్ఫ్ బోర్డు ఇచ్చిన నోటీసుపై బీకేఎస్ ఈ సమావేశం జరిగింది. రైతులు ఐక్యమత్యంగా ఉండి తమ భూములను రక్షించుకోవాలని స్వామీజీ తన ప్రసంగంలో పిలుపునిచ్చారు. ముస్లింలకు ఓటు హక్కు నిరాకరించాలన్నారు. కనిపించిన భూములన్నీ తమవేనంటూ వక్ఫ్ బోర్డు లాక్కోవడం ధర్మ విరుద్ధమన్నారు. రైతులకు జరుగుతున్న అన్యాయంపై ప్రతి ఒక్కరూ పోరాడాలని, ఇతరుల భూములను తమ భూములంటూ వక్ఫ్ బోర్డు ప్రకటించుకోవడం అన్యాయమని అన్నారు. రైతుల భూములు రైతులకే దక్కేలా ప్రతి ఒక్కరూ పోరాటం సాగించాలన్నారు.

క్షమాపణ చెప్పిన స్వామీజీ

ముస్లింల ఓటింగ్ హక్కులను రద్దు చేయాలంటూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో చంద్రశేఖరనాథ స్వామీజీ గత బుధవారంనాడు క్షమాపణలు తెలిపారు. పొరపాటును నోరుజారినట్టు వివరణ ఇచ్చారు. ఇతరుల మాదిరిగానే ముస్లింలు కూడా ఈ దేశ పౌరులేనని, ఓటు వేసే హక్కు వారికి ఉందన్నారు. ముస్లింల ఓటు హక్కు రద్దు చేయాలంటూ స్వామీజీ చేసిన వ్యాఖ్యలపై సామాజిక కార్యకర్త ఒకరు చేసిన ఫిర్యాదుపై ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మత విశ్వాసాలను, నమ్మకాలను దెబ్బతీసే విధంగా చేసిన వ్యాఖ్యలకు గాను భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 299 కింద స్వామీజీపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై కమిటీ గడువు పొడిగింపు

మరోవైపు, కేంద్రం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లుపై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ గడువును 2025 బడ్జెట్ సమావేశాలు ముగిసేంత వరకూ పొడిగిస్తూ లోక్‌సభ గురువారంనాడు ఒక తీర్మానం ఆమోదించింది. ఆరు రాష్ట్రాల్లో వక్ఫ్ ప్రాపర్టీ యాజమాన్య హక్కులపై వివిదం ఉందని, ఆ కారణాల రీత్యా కమిటీ గడువును పొడిగించాలని బుధవారం జరిగిన కమిటీ సమావేశంలో నిర్ణయించినట్టు జేపీసీ చైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు.

## 'ఆల్ట్ న్యూస్' వ్యవస్థాపకుడిపై మరో కేసు



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ప్రముఖ స్వామీజీ నరసింగానంద్ చేసిన ప్రసంగానికి సంబంధించిన పాత వీడియోను పోస్టు చేసి విద్వేషాలు రెచ్చగొట్టారన్న కేసులో 'ఆల్ట్ న్యూస్' వెబ్ పోర్టల్ సహ వ్యవస్థాపకుడు మహమ్మద్ జుబేర్‌పై ఉత్తరప్రదేశ్ పోలీసులు మరో కేసు పెట్టారు. దేశ సార్వభౌమ అధికారం, సమైక్యత, సమగ్రతకు ముప్పు తెచ్చారంటూ ఐటీ చట్టంలోని 66 సెక్షన్, బీఎన్ఎసలోని సెక్షన్ 152 కింద కేసు నమోదు చేసినట్టు ఘాజియాబాద్ పోలీసులు అలహాబాద్ హైకోర్టుకు తెలిపారు. సెక్షన్ 152 కింద కేసు పెడితే బెయిల్ రావడం కష్టమవుతుంది. యతి నరసింగానంద్ సరస్వతి ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఉదిత త్యాగి చేసిన ఫిర్యాదు మేరకు ఘాజియాబాద్ పోలీసులు జుబేర్‌పై కేసు పెట్టారు. భారత న్యాయసంహితలోని అయిదు సెక్షన్ల కింద- తప్పుడు సమాచారంతో మత విభేదాలను రెచ్చగొట్టడం, పరువు నష్టం కలిగించడం తదితర ఆరోపణలు నమోదు చేశారు.

# వామ్మో.. పులి ఏకంగా ఇంట్లోకే వచ్చేసిందిగా..

**బళ్లారి(బెంగళూరు):-నవభూమి:** విజయనగరం జిల్లా హర్పనహళ్ళి పట్టణంలోని ఉపాధ్యాయుల వీధిలో ఓ ఇంట్లో పులి ప్రత్యక్షం కావడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బుధవారం రాత్రి 11గంటల సమయంలో చిరుతపులి తిరుగుతున్న దృశ్యాలు ఓ ఇంట్లోని సీసీ కెమెరా(%జజ ఝఎవతీఝ%)లో రికార్డు అయ్యాయి. సీనియర్ న్యాయవాది మట్టిహళ్ళి అజ్జన్న ఇంటి సీసీ కెమెరా వీడియోలో గొసాయి కొండ వైపు నుంచి చిరుతపులి వచ్చి గేటు ముందు కూర్చున్న దృశ్యం కెమెరాలో రికార్డయ్యింది. అక్కడి నుంచి టీచర్ల వీధి వైపు వెళ్ళినట్లు తెలిసింది. దీనికి సంబందించి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అటవీ శాఖ సిబ్బంది చిరుతను బంధించడానికి చర్యలు ప్రారంభించారు.



## అవును.. వచ్చే నెల నా పెళ్లి : కీర్తి సురేశ్

గత కొంత కాలంగా జరుగుతున్న పెళ్లి ప్రచారంపై అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ తాజాగా స్పందించారు. ఆ వార్తలను నిజం చేస్తూ.. వచ్చే నెలలో తన బాయ్‌ఫ్రెండ్‌ను పెళ్లాడనున్నట్లు స్పష్టం చేశారు. కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కీర్తి సురేశ్ సందర్శించుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల కీర్తి సురేశ్ మాట్లాడారు. ఈ మేరకు పెళ్లి వార్తలపై స్పష్టతనిచ్చారు. గోవాలో తన పెళ్లి జరగనున్నట్లు ప్రకటించారు. అందుకే స్వామివారి దర్శనానికి వచ్చినట్లు వెల్లడించారు. మరోవైపు తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై కీర్తి సురేష్ బుధవారం అధికారిక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ప్రియుడు ఆంటోనీతో దీపావళి సందర్భంగా తీసుకున్న ఓ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. తమ స్నేహబంధం జీవితాంతం కొనసాగనుందని తెలిపింది. ఈ వార్త తెలుసుకున్న పలువురు సినీ సెలబ్రిటీలు కీర్తి సురేష్‌కు శుభాకాంక్షలు అందజేశారు. ఇక రిపోర్ట్స్ ప్రకారం.. డిసెంబర్ 11, 12 తేదీల్లో గ్రాండ్ వెడ్డింగ్ జరగనున్నట్లు తెలిసింది. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు సమాచారం.






రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక మందన్న 'యానిమల్' తర్వాత మరో బిగ్ హిట్‌కి రెడీ అయ్యింది. పుష్ప 2 తో మరోసారి పాన్ ఇండియా స్థాయిలో రష్మిక మందన్న సందడి చేయడం కన్ఫర్మ్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో పుష్ప 2 సినిమా క్రేజ్ ఏంటో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నెట్టింట ఈ సినిమా రికార్డుల మోత మ్రోగించడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. పుష్ప 2 సినిమా ప్రమోషన్‌లో భాగంగా దేశం మొత్తం అల్లు అర్జున్‌తో రష్మిక మందన్న చక్కర్లు కొడుతోంది. బీహార్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో బ్యాక్ టు బ్యాక్ ఈవెంట్స్ లో పాల్గొన్న రష్మిక తాజాగా గోవాలో ప్రత్యక్ష్యం అయింది. గోవాలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా వేడుకలో రష్మిక మందన్న పాల్గొంది. తాను పుష్ప 2 సినిమా ప్రమోషన్ కోసం వచ్చాను అని, పుష్ప 2 సినిమాను దేశవ్యాప్తంగా ప్రేక్షకులు చూసి ఆధరిస్తారు అనే నమ్మకం ఉందని చెప్పుకొచ్చింది. అంతే కాకుండా సినిమా ప్రతి ఒక్కరికి నచ్చే విధంగా ఉంటుంది అనే విశ్వాసంను వ్యక్తం చేయడం జరిగింది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అంటూ రష్మిక పుష్ప 2 పై అంచనాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం జరిగింది. సినిమాలో బన్నీ మరోసారి అద్భుతమైన నటన కనబర్చారు అంటూ ఆమె పేర్కొంది. రిపోర్టర్స్‌తో మాట్లాడిన సమయంలో అల్లు అర్జున్‌కి పుష్ప 1 తో

### జాతీయ అవార్డు వస్తుంది అనుకుంటున్నా : రష్మిక

జాతీయ అవార్డు దక్కింది. పుష్ప 2 సినిమాలో మీ నటనకు గాను జాతీయ అవార్డు వస్తుందని భావిస్తున్నారా అని ప్రశ్నించగా జాతీయ అవార్డు వస్తుందని అనుకుంటున్నాను అంటూ నవ్వేసింది. దాంతో అక్కడ ఉన్న వారు సైతం పెద్దగా నవ్వేశారు. పుష్ప 2 సినిమాలో రష్మిక స్క్రీన్ ప్రజెన్స్ కాస్త ఎక్కువే ఉండవచ్చు. అయితే జాతీయ అవార్డు దక్కే స్థాయిలో ఆమె స్క్రీన్ ప్రజెన్స్ ఉండక పోవచ్చు అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. నేషనల్ క్రష్ భవిష్యత్తులో అయినా నేషనల్ అవార్డును సొంతం చేసుకోవాలని ఫ్యాన్స్ కోరుకుంటూ ఉన్నారు. అల్లు అర్జున్, శ్రీలీల కాంబోలో వచ్చిన కిస్సిక్ ఐటెం సాంగ్‌కి జాతీయ స్థాయిలో మంచి స్పందన దక్కింది. సినిమా విడుదల అయ్యే లోపు కిస్సిక్ సాంగ్ ఏకంగా వంద మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అతి తక్కువ సమయంలో అత్యధికంగా వ్యూస్ రాబట్టిన పాటగా ఈ పాట నిలువబోతుంది. రష్మిక మందన్న ఈ సినిమాలో మరోసారి శ్రీవల్లి పాత్రతో మెప్పించబోతుంది. పుష్ప 2 సినిమా ఇప్పటికే రూ.1000 కోట్లకు పైగా ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది అంటూ మైత్రి మూవీ మేకర్స్ వారు ప్రకటించారు. ఈ సినిమా వసూళ్లు రూ.2000 కోట్లు సాధిస్తుంది అంటూ ప్రతి ఒక్కరు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. బాహుబలి 2 రికార్డ్‌ను బద్దలు కొట్టే విధంగా పుష్ప 2 ఉంటుందని బన్నీ ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు.

## వెండితెర మీద రియల్ భారీ తనం..!



ఈమధ్య పాన్ ఇండియా సినిమాల్లో ఎక్కువగా గ్రాఫిక్స్ వాడుతున్న విషయం తెలిసిందే. విజువల్ వండర్స్ గా తెర మీద అద్భుతాలు ఆవిష్కరించేందుకు ఎక్కువగా వి.ఎఫ్.ఎక్స్ మీద ఆధారపడి ఉంటుంది. ఐతే ఎంత బాగా చూపించినా సరే అవి న్యాచురల్ అందాలను మ్యాచ్ చేయలేవు. ఐతే వెండితెర మీద రియల్ అందాలు అది కూడా ఊహించిన దాన్ని ఊహించిన విధంగా తెరకెక్కించాలంటే అది కొంతమంది వల్లే అవుతుంది. దాన్ని సుసాధ్యం చేసి చూపిస్తున్నాడు స్టార్ డైరెక్టర్ శంకర్. శంకర్ సినిమా వస్తుంది అంటే విజువల్ గ్రాండియర్ కంపల్సరీ. కథ కథనాలు ఆయన టేకింగ్ అంతా ఒక లెక్క అయితే విజువల్స్ మరో లెక్క అనిపిస్తాయి. శంకర్ సినిమా అంటేనే భారీతనం అనిపించేలా ఆయన సినిమాలు ఉంటాయి. ఈమధ్యనే భారతీయుడు 2 సినిమా రిజల్ట్ తేడా కొట్టినా ఆయన భారీతనం కనిపించింది. ఐతే త్వరలో రాబోతున్న గేమ్ ఛేంజర్ సినిమాలో కూడా శంకర్ మార్క్ విజువల్ ట్రీట్ ఉండబోతుంది. గేమ్ ఛేంజర్ సినిమా నుంచి వస్తున్న ప్రచార చిత్రాలు చూస్తే ఆ విషయం అర్థమవుతుంది. గ్లోబల్ స్టార్ రాం చరణ్ లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సాంగ్స్ విషయంలో శంకర్ స్పెషల్ కేర్ తీసుకుంటున్నారని తెలుస్తుంది. అందుకే ఒక్కో పాట ఒక్కో ఆణిముత్యం అనిపించేలా చేస్తుంది. జరగండి జరగండి, రా మచ్చా రా లేటెస్ట్ గా నానా హైరానా సాంగ్. సాంగ్ టీజర్స్ తోనే వారెవా అనిపించేస్తున్నారు. %యాశ్రీంశీ =ఝుస% - సౌత్ హీరోకి ఆర్మీ నుంచి అరుదైన అవార్డ్ ఈమధ్య ఎక్కువగా గ్రాఫిక్స్ కి అలవాటు పడిన ఆడియన్స్ కు రియల్ విజువల్ ట్రీట్.. అంటే రియల్ లొకేషన్స్ తో ప్రేక్షకుల కళ్లని మ్యాజిక్ చేసేలా ఈ సినిమా ఉండబోతుంది. గేమ్ ఛేంజర్ లో చాలా హైలెట్స్ ఉండగా శంకర్ మార్క్ ఈ గ్రాండియర్ విజువల్స్ కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలుస్తుంది. శంకర్ తో కలిసి మొదటిసారి పనిచేస్తున్న థమన్ కూడా ది బెస్ట్ మ్యూజిక్ అందిస్తున్నాడు. రాం చరణ్, కియరా అద్వాని జంటగా నటిస్తున్న గేం ఛేంజర్ సినిమాను 2025 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తున్నారు. మరి ఈ సినిమా ఎలా ఉండబోతుందో చూడాలి. సినిమా నుంచి రిలీజ్ అవుతున్న ప్రమోషనల్ కంటెంట్ మాత్రం మెగా ఫ్యాన్స్ కు సూపర్ జోష్ అందిస్తుంది. ఆచార్యతో ఊహించని ఫెయిల్యూర్ ఫేస్ చేసిన రాం చరణ్ గేమ్ ఛేంజర్ తో బాక్సాఫీస్ పై సత్తా చాటుతాడా అన్నది చూడాలి.


## పుష్ప రాజ్ - శ్రీవల్లి.. హై గ్లామర్ స్ట్రోక్!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ముంబైలో అడుగు పెట్టారు. పుష్ప 2: ది రూల్ కోసం జరుగుతున్న భారీ ప్రమోషన్లలో భాగం గా ఈరోజు జెడబ్ల్యు మారియట్ సహార్ హెూటల్‌లో నిర్వహించ నున్న ప్రత్యేక ప్రెస్ మీట్ కోసం వారు చేరుకున్నారు. ఈ ఈవెంట్‌లో వారి గ్రాండ్ ఎంట్రీ సోషల్ మీడియాను హీట్ పెంచుతోంది. పుష్ప రాజ్ శ్రీవల్లి కాంబినేషన్ కనులవిందుగా ఉంటుందని మరోసారి రుజువు చేశారు. అల్లు అర్జున్ వైట్ క్యాజువల్ అవుట్‌ఫిట్‌తో స్టైలిష్ లుక్‌లో కనిపించగా, రష్మిక మందన్న పసుపు రంగు డ్రెస్సులో తన సింప్లిసిటీతో అందర్నీ ఆకర్షించింది. వీరిద్దరి గ్లామరస్ ప్రెజెన్స్ అభిమానుల్లో ఎగ్జైట్‌మెంట్‌ను రెట్టింపు చేసింది. వారి నవ్వులు, హుందాతనం ఫ్యాన్స్‌కి మరింత కిక్ ఇచ్చాయి. పుష్ప 2 పై ఉన్న అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మొదటి భాగం పుష్ప: ది రైజ్‌తో సంచలనం సృష్టించిన ఈ జోడీ ఇప్పుడు మరింత శక్తివంతమైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ముందుకు రాబోతోందిఈ రోజు జరగనున్న ప్రెస్ మీట్‌లో మూవీ గురించి అనేక ఆసక్తికరమైన విషయాలు వెల్లడించే అవకాశం ఉంది. ముంబైలో జరగనున్న ఈ ప్రెస్ మీట్ పుష్ప 2 కు బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ఆరంభంగా నిలిచే అవకాశం ఉంది. అభిమానుల ఆసక్తిని పెంచడంలో భాగంగా మూవీ టీమ్ భారీ ప్లాన్‌లతో ముందుకు వస్తోంది. ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ఉన్న క్రేజ్ ఈ ఈవెంట్‌ను మరింత స్పెషల్‌గా మారుస్తోంది.

ఇప్పటికే విడుదలైన టీజర్‌లు, పోస్టర్‌లు పుష్ప 2 పై ఉన్న హైప్‌ను అమాంతం పెంచేశాయి. ఐమ్యాక్స్‌లో విడుదల కానున్న ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభవాన్ని అందించనుంది. ఇక సినిమాకు సంబంధించి మరిన్ని అప్డేట్స్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధంగా ఉన్న ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్‌లో మరో సంచలనం సృష్టించనుంది. సౌత్ హీరోకి ఆర్మీ నుంచి అరుదైన అవార్డ్ ముఖ్యంగా బాక్సాఫీస్ వద్ద మొదటి రోజే 250 కోట్ల రేంజ్ లో బాక్సాఫీసు వద్ద సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక వెయ్యి కోట్ల టార్గెట్ ను కూడా చాలా తొందరగానే అందుకుంటుంది అని మేకర్స్ నమ్ముతున్నారు. అల్లు అర్జున్ క్రేజ్ ఏ స్థాయిలో ఉందో ప్రస్తుతం నార్త్ ఆడియెన్స్ ద్వారా అర్థమవుతుంది. ప్రభాస్ తరువాత బన్నీ బాలీవుడ్ ఇండస్ట్రీలో చక్రం తిప్పుతాడని అంటున్నారు. మరి బాక్సాఫీస్ వద్ద ఆ ప్రభావం ఎలా ఉంటుందో చూడాలి.

## సుబ్బరాజ్ వైఫ్ బ్యాక్ గ్రౌండ్ ఇది!



ఇటీవలే నటుడు సుబ్బరాజ్ ఓ ఇంటివాడైన సంగతి తెలిసిందే. స్రవంతి అనే అమ్మాయితో ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టాడు. వివాహం అమెరికాలో నిరాడంబరంగా జరిగింది. కేవలం ఇరు కుటుంబాలకు చెందిన బంధువులు, అతి కొద్దిమంది మిత్రుల సమక్షంలో ఈ వేడుక జరిగింది. అయితే సుబ్బరాజ్ వైఫ్ ఎవరు? ఆమె బ్యాక్ గ్రౌండ్ ఏంటి? అన్న దానిపై పలువురు ఆరాతీస్తున్నారు. చాలా కాలం క్రితమే స్రవంతి కుటుంబం అమెరికాలోని ఫ్లోరిడాలో స్థిరపడినట్లు సమాచారం. కొలంబియా యూనివర్శిటీ, జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీ నుంచి స్రవంతి బీడీఎస్, డీడీఎస్, ఎంపీహెచ్ చేశారుట. ప్రస్తుతం ఫ్లోరిడాలోని నార్త్ వుడ్ డెంటల్ సెంటర్స్ లో డెంటిస్ట్ గా పని చేస్తున్నారు. స్రవంతి ఫిట్ నెస్ ఫ్రీక్. సైన్స్ పట్ల ఆసక్తి ఎక్కువ. ఆమె ఇన్ స్టాగ్రామ్ వినియోగిస్తున్నారు. అందులో ఫస్ట్ లవ్ సైన్స్ అని ఉంది. మ్యారీడ్ టూ ఫిట్ నెస్ అని మెన్షన్ చేసారు. చిన్నప్పటి నుంచి సైన్స్ కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ ముందుకెళ్లారు. ఆ రకంగా చిన్నప్పటి నుంచి సైన్స్ సబ్జెక్ట్ లో ముందుడేవారు. డెంటిస్ట్ డాక్టర్ గా మారడానికి కారణం సైన్స్ పట్ల తనకున్న మక్కువ అని తెలుస్తోంది. ఇక సుబ్బరాజు ఓ ఇంటర్వ్యూలో పెళ్లి అంటే ఆసక్తి లేదని..పెళ్లి చేసుకోనని చెప్పారు. కానీ ఆయన అనూహ్యంగా పెళ్లి చేసుకుని సర్ ప్రైజ్ ఇచ్చారు. ఆడంబరాలకు సుబ్బరాజు తొలి నుంచి దూరమే. ఆయనది ఎంతో సింపుల్ లైఫ్. అందుకే ఎవరికీ చెప్పకుండానే సైలెంట్ గా అమెరికాలో పెళ్లి చేసుకున్నారు. అయితే హైదరాబాద్ లో రిసెప్షన్ ఏర్పాటు చేసేందుకు సుబ్బరాజు ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఈ వేడుకకు మాత్రం టాలీవుడ్ సెలబ్రిటీలందర్నీ ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది.

## బీసీసీఐపై తేజస్వీ యాదవ్ ఫైం



**న్యూఢిల్లీ-నవభూమి:** వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమ్ఇండియా జట్టును దాయాది దేశం పాకిస్థాన్ కు పంపకూడదన్న బీసీసీఐ నిర్ణయం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ అంశంపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ స్పందించారు. భారత నిర్ణయాన్ని తీవ్రంగా తప్పు బట్టారు. రాజకీయాలను, క్రీడలను కలిపి చూడటం సరికాదని హితవుపలికారు. 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్ పర్యటనను ప్రస్తావిస్తూ.. '2015లో నరేంద్ర మోదీ పాకిస్థాన్‌లో పర్యటించారు. ఆ దేశ ప్రధానితో కలిసి బిర్యానీ తిన్నారు. మోదీ పర్యటనకు లేని అభ్యంతరం.. టీమ్ ఇండియా పాకిస్థాన్ వెళ్లడానికి ఎందుకు వచ్చింది..? క్రీడల్లో రాజకీయాల జోక్యం మంచిది కాదు. క్రీడలను, రాజకీయాలను కలిపి చూడడం తగదు. మనం వెళ్లాలి.. ఇతర జట్లూ రావాలి. ఒలింపిక్స్ విషయంలోనూ ఇలానే చేస్తారా..? భారత జట్టు పాక్‌కు ఎందుకు వెళ్లకూడదు..? అందుకున్న అభ్యంతరమేంటి..? ప్రధాని మోదీ పాకిస్థాన్‌కు వెళ్లి బిర్యానీ తినడం మంచి విషయం.. కానీ, భారత జట్టు క్రికెట్ ఆడేందుకు వెళ్తే మాత్రం తప్పుగా భావిస్తారు..' అని తేజస్వీయాదవ్ ప్రశ్నించారు. పాకిస్థాన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఆ దేశంలో జరుగుతుందా? ప్రస్తుతం ప్రపంచ క్రికెట్‌లో సర్వత్రా ఇదే చర్చ నడుస్తోంది. భద్రతా కారణాల రీత్యా దాయాది దేశానికి వెళ్లబోమని, హైబ్రిడ్ మోడల్ అయితేనే ఆడతామని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఇది వరకే తన నిర్ణయాన్ని స్పష్టం చేయగా మరోవైపు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అందుకు ససేమిరా అంగీకరించడం లేదు. టీమ్ఇండియా పాక్‌కు

## కళ్లు చెదిరే క్యాచ్ పట్టిన గ్లెన్ ఫిలిప్స్..



**క్రైస్ట్‌చర్చ్-నవభూమి:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో.. న్యూజిలాండ్ ఫీల్డర్ గ్లెన్ ఫిలిప్స్ కళ్లు చెదిరే క్యాచ్ పట్టాడు. క్రైస్ట్‌చర్చ్‌లో జరుగుతున్న తొలి టెస్టులో రెండో రోజు ఈ ఘటన జరిగింది. ఇంగ్లండ్ బ్యాటర్ ఓలీ పోప్ గల్లీ దిశగా పవర్‌ఫుల్ కట్ షాట్ ఆడాడు. అయితే బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న గ్లెన్ ఫిలిప్స్.. గాలిలో కుడి వైపు ఎగురుతూ ఒంటి చేతితో క్యాచ్ పట్టుకున్నాడు. టిమ్ సౌథీ బౌలింగ్‌లో పోప్ ఔటయ్యాడు. అద్భుతమైన క్యాచ్ పట్టిన ఫిలిప్స్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది. ఇక ఇదే మ్యాచ్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ సెంచరీ చేశాడు. అతను 132 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 319 రన్స్ చేసింది. ఇంకా 29 రన్స్ ఇంగ్లండ్ వెనుకబడి ఉన్నది. పోప్, బ్రూక్ మధ్య 151 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. ఆల్‌రౌండర్ ఫిలిప్స్‌ను.. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు సొంతం చేసుకున్నది. అతని బేస్ ప్రైజ్ 2 కోట్లు. గతంలో ఫిలిప్స్ సన్‌రైజర్స్ తరపున ఆడాడు. జెడ్డాలో జరిగిన వేలం తొలి రౌండ్‌లో అతను అమ్ముడుపోలేదు.

## శుభమన్ గిల్ బ్యాటింగ్ ప్రాక్టీస్.. రెండో టెస్టుకు రెఢీ !



**కాన్‌బెరా-నవభూమి:** ఇండియన్ ఓపెనింగ్ బ్యాటర్ శుభమన్ గిల్ మళ్లీ బ్యాట్ పట్టాడు. కాన్‌బెరాలో ఇవాళ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. ఇటీవల అతనికి బొటన వేలుకు గాయం అయ్యింది. ఆ గాయం నుంచి అతను కోలుకున్నాడు. గాయం వల్ల పెర్త్‌లో జరిగిన తొలి టెస్టుకు అతను దూరం అయ్యాడు. అయితే ఇవాళ ప్రాక్టీస్‌లో పాల్గొనడం వల్ల.. అతను రెండో టెస్టులో ఆడే అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తోంది. తొలి టెస్టులో 295 రన్స్ తేడాతో భారత్ నెగ్గడం వల్ల.. గిల్ అవసరం పెద్దగా తెలియలేదు.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**